సూర్య 19వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శనివారం | 7 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 108

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం షష్ఠి తె.3.58, చిత్త తె.3.48, వర్జ్యం ఉ.10.39 నుంచి 12.22 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.00 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.06 వరకు



## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

● ఆర్‌బీఐ సానుకూల సంకేతాలతో లాభాల్లో ముగిసిన సూచీలు ● సెన్సెక్స్ 266, నిఫ్టీ 50 పాయింట్ల లాభం ● భారీగా పెరిగిన ఎఫ్‌ఎంసీజీ షేర్లు, పతనమైన ఐటీ రంగం ● నిఫ్టీ 25,400 స్థాయికి పైన ఉన్నంతవరకు సానుకూల ధోరణి ఉంటుందన్న విశ్లేషకులు

5 లో

## మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

● ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ ● మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు ● కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ

రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు.



6 లో

# సమయం వృథా చేసుకోకండి

● సరికొత్త ఉత్సహాన్ని నింపేలా పరీక్షాపే చర్చా కార్యక్రమం ● "పరీక్షలను , ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడంపై అద్భుతమైన చర్చ ● చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవలని సూచన ● విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్న ప్రధాని మోడీ ● ఆహ్లాదకర వాతావరణంలో సాగిన పరీక్ష పే చర్చ

పరీక్షల ముందు ఒత్తిడిలో ఉండే విద్యార్థుల్లో సరికొత్త ఉత్సహాన్ని నింపేలా పరీక్షాపే చర్చా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారితో మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఆ సందర్భంగా వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను శుక్రవారం మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది" అని రాసుకొచ్చారు.



6 లో

## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు



● అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి నియామావళిని ఉల్లంఘించింది ●తక్షణ చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టులో ప్రశాంత్ కిషోర్ పిటిషన్ ●ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా? అని ఆగ్రహం ● ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీం చురకలు

వివరాలు-6లో

## 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్

# మురికి కూపం



3 లో

● కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు ● 'కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించా' ● నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ఉత్తీర్ణత శాతం పెంచాలి



3 లో

● సమీపిస్తున్నఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ● విద్యార్థులను సన్నద్ధం చేయండి ● ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలి ● గురుకులాలు ప్రథమ స్థానంలో ఉండాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

● హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది ● 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం ● క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.



3 లో

## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు



6 లో

● రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే! ● టీవీకే చీఫ్ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత ● ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం ● 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు ● రూ.15 కోట్ల ఆదాయాన్ని దాచారని అభియోగం

## అంతా ఇంతే!




పోనీ ' రాష్ట్రపిత ' అని పిలవచ్చా సార్ !

## కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి

● కార్పోరేషన్లు, మున్సిపాలిటీల రూపురేఖల్ని మార్చి చూపిస్తాం ● అభివృద్ధి, సంక్షేమం, సాధికారత మాటల్లో కాదు... చేతల్లో చేసి చూపిస్తున్నాం ● మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపు రేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు.



3 లో

## తెలంగాణలో కుటుంబశ్రీ మోడల్

● పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం ● పేదరికంలో ఉన్నవారిని ఆదుకునేలా వ్యూహ రచన ● మంత్రి సీతక్క



3 లో

తెలంగాణలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్టు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరించి ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను గుర్తించి.. వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు.

## టెక్సాస్‌లో భారతీయులపై వివక్ష



6 లో

● ఫ్రిస్కో కౌన్సిల్ సమావేశంలో సంప్రదాయ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు ● హెచ్-1బీ వీసా దారులు తమ నగరాన్ని ఆక్రమించారంటూ ఆగ్రహం ● భారతీయుల సంఖ్య పెరిగిపోవడంపై కౌన్సిల్ సమావేశంలో పలువురు మండిపాటు

# చెప్పుల దొంగకు ఎందుకు ఓట్లేయాలి?

● బజార్ల అప్పు కూడా పుట్టని వ్యక్తిని నమ్ముకుంటే ఏం లాభం?
● నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? ఎట్లా అభివృద్ధి చేస్తారు? ● బీఆర్ఎస్ పాలనలో దోపిడీలు, కబ్జాలు తప్ప ప్రజలకు చేసిందేమిటి? ● పొరపాటున ఆ పార్టీలను గెలిపిస్తే... కేంద్ర నిధులను దారి మళ్లిస్తారు ● కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తోంది బీజేపీయే ● కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో సీఎంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి చెప్పులెత్తుకుపోయే దొంగ, ఆయనను ఎవరూ నమ్మడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "ఇది నామాట కాదు. రేవంత్ రెడ్డే చెప్పారు. 'నాకు బజార్ల అప్పు పుట్టడం లేదు. నన్ను ఎవరూ నమ్మడం లేదు. ఢిల్లీకి పోతే చెప్పులు ఎత్తుకుపోయే దొంగలా చూస్తున్నారు' అని ఆయనే చెప్పారు. మరి అట్లాంటి చెప్పుల దొంగకు మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు ఓట్లేయాలి? బజార్ల అప్పు కూడా పుట్టని వ్యక్తిని నమ్ముకుని ఏం లాభం? నిధులు ఎక్కడి నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారు?"అని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు వస్తే 10 ఏళ్ల పాలనలో ప్రజలను దోచుకుతిన్నారు. ఎందుకు ఓటేయాలంటూ ప్రశ్నించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు దుర్శేడ్, గోపాల్ పూర్, సప్తగిరి కాలనీ ఉస్మానీ అసోసియేట్స్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 4, 5, 44, 45, 13వ డివిజన్ల బీజేపీ అభ్యర్థులు భూపతి రవీందర్, చిందెం హారిక, బండి తార, గడప విజయలక్ష్మీ, రెడ్డవేణ లావణ్యలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్ ప్రసంగిస్తూ సీఎంతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. బీఆర్ఎస్సోళ్లు 10 ఏళ్లలో చేసిందేమీ లేదు. కబ్జాలు, దోపిడీలు చేసి జైలుకు పోయారు. ఇప్పుడొచ్చి ఓట్లు అడుగుతుంటే వేద్దామా? మళ్లీ గెలిస్తే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? కేంద్రం నిధులిచ్చినా దారి మళ్లించి దోచుకోకుండా ఉంటారా?...ఆలోచించండి. బండి సంజయ్ ఏం తీసుకొచ్చారు? మేమే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చామని మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతున్నారు. నేనడుగుతున్నా మోదీకి కమలాకర్, వినోద్ కుమార్ ముఖం తెలుసా? వాళ్లను గుర్తు పడతారా?... వాళ్లు అడిగితే మోదీ ఎందుకు పైసలు ఇస్తారు? కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. కరీంనగర్ కు రూ.1500 కోట్ల నిధులు మోదీ ఇచ్చారు. ఈ మధ్య ఢిల్లీ పోయినప్పుడు మోదీ నాతో చెప్పారు 'బండి... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసి గెలిపించమను. మరిన్ని నిధులు ఇస్తా. అభివృద్ధి చేస్తా"అని అన్నారు. కరీంనగర్ కు మేయర్ పీఠంవ అప్పగిస్తే వరదలా నిధులను తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపిస్తే ఇంటి పన్నులు పెంచుతారు. నల్లా ఛార్జీలు పెంచుతారు. కరెంట్ ఛార్జీల పెంపు ఖాయం. అదే బీజేపీకి ఓట్లేస్తే మున్సిపాలిటీల్లో ఏ ఒక్క పన్ను పెంచకుండా కేంద్రం నుండే నిధులు తీసుకొచ్చి కరీంనగర్ కు మరింత అభివృద్ధి చేస్తా. మొన్ననే కేంద్రం కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్లు ఇచ్చింది. ఇంటింటికీ నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో కేంద్రం నుండి రూ.134 కోట్లు తీసుకొచ్చిన. ఆ డబ్బులతో కరీంనగర్ ను మరింత అభివృద్ధి చేస్తా. నిరంతరాయంగా ఇంటింటికీ నీళ్లు ఇస్తా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లేస్తే ఆ నిధులను దారి మళ్లిస్తారు. అభివృద్ధి కుంటుపడుతుంది. ఆలోచించించి బీజేపీని ఆశీర్వదించాలని కోరారు.

# బీఆర్ఎస్ నేతల చిట్టా బయటపెడతా

● నా దగ్గర వీడియోస్ ఉన్నాయ్..
● కేసీఆర్ టీఆర్ఎస్‌కు జాతిపిత నేమో కానీ.. తెలంగాణకు కాదు ● కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన వ్యాఖ్య




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నా దగ్గర వీడియోఎస్ ఉన్నాయ్.. బీఆర్ఎస్ నేతల చిట్టా బయట పెడతా.. అని కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావుపై కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన వ్యాఖ్య లు చేశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ను జాతిపిత అని ఎవరైనా అంటే వారి నాలుక కోసేస్తాం అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను నిర్బంధంలోకి నెట్టిన వాడు జాతిపిత నా? కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీకి జాతిపిత నేమో కానీ తెలంగాణ కు కాదన్నారు. జాతిపిత పేరుతో కేసీఆర్ ని తెలంగాణ ప్రజలపై రుద్దకండి..కేసీఆర్ ను జాతిపిత అంటే చెప్పులు తీసుకొని కొడతారు అని గజ్జెల కాంతం మండిపడ్డారు. పాస్ పోర్టు బ్రోకర్ ను జాతిపిత అని పిలవాలా? ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసినవాడు జాతిపిత ఎలా అవుతాడు ? తాగుబోతులు జాతిపిత అవుతారా? ప్రజలని మోసం చేసిన వారిని జాతిపిత అంటారా? కేసీఆర్ జాతిపిత అంటే ఆ పదాన్ని అవమానపరిచినట్టే కేసీఆర్ ను విచారానికి పిలిస్తే ప్రజల నుండి స్పందన లేదు

కేసీఆర్ పని ఖతం అయింది అని పేర్కొన్నారు. కేసీఆర్ కి రాజకీయ బిక్ష పెట్టింది టీడీపీ అయితే రాజకీయ అవసరాల కోసం కేసీఆర్ పార్టీ పెట్టాడు తెలంగాణ సెంటిమెంట్ ను రాజకీయాల కోసం వాడుకున్నాడు కేసీఆర్ తెలంగాణ ఉద్యమం 60 ఏండ్ల ముందు నుండే మొదలైంది కేసీఆర్ జాతిపిత అయితే జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ ఎవరు? జయశంకర్ బీసీ కాబట్టే ఆయన్ని జాతిపిత అనలేకపోతున్నారా? ఆర్ ఎస్ ప్రవీణ్ అనేకమందిని ఎన్ కౌంటర్ చేశాడు విజయశాంతి, ఆలె నరేంద్ర లాంటి వాళ్లను రాజకీయం కోసం వాడుకున్న వ్యక్తి జాతిపితనా? ఉద్యమం ఉధృతంగా ఉన్న 2009 నుండి 2014 దాకా పార్లమెంట్ కి వెళ్లని వాడు జాతిపిత నా? దొంగ దీక్ష చేసిన వాడు జాతిపిత నా? దీక్ష చేస్తున్నా అంటూ ఇడ్లీ తిని జ్యూస్ తాగిన వాడు జాతిపితనా? తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగమేమైనా ఉందా? అని గజ్జల కాంతం నిలదీశారు.

# బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు జాజుల బహిరంగ లేఖ

● బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకికి గులాబీ పార్టీ అండ ● బీసీల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ టిఆర్ఎస్ బీసీ వ్యతిరేకులకు అండగా ఉండడం దురదృష్టకరం ● బీసీ ద్రోహులను చేరదీస్తూ టిఆర్ఎస్ పార్టీ చరిత్రలో బీసీ ద్రోహుల పార్టీగా నిలిచిపోతుంది
● బీసీల విషయంలో బిఆర్ఎస్ ముసుకు తొలగింది, బీసీ ద్రోహి మాధవరెడ్డికి ఇంధనం సమకూర్చింది
● 48 గంటల్లోగా బీసీ వ్యతిరేకులను సస్పెండ్ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యాలయాలను ముట్టడిస్తాం
● మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లు పెంచకుండా బీసీలను నోట్లో మట్టి కొట్టిన బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి గుట్టెంగారి మాధవరెడ్డి కి గులాబీ కండువా కప్పి ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి గులాబీ పార్టీ అండగా ఉంటుందని బీసీ సమాజానికి సంకేతం ఇచ్చిన కెసిఆర్ చారిత్రక తప్పు చేసిందని బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఈ మేరకు నేడు టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాజుల లేఖ రాశారు, ఈ మేరకు ఈ లేఖను మీడియాకు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం పైగా ఉన్న కోట్లాదిమంది బీసీలు తమకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కావాలని దశాబ్దాలుగా పోరాడుతున్న విషయం మీకు తెలియనిది కాదన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి వస్తే బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చేసిన నిరంతర ఒత్తిడి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులదరణ జరిపి, బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయంలో 42 శాతం రిజర్వేషన్లు పెంచదు అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసిన విషయం మీకు విధితమే బిల్లు పెట్టే సమయంలో చట్టం చేసే సమయంలో టిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

42% బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ 9 విడుదల చేసిందన్నారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి గారు కోర్టులో కేసులు వేసి పెంచిన రిజర్వేషన్లు కోర్టుల ద్వారా కొట్టి వేయించడం జరిగిందన్నారు. బీసీల నోటి కాడ ముద్దను గుంజేసి బీసీలు తినే కంచంలో మన్ను పోసిన ఘనుడు మాధవరెడ్డి

బీసీ రిజర్వేషన్లు తగ్గించడం మూలంగా బీసీలు వేలాది సర్పంచ్ స్థానాలను కౌన్సిలర్ కార్పొరేటర్ మున్సిపల్ చైర్మన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ కోల్పోయే అవకాశం ఏర్పడింది, బీసీలను తడి గుడ్డతో గొంతు కోసి బీసీలను రాజకీయంగా అణిచేయాలని కుట్రతో 60 శాతం జనాభా ఆకాంక్షలను ఆశలను ఆశయాలను తుంగలోకి తొక్కిన బీసీల ద్రోహి అయినటువంటి మాధవరెడ్డి గారిని ప్రస్తుతం జరిగాయి మున్సిపల్ ఎన్నికలలో ముడిచింతలపల్లి మున్సిపాలిటీ నుండి కేశవాపూర్ పదో వార్డు కౌన్సిలర్ గా టిఆర్ఎస్ పార్టీ నుండి బీఫామ్ ఇచ్చి ఎన్నికల బరిలో మీరు నిలపడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకైనా మాధవ రెడ్డికి గులాబీ కండువా కప్పి బీసీల మనోభావాలను బీసీల ఆత్మ గౌరవాన్ని బీసీల రాజకీయ ఆకాంక్షలను టిఆర్ఎస్ పార్టీ ఏమాత్రం పట్టించుకోలేదని వారికి టీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం ద్వారా స్పష్టంగా సందేశం ఇచ్చిందన్నారు. రాజకీయాలలో సుదీర్ఘమైనటువంటి అనుభవం ఉన్నటువంటి మీరు పది సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన మీరు బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకైనా మాధవరెడ్డిని మీకు తెలవకుండా మీ పార్టీలో చేర్చుకోరని మేము బలంగా నమ్ముతున్నాం

టిఆర్ఎస్ పార్టీ బీసీల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన విషయం మీకు బాగా తెలుసు మీరు టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించడానికి ముందు బిసి బిడ్డ అయిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశీర్వాదంతో, టైగర్ నరేంద్ర అండ దండలతో, కొండ లక్ష్మణ్ బాబూజీ ఇచ్చిన ఆశ్రయంతో,కాసోజు శ్రీకాంత్ చారి నుండి కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగాలతో మీ పార్టీ నిలబడిందని విషయం మీకు తెలియనిది కాదు, బిఆర్ఎస్ పార్టీ బీసీల వైపు న్యాయం ఉందని భావిస్తే మీరు చేసిన ఈ బీసీ విద్రోపు చర్యను తక్షణమే ఉపసంహరించుకొని బీసీ సమాజానికి క్షమాపణ కోరి బీసీల పక్షాన నిలబడాలని మిమ్ములను కోరుతున్న మీ నిర్ణయం 48 గంటలు వెల్లడిస్తారని ఆశిస్తున్నాం లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీల పక్షాన ప్రజాస్వామ్యుతంగా మీ బీసీ వ్యతిరేక వైఖరి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పూలుకొని మీ బీసీ వ్యతిరేక వైఖరి రాష్ట్రంలోని గ్రామ గ్రామాన ఎండగడతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ లేఖ లో పేర్కొన్నారు

# ఇక హైదరాబాద్ కాలుష్య రహితం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భాగ్యనగరాన్ని కాలుష్య రహితంగా మార్చడానికి ఆర్టీసీ, ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ బస్సులు, ఇతర వాహనాల కొనుగోళ్లకు ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. అలాగే రాయితీలు కూడా ఇస్తుండటంతో కొనుగోళ్లు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. రోడ్ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై మినహాయింపులు ఇస్తున్న కారణంగా ప్రజలు ఎక్కువగా కొత్త ఈవీ కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. అందువల్ల టన్నుల కొద్దీ కర్బన ఉద్గారాలు తగ్గుతున్నాయి. పర్యావరణహిత చర్యలు ఇలాగే కొనసాగితే త్వరలోనే నగరం గ్రీన్‌సిటీగా, అత్యంత నివాసయోగ్యంగా మారనుంది. నగరంలోకి మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు : డీజిల్‌తో నడిచే వాటితో పోలిస్తే ఒక ఎలక్ట్రిక్ బస్సు రోజులో ఒక టన్ను కర్బన ఉద్గారాలను నియంత్రిస్తుంది. పుష్పక్ బస్సులతో కలిపి మొత్తం 385 ఎలక్ట్రిక్ బస్సులు నగరంలో ఉన్నాయి. మరికొద్ది రోజుల్లో మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు రానున్న క్రమంలో ఉద్గారాల స్థాయి భారీగా తగ్గనుంది. రెండేళ్లలో మరో 2,500 రోడ్డెక్కించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో నగరంలో మొత్తం అవే దర్శనమివ్వనున్నాయి. వీటితో పాటు ప్రైవేటు వాహనాలు సైతం రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఈవీలపై జీవితకాల పన్ను మినహాయింపుతో 2 లక్షలకు పైగా ద్విచక్ర వాహనాలు, 30 వేల కార్లు రోడ్డెక్కాయి. డీజిల్, పెట్రోల్ కారుతో పోల్చితే ఎలక్ట్రిక్ కారు రోజులో 38 నుంచి 40 కేజీల కర్బన ఉద్గారాలను నియంత్రిస్తుంది. 2.5 లక్షల విద్యుత్ వాహనాల నమోదు : కొంతకాలంగా ఈ రెండు కేటగిరీల వాహన అమ్మకాలు ఊపందుకున్నట్టు ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల దూకుడు పెరిగేందుకు దోహదమయ్యాయి. ఇంధన ధరలు భారంగా మారుతున్న దృష్ట్యా సామాన్య, మధ్య తరగతి వర్గాలు క్రమంగా పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారుతున్నారు. 6 వేలకు పైగా ఆటోలు, 5 వేలకు పైగా తేలిక పాటి వస్తు రవాణా వాహనాలు వివిధ విభాగాల్లో మొత్తం కలిపి 2.5 లక్షల విద్యుత్ వాహనాలు నమోదయ్యాయి. అందుకు అనుగుణంగా 650 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు నగరంలో ఏర్పాటయ్యాయి.

వాయు కాలుష్యం నివారణే లక్ష్యంగా : నగరంలో వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) తరచూ 100 నుంచి 200 మధ్య నమోదవుతోంది. ఈ నేపథ్యంలో ఈవీలు శబ్ద, వాయు కాలుష్య ఉద్గారాలను తగ్గిస్తాయి. పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారడం వల్ల ఇంధన ఆధారిత కాలుష్యం గణనీయంగా తగ్గి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంది.

ప్రభుత్వం చేపట్టిన చర్యలు :
ఐటీ, ఫార్మా కంపెనీలు, విద్యా సంస్థలు కొనుగోలు చేసే వాహనాల్లో 25 నుంచి 30 శాతం ఈవీలే ఉండాలని ప్రభుత్వం యోచిస్తోంది.ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీల కొనుగోలుపై 20 శాతం రాయితీ కల్పించాలనే అంశం తెరపైకి వచ్చింది.ప్రభుత్వ విభాగాల్లో కొనుగోలు చేసే వాహనాల్లో 25 నుంచి 50 శాతం ఈవీలు తప్పనిసరి చేయాలని ప్రతిపాదన ఉంది.ప్రజా రవాణాను మెరుగుపరిచేందుకు పట్టణాభివృద్ధి విభాగం అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు.

తక్కువ మోతాదులో కాలుష్యం నమోదు : ఈవీ వాహనాల కారణంగా శబ్ద, వాయు కాలుష్యాలు తక్కువగా ఉండటంతో ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుంది. రోడ్ పన్ను, వాహన రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఈవీ వాహనాల పట్ల ఆదరణ మరింత పెరిగింది. వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ పాలసీని రూపొందించి, ఈ సరికొత్త విధానం అమల్లోకి తెచ్చినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో వెల్లడించారు.

# భద్రాచలంలో త్వరలో 'గిరి మార్ట్'

## గిరిజన ఉత్పత్తులకు పెద్దపీట..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో గిరిజన ఉత్పత్తులకు పెద్దపీట వేస్తున్నారు. భద్రాచలం పట్టణ ప్రజలకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకే అందించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో త్వరలోనే 'గిరి మార్ట్'ను ప్రారంభించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. శుక్రవారం ఆయన బూర్గంపాడులోని 'అక్షయ గ్రామీణ చెక్క గానుగ' వేరుశెనగ నూనె తయారీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న ఆదివాసి గిరిజన కుటుంబాలు, స్వయం సహాయక సంఘాలు తాము తయారు చేస్తున్న ఉత్పత్తులను నేరుగా గిరి మార్ట్‌కు సరఫరా చేయాలని పిలుపునిచ్చారు. చెక్క గానుగ ద్వారా నూనె తీసే విధానాన్ని, మార్కెటింగ్ సౌకర్యాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాబోయే శ్రీరామనవమి నాటికి గిరి మార్ట్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు, నిత్యవసర వస్తువులు గిరిజనులకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

**రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి**

అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన బాలామృతం పంపిణీ కార్యక్రమంలో పీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న బాలామృతాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, టీచర్లు ఇంటింటికీ తిరిగి గర్భిణీలను గుర్తించి, వారు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి సరైన పోషకాహారం అందేలా చూడాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేస్తూ, వారిని ప్రాథమిక పాఠశాలల వైపు మళ్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, సిడిపిఓ రేవతి, సూపర్‌వైజర్లు సక్కుబాయి,శ్రీదేవి గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేపర్ లెస్ పాలన..

● 'ఈ-ఆఫీస్' అప్లికేషన్ ప్రారంభం ● సీవీ. ఆనంద్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా రాష్ట్రంలో కాగిత రహిత (పేపర్ లెస్) పాలనను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ. ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ లక్డీకాపుల్ లోని ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టరేట్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన 'ఈ-ఆఫీస్' అప్లికేషన్‌ను ఆయన ప్రారంభించారు.

ఈ-ఆఫీస్ విధానం ద్వారా ఫైళ్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని, పరిపాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ విభాగంలో ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేసిన డైరెక్టర్‌ను, సిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం, ప్రాసిక్యూషన్ విభాగం కోసం రూపొందించిన ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్ నిర్వహణ వ్యవస్థ'ను ప్రారంభించారు.

ఈ డిజిటల్ విధానం వల్ల సిబ్బంది హాజరులో క్రమశిక్షణ, పారదర్శకత పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సి.వి. ఆనంద్ కీలక సూచనలు చేశారు. దేశంలో అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ చట్టాల అమలుకు సంబంధించి సర్క్యులర్లు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్, ప్రభుత్వ ఉత్తర్వుల రూపకల్పనలో ప్రాసిక్యూటర్ల బృందం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఎస్. సాంబశివ రెడ్డి విభాగం పనితీరు, సాధించిన విజయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శాఖాపరమైన కొన్ని పెండింగ్ అంశాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

## టీజీ ఐసెట్- 2026 నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఐసెట్ -2026) నోటిఫికేషన్ విడుదలైంది. శుక్రవారం మహాత్మా గాంధీ వర్సిటీ వైస్ ఛాన్సలర్, టీజీ ఐసెట్ చైర్మన్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ ప్రొఫెసర్ అలువాల రవి కలిసి ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ పరీక్షకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 12న ప్రారంభం కానుంది. ఆలస్య రుసుము లేకుండా మార్చి 16 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఐసెట్ పరీక్ష మే 13, 14 తేదీల్లో జరగనున్నాయి. పరీక్షను ప్రతిరోజూ రెండు సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్షగా (సీబీటీ) నిర్వహిస్తారు. ఉదయం సెషన్ 10 నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 550, ఇతర అభ్యర్థులకు రూ. 750 గా నిర్ణయించారు. అభ్యర్థులు ఈ ఫీజును టీజీ ఆన్‌లైన్ సెంటర్లు, డెబిట్/క్రెడిట్ కార్డులు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చు. అభ్యర్థులు పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని కన్వీనర్ సూచించారు.




# సుప్రీంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

● మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి
● అసెంబ్లీ స్పీకర్‌కి సుప్రీంకోర్టు ఆదేశం




తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో ఈరోజు జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా (సానుకూలంగా) ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# అవినీతి బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

● తిరుమలగిరి,మోత్కూరు మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే
● భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, మనం వేసే ఓట్లతో అవినీతి బిఆర్ఎస్ తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని లిభువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటీ, మోత్కుర్ మున్సిపాలిటీలో మోత్కుర్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి, లిఎమ్మెల్యే మందుల సామేల్‌లి ఆధ్వర్యంలో రెండు మున్సిపాలిటీలలో నిర్వహించిన రివ్యూ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి చామల కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే తిరుమలగిరి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో సాగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు దక్కని నేతలు అసంతృప్తి కి గురికాకుండా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆ నాయకులకు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయడంతో పాటు పార్టీ పదవులలో పెద్దపీట వేసి న్యాయం చేస్తామని భరోసా అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేసి తిరుమలగిరి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.టిక్కెట్ దక్కని నాయకులు నిరుత్సాహపడకుండా పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించి వారి గెలుపు కోసం పని చేయాలని కోరారు. టిక్కెట్లు రాని నాయకులకు పార్టీ పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డికి సవాల్

● సిగాచి బాధిత కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపణ
● మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ లేని లోటు ఇప్పుడు అందరికీ తెలుస్తోందన్నారు. పనులు ఎవరు చేస్తారో గమనించి ఓటు వేయాలని హరీశ్ సూచించారు.

బీజేపీని కార్మికులు, పేదల వ్యతిరేక పార్టీ అని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ సీఎం అన్న విషయాన్ని మర్చిపోయి ఏదేదో మాట్లాడుతున్నారని.. సీఎం మాట్లాడే భాష తగినది కాదన్నారు. కేసీఆర్‌ను బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను జైలుకు పంపాలని చెబుతున్నారని విమర్శించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ సీఎంగా, తాను మంత్రిగా వస్తానన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచితే తీసుకోవాలని.. ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ప్రజలను మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు. కాగా.. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పర్యటించిన హరీశ్ రావు.. అక్కడి మహిళలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. మహిళలతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.




# తెలంగాణ ప్రజలపై మోడీకి ప్రేమ

● బడ్జెట్‌పై తప్పుడు ప్రచారం తగదు ● కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047వరకు వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.. తాజాగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో ప్రసంగించారు. ప్రపంచంలోనే భారత్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మోదీ కృషి చేస్తున్నారని చెప్పారు.. ఏఐ జనరేషన్ నడుస్తున్న పరిస్థితుల్లో కొత్త సంస్కరణలు తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు.. స్వాతంత్ర్యం సిద్ధించాక కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పరిపాలించింది.. ప్రపంచంలోనే భారత్ మూడోవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.. ఇది భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని రూపొందించిన బడ్జెట్ అని.. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని చెప్పారు.. కొంత మంది వ్యక్తులు బడ్జెట్ ను విమర్శిస్తున్నారు.. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారు.. 5 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు ఇచ్చామని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.. "అమృత్ భారత్ కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లు ఆధునికీకరించాం.. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో.. మూడు హైదరాబాద్ కే కేంద్రం ఇచ్చింది.. కొన్ని పార్టీల నాయకులు తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. తెలంగాణ ప్రజల పట్ల మోడీకి ప్రేమ ఉంది.. మోడీపైన తెలంగాణ ప్రజలకు ప్రేమ ఉంది.. వీబీ జీ రామ్ జీ వల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేశారని తప్పుడు ప్రచారం చేశారు.. వీబీ జీ రామ్ జీకి బడ్జెట్లో గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగింది.." అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

# తెలంగాణలో కుటుంబశ్రీ మోడల్

● పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం ● పేదరికంలో ఉన్నవారిని ఆదుకునేలా వ్యూహ రచన ● మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించ నున్నట్టు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరించి ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను గుర్తించి.. వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణలోనూ అదే తరహాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సర్వే చేయించి.. అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామని వివరించారు. సర్వే తర్వాత ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగినట్లు సహాయం అందిస్తామని సీతక్క చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా చొరవ తీసుకుంటామన్నారు. అంతేకాకుండా.. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, శ్రీమంతుల సహకారం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు రూపొందించి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కొత్త పథకం ద్వారా తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రాంతాల

# సమగ్రాభివృద్ధి

● కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపురేఖల్ని మార్చి చూపిస్తాం ● అభివృద్ధి, సంక్షేమం, సాధికారత మాటల్లో కాదు... చేతల్లో చేసి చూపిస్తున్నాం ● మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపు రేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా అడుగు ముందుకేస్తోందన్నారు. ఓవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుతామని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. రైతులు, మహిళలు, యువత... ఇలా అన్ని వర్గాల సంక్షేమం, సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే 70వేలకు పైగా ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేశామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇచ్చి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశామన్నారు. నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువతను తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి వారిని అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. అన్ని రంగాల్లోనూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తెలంగాణను తీర్చి దిద్దుతుంటే... కొందరు ఓర్వలేక తమ స్వార్థ రాజకీయాల కోసం, ఈ ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అంతకు ముందు పరిగిలో శనివారం నిర్వహించనున్న 'ప్రజా పాలన -- ప్రగతి బాట' బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, ధారాసింగ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో

# నిజామాబాద్ మురికి కూపంగా మారింది

● కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు ● 'కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించాం' ● నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.

ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు.

మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్ : నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

టీపీసీస అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారు : బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు. తాను అందిరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్–1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం : రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. దేశంలోనే తొలిసారి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రచారంలో కార్యకర్తలు మన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరీఫ్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు.

### కానిస్టేబుల్ సౌమ్య, ప్రమోద్ కుటుంబాలకు ప్రభుత్వ సాయం

### రూ. కోటి చెక్కులను అందించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల విధి నిర్వహణలో మరణించిన తెలంగాణ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి సాయం అందజేసింది. దీంతోపాటు, గత సంవత్సరం అక్టోబరు డ్యూటీ చేస్తుండగా దుండగుల చేతిలో కత్తి పోటుకి గురై మృత్యువాత పడిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్–గ్రేషియా ఇచ్చారు. ఈ సహాయానికి సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా నిజామాబాద్‌లో ఆ కుటుంబాలకు స్వయంగా అందజేశారు. నిజామాబాద్‌లో జనవరి 23న అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో ఢీకొట్టారు. దీంతో తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్‌లో సౌమ్యకు చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం విదితమే.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

● హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది ● 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం ● క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, ఎచ్‌ఎండబ్ల్యూఎస్(హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) పరిధిలో 12,500 కోట్లు, ఎచ్ఎండీఏ పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు.

ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు.

ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, రూ.7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు.

ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు.

హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

పడమటి కారిడార్‌లో ట్రిబుల్ ఐటీ ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్టన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు.

తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు. దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు.

ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.

ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, క్యూర్, ప్యూర్, రేర్ వ్యూహం రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.

హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు.

అయితే, మౌలిక సదుపాయాలే గొప్ప నగరాన్ని నిర్మించవు, ప్రజలతో ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలతో నగరం ఎలా వ్యవహరిస్తుందన్నదే దాని గొప్పతనానికి ప్రమాణం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు. సమగ్ర స్పేషియల్ మాస్టర్ ప్లాన్, బ్లూ–గ్రీన్ మాస్టర్ ప్లాన్, మరియు సమగ్ర మొబిలిటీ ప్లాన్‌లను అభివృద్ధి చేస్తున్నాం, అభివృద్ధి క్రమబద్ధంగా, పర్యావరణ బాధ్యతతో, అందుబాటులో ఉండేలా చేయడానికి. ఈ చర్యలు దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

గ్రీన్ బిల్డింగ్స్ బాధ్యతాయుత అభివృద్ధి, ఉత్తమ పట్టణ రూపకల్పనను మేము ప్రోత్సహిస్తున్నాం. వృద్ధి స్థిరంగా ఉండాలి. అభివృద్ధి నైతికంగా ఉండాలి. పురోగతి మానవీయంగా ఉండాలి అనీ డిప్యూటీ సీఎం అన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు.

ఈ పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

మేము కేవలం ఫ్లైఓవర్లు, రహదారులు మాత్రమే నిర్మించడం లేదు. పాలనపై విశ్వాసాన్ని పునర్నిర్మిస్తున్నాం. ప్రజాసంస్థలపై నమ్మకాన్ని పునరుద్ధరిస్తున్నాం. ప్రభుత్వం ప్రజల సేవ కోసమే ఉందన్న భావనను మరలా స్థిరపరుస్తున్నాం అన్నారు. స్మార్ట్, స్థిరమైన, సమగ్ర, న్యాయసమ్మతమైన భవిష్యత్‌కు సిద్ధమైన హైదరాబాద్‌కు మేము పునాదులు వేస్తున్నాం అని తెలిపారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, పౌరులు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశంలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఉత్తీర్ణత శాతం పెంచాలి

● సమీపిస్తున్నఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ● విద్యార్థులను సన్నద్ధం చేయండి ● ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలి ● గురుకులాలు ప్రథమ స్థానంలో ఉండాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఇంటర్మీడియట్, పదవ పరీక్షలు సమీపిస్తున్నందున..విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఈ సారి ఉత్తీర్ణత శాతం పెంచాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ , పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల పాఠశాలల పై అధికారులు, ప్రిన్సిపల్ లు , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో మంత్రి పొన్నం జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమశాఖ సెక్రటరీ శ్రీధర్, గురుకులాల సెక్రటరీ సైదులు , గురుకులాల ప్రిన్సిపాల్ లు , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థుల సన్నద్ధతకు ఉపాధ్యాయుల ప్రత్యేక కార్యాచరణ అమలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ , పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్. గత ఏడాది తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలలు ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలి. విద్యార్థుల పరీక్షలు , ఫలితాలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి. ఈ విద్యా సంవత్సరం 294 గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న 19255 మంది విద్యార్థులు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ లో 261 గురుకుల కళాశాలల నుండి 26812 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు . వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక గ్రూప్ లుగా విభజించి వారికి స్పెషల్ క్లాసులు ఏర్పాటు, స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు . విద్యార్థుల పరీక్షల ప్రిపరేషన్ బాగుండాలి. విద్యార్థులు బట్టి పట్టి మార్కులు వచ్చాయని విధానం కాకుండా సబ్జెక్ట్ లలో పూర్తి స్థాయి అవగాహన రావాలి. సంవత్సరం మొత్తం చదువుకున్న అంశాలు రివిజన్ చేయాలి..

వెనుకబడిన విద్యార్థుల ఏకాగ్రత లోపానికి కారణాలు గురించి వారు ఇతర విద్యార్థులతో పోటీ పడాలి. పిల్లలకు నేరుగా ప్రభుత్వ ఆకాంక్ష వారి బాధ్యత తల్లిదండ్రుల ఆకాంక్షలు చెప్పాలి.. పరీక్షల సమయంలో ఓవర్ టైమ్ స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వారి డౌట్స్ క్లారిఫై చేయాలి. గత విద్యా సంవత్సరంలో, ఎంజేపీటీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి ఎస్–ఎస్‌సి బోర్డు పరీక్షలకు 17431 మంది విద్యార్థులు హాజరు కాగా, 17046 మంది ఉత్తీర్ణులయ్యారు, 147 పాఠశాలలు 100% ఫలితాలను సాధించాయి. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బోర్డు పరీక్షలకు 12612 మంది విద్యార్థులు హాజరు కాగా, 10489 మంది ఉత్తీర్ణులయ్యారు . 11 జూనియర్ కళాశాలలు 100% ఫలితాలను సాధించాయి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 12813 మంది విద్యార్థులు హాజరు కాగా, 10014 మంది ఉత్తీర్ణులయ్యారు. 3 జూనియర్ కళాశాలలు 100% ఫలితాలను సాధించాయి. ఎస్ఎస్‌సి పరీక్షలు మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు జరగనున్నాయి. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఇప్పటికే ఫిబ్రవరి 2, 2026 నుండి ప్రారంభమయ్యాయి. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు జరగనున్నాయి. బీసీ గురుకుల పాఠశాలల్లో 10వ తరగతిలో 3142 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్‌లో 2021 మంది విద్యార్థులు నెమ్మదిగా నేర్చుకునే వారిగా గుర్తించబడ్డారు. వారి కోసం ప్రత్యేక కార్యాచరణ తీసుకొని ఉపాధ్యాయులు వారు ఇతర విద్యార్థులతో పోటీ పడేలా చేయాలి. వెనుకబడిన విద్యార్థులను సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, లెక్చరర్లు, హెచ్‌డబ్ల్యూఓలు మరియు ట్యూటర్లు ఈ విద్యార్థులను దత్తత తీసుకుని వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించాలి. అభ్యసనాన్ని మెరుగుపరచడానికి బలహీన మరియు తెలివైన విద్యార్థులను జతలుగా లేదా బ్యాచ్‌లుగా విభజించాలి. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రశ్నపత్రాలు తయారు చేయబడ్డాయి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.. అధ్యాయాల వారీగా ముఖ్యమైన ప్రశ్నలు సరళీకృత పద్ధతిలో అందించాలి. స్కోరింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి సబ్జెక్టుల వారీగా సులభమైన చిట్కాలు మరియు పద్ధతులు అందించాలి. గత పరీక్షల నుండి వివరణాత్మక మరియు ఆబ్జెక్టివ్ ప్రశ్నలను క్రమం తప్పకుండా అభ్యసించేలా చేయాలి. తప్పులను సరిదిద్దడానికి ఉపాధ్యాయులు, హెచ్‌డబ్ల్యూవోలు మరియు ట్యూటర్లు క్రమం తప్పకుండా ఫీడ్‌బ్యాక్ సెషన్‌లను నిర్వహించాలి. విద్యా సంస్థలలో హాస్టల్ లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను స్టాఫ్ నర్సు ప్రతిరోజూ పర్యవేక్షించాలి. హాస్టళ్లలో, వైద్య ఉ ఆరోగ్య అధికారుల ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి చెకప్‌లు నిర్వహించాలి. పరీక్షల భయాన్ని తగ్గించడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు మరియు హెచ్‌డబ్ల్యూవోలచే మోటివేషన్ తరగతులు నిర్వహించాలి. పరీక్షకు వెళ్లే విద్యార్థులకు బోర్డు పరీక్షల వరకు పాఠశాలలు మరియు హాస్టళ్లలో ప్రత్యేక నాణ్యమైన ఆహారం అందించాలి. పాఠశాలలు మరియు హాస్టళ్లలో తరగతి సమయాలు మరియు అధ్యయన సమయాల్లో అదనపు శ్రద్ధ తీసుకోవాలి. ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ లలో బీసీ గురుకులాల్లు ప్రథమ స్థానంలో ఉండాలని మంత్రి పొన్నం సూచించారు.

## సమ్మక్క--సారక్క జాతర హుండీల లెక్కింపు రెండో రోజు కొనసాగింపు

# రెండు రోజుల్లో రూ.6.04 కోట్ల ఆదాయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమ్మక్క--సారక్క జాతర--2026 సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు రెండో రోజు కూడా హనుమకొండలోని టిటిడి కళ్యాణ మండపంలో కొనసాగింది. దేవాదాయ శాఖ అధికారులు, సేవా సమితి సభ్యుల పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియ సాగుతోంది. జాతరకు సంబంధించి మొత్తం 828 హుండీలు ఏర్పాటు చేయగా, ఇందులో 780 ఇనుప హుండీలు, 45 వస్త్ర హుండీలు, 3 బియ్యం హుండీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండో రోజు భాగంగా 160 హుండీలను తెరిచి లెక్కించగా, వాటి ద్వారా రూ.3,54,25,200/- ఆదాయం లభించినట్లు వెల్లడించారు. అదనంగా విదేశీ కరెన్సీ మార్పిడి ద్వారా రూ.63,436/- ఆదాయం వచ్చినట్లు తెలిపారు. మొదటి రోజు (05-02-2026) 125 హుండీల లెక్కింపులో రూ.2,49,65,000/- లభించగా, రెండు రోజుల కలిపి మొత్తం 285 హుండీల లెక్కింపుతో రూ.6,04,53,636/- ఆదాయం సమకూరినట్లు అధికారులు స్పష్టం చేశారు. లెక్కించిన నగదులో రూ.3,54,88,636/- మొత్తాన్ని పర్యవేక్షణాధికారుల సమక్షంలో బ్యాంకు అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. బంగారం, వెండి కానుకలను వేర్వేరుగా ఇనుప హుండీలలో భద్రపరచి తాళాలు వేసి ఉంచినట్లు పేర్కొన్నారు.

నాణేల లెక్కింపు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని వెల్లడించారు. హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా కొనసాగుతోందని, మిగిలిన హుండీల లెక్కింపును దశలవారీగా పూర్తి చేస్తామని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (యం) వారి కార్యాలయం, MUL Zones (HQ) తార్నాక, హుడా కాంప్లెక్స్, హైదరాబాద్

**కొటేషన్ నోటీస్**

**కొటేషన్ నోటీసు నెం.EE/MUL Zones(HQ)/2025-26/03,** **తేది: 06-02-2026**

ప్రతిష్టాత్మక సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి, అవి 07-02-2026వ తేదీన లేదా అంతకు ముందుగా అధికారి సంతకం చేసిన వారికి అందాలి. కొటేషన్లు 07-02-2026వ తేదీన సా॥ 4.00 గంటల వరకు స్వీకరించబడతాయి మరియు అదే రోజు సా॥ 4.30 గంటలకు తెరవబడతాయి. ఇతర వివరాలను కార్యాలయ వేళల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మెకానికల్) గారి నుండి పొందవచ్చు. **క్రమ సంఖ్య: 1. వివరణ:** అదనపు కమిషనర్ కార్యాలయం, హుడా కాంప్లెక్స్, తార్నాకలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బందికి త్రాగునీటి సరఫరా. **కొటేషన్ అవసరం:** రేట్/20 లీటర్ల వాటర్ క్యాన్. 1. కొటేషన్లు 07-02-2026వ తేదీ సా॥4.00 గంటలలోపు అందాలి మరియు వాటిని కార్యనిర్వాహక ఇంజనీర్, MUL జోన్స్ (హెచ్‌క్యూ), హుడా కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్ వారి కార్యాలయంలో సా॥ 4.30 గంటలకు తెరవబడతాయి. 2. ఎటువంటి కారణం చెప్పకుండానే కొటేషన్లను రద్దు చేసే హక్కు కార్యనిర్వాహక ఇంజనీర్ (M), MUL జోన్స్ (HQ) వారికి ప్రత్యేకంగా రిజర్వ్ చేయబడింది. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (M), MUL జోన్స్ (HQ), తార్నాక, GHMC, హైదరాబాద్, సెల్: 8790374055.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (యం), మల్కాజిగిరి, ఉప్పల్ & ఎల్‌బి నగర్ జోన్స్, (HQ), GHMC

DIPR.RO.No.15026-PP/CL/Advt/1/2025-26 , Dt: 06-02-2026

# సంపాదకీయం

suryaaeditpage@gmail.com

## గల్ఫ్ దేశాలతో సరికొత్త బంధం!

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తూ, అంతర్జాతీయ వాణిజ్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. తాజాగా అరేబియన్ దేశాల కూటమి అయిన గల్ఫ్ సహకార మండలిలో సభ్య దేశాలైన ఆరు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశగా కీలక అడుగు పడింది. గల్ఫ్ సహకార మండలిలో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, కువైట్, ఒమన్ మరియు బహ్రెయిన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. ఈ ఆరు దేశాలతో భారత్‌లోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలు ప్రారంభించేందుకు వీలుగా ఫిబ్రవరి ఐదు, రెండు వేల ఇరవై ఆరున న్యూఢిల్లీలో నిబంధనల పత్రంపై సంతకాలు జరిగాయి. ఈ పరిణామం భారత్ మరియు అరేబియన్ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను ఒక కొత్త శిఖరానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఈ చర్చలు సాగుతున్నప్పటికీ, తాజాగా జరిగిన ఒప్పందంతో వీటికి ఒక స్పష్టమైన గమ్యం లభించింది. ఈ అరేబియన్ బ్లాక్‌తో ఒప్పందం కుదిరితే భారతీయ ఉత్పత్తులకు అరబ్ మార్కెట్లలో భారీగా ప్రవేశం లభిస్తుంది. ముఖ్యంగా ఆహార శుద్ధి రంగం, మౌలిక సదుపాయాలు, పెట్రోకెమికల్స్ మరియు సమాచార సాంకేతిక రంగాలలో భారత కంపెనీలకు అపారమైన అవకాశాలు లభిస్తాయి. ఇప్పటికే భారత్ ఒమన్ దేశంతో మరియు యూఏఈతో వివిధమైన ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇప్పుడు ఈ ఆరు దేశాల కూటమితో ఉమ్మడి ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల సుంకాలు తగ్గి, ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. భారత వాణిజ్య ప్రస్థానం కేవలం అమెరికా, గల్ఫ్ దేశాలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇప్పటికే ఆస్ట్రేలియా, మారిషస్‌తో విజయవంతంగా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్, ఇటీవలే యూరోపియన్ యూనియన్‌తో పాటు బ్రిటన్ మరియు న్యూజిలాండ్‌లతో కూడా కీలక చర్చలను కొలిక్కి తెచ్చింది. కెనడాతో ఒప్పందం తుది దశకు చేరుకోగా, ఇప్పుడు అరేబియా మరియు గల్ఫ్ దేశాలతో కుదిరిన ఈ తాజా అంగీకారాలు దేశ ఆర్థికాభివృద్ధికి చుక్కానిలా మారాయి. అభివృద్ధి చెందిన దేశాలన్నీ భారత్‌తో జతకట్టేందుకు పోటీపడు తుండటం చూస్తుంటే, మన దేశం గ్లోబల్ సప్లై చైన్‌లో ఎంతటి కీలక పాత్ర పోషిస్తోందో స్పష్టమవుతోంది. ఈ వరుస ఒప్పందాలు భారత వాణిజ్య రంగంలో ఒక స్వర్ణయుగానికి బాటలు వేస్తున్నాయి. గత నెల జనవరి ఇరవై ఏడు, రెండు వేల ఇరవై ఆరున యూరోపియన్ యూనియన్‌తో కూడా భారత్ చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలను విజయవంతంగా ముగించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఒప్పందాన్ని అన్ని ఒప్పందాలకు తల్లి వంటిదని అభివర్ణించారు. దీనివల్ల భారతీయ ఎగుమతుల్లో సుమారు తొంభై తొమ్మిది శాతం వస్తువులకు యూరప్ మార్కెట్లలో ఎటువంటి పన్నులు లేకుండా ప్రవేశం కలుగుతుంది. జౌళి, ఎలక్ట్రానిక్స్ మరియు వ్యవసాయ ఉత్పత్తులకు ఇది ఒక గొప్ప వరమని చెప్పవచ్చు. యూరప్‌తో కుదిరిన ఈ ఒప్పందం ఈ ఏడాది చివర్లో అధికారికంగా అమలులోకి రానుంది.

మరోవైపు అగ్రరాజ్యం అమెరికాతో కూడా భారత్ ఒక కీలకమైన వాణిజ్య ఒప్పందాన్ని ఫిబ్రవరి రెండు, రెండు వేల ఇరవై ఆరున ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు భారత ప్రధాని మోదీ మధ్య జరిగిన చర్చల ఫలితంగా, భారతీయ వస్తువు లపై అమెరికా విధిస్తున్న సుంకాలను పద్దెనిమిది శాతానికి తగ్గించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు విధించిన జరిమానాలను కూడా అమెరికా ఎత్తివేసింది. దీనికి ప్రతిగా భారత్ కూడా సుమారు ఐదు వందల బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇం ధనం, సాంకేతిక మరియు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు అంగీకరించింది. ఈ ఒప్పందం వల్ల భారతీయ చమురు సరఫరాలో భద్రత లభించడమే కాకుండా, అమెరికా మార్కెట్‌లో భారత కంపెనీల పోటీతత్వం పెరుగుతుంది. ఈ అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలన్నీ భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోయనున్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల విదేశీ పెట్టుబడులు దేశంలోకి భారీగా తరలిరానున్నాయి మరియు స్థానిక పరిశ్రమలు ప్రపంచ స్థాయి నాణ్యతతో పోటీ పడేందుకు వీలవుతుంది. దీనివల్ల దేశంలో లక్షలాది కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా మధ్యతరగతి మరియు గ్రామీణ యువతకు తయారీ మరియు సేవా రంగాల్లో ఉపాధి దొరుకుతుంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో చైనాపై ఆధారపడటం తగ్గించాలనుకుంటున్న దేశాలకు భారత్ ఇప్పుడు ఒక నమ్మకమైన భాగస్వామిగా కనిపిస్తోంది. భారత్ సాధిస్తున్న ఈ విజయాలు దేశాన్ని రెండు వేల నలభై ఏడు నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యానికి పునాదులు వేస్తున్నాయి. గల్ఫ్ దేశాలతో ఇంధన భద్రత, యూరప్‌తో అత్యాధునిక సాంకేతికత మరియు అమెరికాతో వాణిజ్య సమతుల్యత సాధించడం ద్వారా భారత్ తన ఆర్థిక సత్తాను చాటు తోంది. ఈ ఒప్పందాలన్నీ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే భారత జీడీపీ వృద్ధి రేటు మరింత మెరుగై, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒక నిర్ణయాత్మక శక్తిగా అవతరిస్తుంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఈ క్రమంలో గల్ఫ్ దేశాలు, యూరోపియన్ యూనియన్ మరియు అమెరికాతో కుదు-ర్చుకుంటున్న ఒప్పందాలు దేశ ఎగుమతుల రంగానికి కొత్త దిశను చూపిస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలతో కుదిరిన తాజా అంగీకారం వల్ల భారతీయ ఇంజనీరింగ్ వస్తు వులు, రత్నాలు, ఆభరణాలు మరియు తోలు ఉత్పత్తులకు అరబ్ మార్కెట్లలో భారీ డిమాండ్ ఏర్పడుతుంది. తక్కువ దిగుమతి సుంకాల వల్ల మన దేశ ఉత్పత్తులు అక్కడ తక్కువ ధరకు లభిస్తాయి, దీనివల్ల ఇతర దేశాలతో పోలిస్తే భారతీయ వ్యాపారులకు గట్టి పోటీనిచ్చే సామర్థ్యం పెరుగుతుంది.మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇంధన భద్రత. భారత్ తన చమురు మరియు సహజ వాయువు అవసరాల కోసం గల్ఫ్ దేశాలపై ఎక్కువగా ఆధారపడుతుంది. ఈ ఒప్పందం వల్ల ముడి చమురు సరఫరాలో స్థిరత్వం ఏర్పడటమే కాకుండా, చెల్లింపుల విషయంలో కూడా వెసులుబాటు లభిస్తుంది. అలాగే అమెరికాతో కుదిరిన ఇంధన ఒప్పందం వల్ల మన దేశం తన శక్తి వనరులను కేవలం ఒకే ప్రాంతంపై ఆధారపడకుండా వైవిధ్యం చేసుకోగలుగుతుంది. ఇది భవిష్యత్తులో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థపై పడే భారాన్ని తగ్గిస్తుంది. సేవా రంగం విషయానికి వస్తే, భారతీయ నిపుణులకు ఈ ఒప్పందాలు ఒక గొప్ప వరం. సమాచార సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ మరియు విద్యా రంగాల్లో పనిచేసే భారతీయ నిపుణులు ఇకపై యూరప్ మరియు గల్ఫ్ దేశాల్లో పని చేసేందుకు సులభంగా వీసాలు లభించే అవకా శం ఉంది. దీనివల్ల దేశంలోకి విదేశీ మారకద్రవ్యం (రెమిటెన్స్) ప్రవాహం పెరుగుతుంది, ఇది రూపాయి విలువను స్థిరీకరించడానికి తోడ్పడుతుంది. అలాగే విదేశీ కంపెనీలు తమ తయారీ కేంద్రాలను భారతదేశంలో ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపుతాయి, దీనివల్ల మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం మరింత వేగవంతం అవుతుంది. మొత్తం మీద, ఈ ఒప్పందాలు కేవలం ఆర్థిక లాభాలకే పరిమితం కాకుండా భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను కూడా కలిగి ఉన్నాయి. చైనా వంటి దేశాల ఆర్థిక ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి భారత్ ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది. యూరప్ మరియు అమెరికా వంటి దేశాలు తమ సరఫరా వ్యవస్థలను భారత్‌తో అనుసంధానించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ కీలక భాగస్వామిగా మారుతోంది. ఇది దేశ సార్వభౌమాధికారాన్ని మరియు అంతర్జాతీయ వేదికలపై మన వాణిని మరింత బలోపేతం చేస్తుంది.

గల్ఫ్ సహకార మండలి, యూరోపియన్ యూనియన్ మరియు అమెరికాతో భారతదేశం కుదుర్చుకుంటున్న ఈ వరుస ఒప్పందాలు దేశాన్ని విశ్వబంధుగా మరియు ప్రపంచ ఆర్థిక కేంద్రంగా నిలబెడుతున్నాయి. ఈ ద్వైపాక్షిక సంబంధాలు కేవలం ఎగుమతులు మరియు దిగుమతులకే పరిమితం కాకుండా, సాంకేతిక బదిలీ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు స్థిరమైన ఇంధన వనరుల అభివృద్ధిలో భారత్‌కు అగ్రతాంబూలం కట్టబెడుతున్నాయి. దీనివల్ల దేశీయంగా ఉన్న చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎదిగే అవకాశం లభిస్తుంది, ఇది అంతిమంగా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. భారతదేశం తన ఆర్థిక దౌత్యం ద్వారా సాధిస్తున్న ఈ విజయాలు ప్రపంచ పటంలో దేశం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను చాటిచెబుతున్నాయి. రానున్న కాలంలో ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలులోకి వస్తే, భారతదేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా దూసుకుపోవడమే కాకుండా, ప్రపంచ సరఫరా గొలుసులో ఒక తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది. అరేబియన్ దేశాల నుంచి అమెరికా వరకు భారత్ నిర్మిస్తున్న ఈ వాణిజ్య వారధులు రాబోయే దశాబ్దాలలో భారత యువతకు ఉజ్వల భవిష్యత్తును మరియు దేశానికి సుస్థిర ఆర్థిక పురోగతిని అందిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# భారత్ ట్యాక్సీ రవాణా రంగంలో సరికొత్త విప్లవం!

- డ్రైవర్ల శ్రేయస్సును, ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగు పరిచే యత్నం
- సహకార వ్యవస్థ. సహకార నమూనా - సారథియే యజమాని లక్ష్యం
- ఈ వినూత్న విధానం డ్రైవర్ల జీవితాల్లో కొత్త వెలుగు ఖాయం
- సామాన్య ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలు వినూత్నం
- డిజిటల్ విప్లవం - భవిష్యత్తు రవాణాకు దిక్సూచి




**తేజస్విని**
**హైదరాబాద్**

భారతదేశంలో రవాణా రంగం వేగంగా మారుతోంది. నగరాల్లో ఒక చోటు నుండి మరొక చోటుకి వెళ్లాలంటే గతంలో ప్రైవేట్ క్యాబ్ సంస్థలపైనే ఆధారపడాల్సి వచ్చేది. అయితే, ఈ సంస్థల పనితీరు, అధిక ధరలు, డ్రైవర్ల పట్ల చూపే వివక్షపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ భారత్ టాక్సీ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు, ఇది డ్రైవర్ల శ్రేయస్సును, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఒక సహకార వ్యవస్థ.

**సహకార నమూనా - సారథియే యజమాని :** సాధారణంగా ప్రైవేట్ క్యాబ్ సంస్థలు లాభాల కోసం పనిచేస్తాయి. కానీ భారత్ టాక్సీ సహకార్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. అమూల్ వంటి పెద్ద సహకార సంస్థల స్ఫూర్తితో దీనిని రూపొందించారు. ఇక్కడ టాక్సీ నడిపే డ్రైవర్లను సారథులు అని పిలుస్తారు. ఈ వ్యవస్థలో డ్రైవర్లు కేవలం పని చేసే వారు మాత్ర మే కాదు, వారు ఈ సంస్థలో వాటాదారులుగా ఉంటారు. అంటే సంస్థకు వచ్చే లాభాల్లో వారికి కూడా భాగం ఉంటుంది. ఇది డ్రైవర్లకు ఆత్మగౌరవాన్ని మరియు ఆర్థిక భద్రతను కల్పిస్తుంది.

**గిగ్ కార్మికులకు వరం - సున్నా కమీషన్ విధానం :** భారతదేశంలో గిగ్ ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరుగుతున్నప్పటికీ, ఈ రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఓలా లేదా ఉబర్ వంటి అంతర్జాతీయ సంస్థలు డ్రైవర్ల కష్టార్జితంలో సింహభాగం కమీషన్ల రూపంలో తీసుకోవడం వల్ల, వారు ఆశించిన స్థాయిలో ఆర్థికాభివృద్ధి సాధించలేక పోతున్నారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ భారత్ టాక్సీ ప్రవేశపెట్టిన వినూత్న విధానం డ్రైవర్ల జీవితాల్లో కొత్త వెలుగును నింపుతోంది.

**పూర్తి ఆదాయం - మధ్యవర్తుల ప్రమేయానికి స్వస్తి :** సాధారణంగా ప్రైవేట్ క్యాబ్ సంస్థలు ప్రతి రైడ్ ద్వారా వచ్చే ఆదాయంలో సుమారు 20 నుండి 30 శాతం వరకు కమీషన్ రూపంలో కట్ చేసుకుంటాయి. అంటే ఒక డ్రైవర్ రోజంతా కష్టపడి సంపాదించిన మొత్తంలో దాదాపు మూడో వంతు సంస్థకే వెళ్తుంది. కానీ భారత్ టాక్సీ సున్నా కమీషన్ లేదా నామమాత్రపు సేవా రు-సుముతో పనిచేస్తుంది. దీనివల్ల ప్రయాణికుడు చెల్లించే ప్రతి రూపాయి నేరుగా డ్రైవర్ (సారథి) ఖాతాకే చేరుతుంది. మధ్యలో ఎటువంటి కార్పొరేట్ కంపెనీల ప్రమేయం ఉండదు. ఈ విధానం వల్ల డ్రైవర్ల నెలవారీ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. తమ కష్టానికి తగిన ఫలితం లభిస్తుందనే నమ్మకం వారిలో పని పట్ల ఉత్సాహాన్ని మరియు అంకితభావాన్ని పెంచుతుంది.

**ఆర్థిక భద్రత –సామాజిక రక్షణ :** గిగ్ కార్మికులకు ఎదురయ్యే అతిపెద్ద సమస్య భద్రత లేకపోవడం. ప్రైవేట్ సంస్థలలో పని చేసే డ్రైవర్లకు ఎటువంటి ఆరోగ్య భీమా లేదా ప్రమాద భీమా సౌకర్యాలు ఉండవు. ఒకవేళ ఏదైనా అనారోగ్యం లేదా ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉంటుంది. భారత్ టాక్సీ ఈ సమస్యను గుర్తించి, డ్రైవర్ల శ్రేయస్సు కోసం ప్రత్యేక పథకాలను రూపొందించింది. ఈ వ్యవస్థలో భాగస్వాములైన ప్రతి డ్రైవర్‌కు ప్రభుత్వ రాయితీలతో కూడిన ఆరోగ్య భీమా మరియు భారీ ప్రమాద భీమా కల్పిస్తారు. అలాగే, భవిష్యత్తు అవసరాల కోసం పెన్షన్ పథకాలు మరియు తక్కువ వడ్డీకే వాహన రుణాలను పొందే వెసులుబాటు కూడా ఉంటుంది. ఇది డ్రైవర్లకు కేవలం ఆదాయమే కాకుండా, వారి జీవితాలకు మరియు వారి కుటుంబాలకు ఒక బలమైన సామాజిక రక్షణను అందిస్తుంది.

**అదనపు ఆదాయ మార్గాలు - బహుళ ప్రయోజనాలు :** కేవలం రైడ్ల ద్వారా వచ్చే ఆదాయమే కాకుండా, డ్రైవర్లు ఇతర మార్గాల్లో కూడా సంపాదించుకునేలా ఈ వ్యవస్థను రూపొందించారు. భారత్ టాక్సీ సహకార నమూనా కాబట్టి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల ప్రకటనలను తమ వాహనాలపై ప్రదర్శించడం ద్వారా డ్రైవర్లు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. ఇది వారికి నెలవారీ ఖర్చుల భారాన్ని తగ్గించడంలో తోడ్పడుతుంది.

అంతేకాకుండా, సహకార సంఘంలో సభ్యులుగా ఉండటం వల్ల సంస్థకు వచ్చే వార్షిక లాభాల్లో కూడా డ్రైవర్లకు డివిడెండ్ల రూపంలో వాటా లభిస్తుంది. సారథియే యజమాని అనే నినాదానికి నిలువుటద్దంగా, డ్రైవర్లను కేవలం కూలీలుగా చూడకుండా వారిని వ్యాపార భాగస్వాములుగా గౌరవించడం ఈ పథకం యొక్క అతిపెద్ద విజయం.

**సామాన్య ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలు ా** నగరాల్లో నివసించే సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలకు రవాణా ఖర్చులు ఒక పెద్ద భారంగా మారాయి. ప్రతిరోజూ ఆఫీసులకు, విద్యాసంస్థలకు వెళ్లేవారు క్యాబ్ ధరల అనిశ్చితి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత్ టాక్సీ ఈ సమస్యలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికుడి జేబుకు చిల్లు పడకుండా, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేలా రూపొందించబడింది.

**అందుబాటులో ధరలు - శాశ్వత ఉపశమనం:** ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ప్రైవేట్ క్యాబ్ సంస్థలు అధిక లాభాల కోసం ప్రయాణికుల నుండి భారీగా వసూలు చేస్తున్నాయి. కానీ భారత్‌టాక్సీ ఒక సహకార సంస్థ కావడంతో, ఇది లాభాపేక్ష లేకుండా సేవలను అందిస్తుంది. ఇక్కడ ఎటువంటి మధ్యవర్తుల కమీషన్లు ఉండవు కాబట్టి, ప్రైవేట్ యాప్స్‌తో పోలిస్తే చార్జీలు దాదాపు 15 నుండి 20 శాతం వరకు తక్కువగా ఉండే అవకాశం ఉంది. తక్కువ ధరల వల్ల కేవలం ధనికులే కాకుండా, సామాన్యులు కూడా క్యాబ్ సేవలను ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. ఇది నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థకు ఒక బలమైన వెన్నుముకలా మారుతుంది. తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణం వల్ల ప్రజల నెలవారీ రవాణా ఖర్చులు తగ్గి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

**ధరల స్థిరత్వం–సర్జ్ ప్రైసింగ్‌కు చరమగీతం :** ప్రైవేట్ క్యాబ్ యాప్స్‌లో ప్రయాణికులను అత్యంత వేధించే సమస్య సర్జ్ ప్రైసింగ్. వర్షం పడినా, పండుగ రోజుల్లో రద్దీ పెరిగినా, లేదా అత్యవసర సమయంలో క్యాబ్ బుక్ చేసినా ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది ప్రయాణికుల అసహాయతను పెట్టుబడిగా మార్చుకునే పద్ధతి. భారత్ టాక్సీలో ఇటువంటి దోపిడీకి తావు లేదు. ఇక్కడ ధరలు ఎప్పుడూ పారదర్శకంగా మరియు స్థిరంగా ఉంటాయి. రద్దీ ఎంత ఉన్నా ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే చార్జీలు వసూలు చేయబడతాయి. దీనివల్ల ప్రయాణికుడు తన ప్రయాణానికి ఎంత ఖర్చు అవుతుందో ముందుగానే అంచనా వేసుకోగలడు. ఈ ధరల స్థిరత్వం ప్రయాణికుల్లో ఒక రకమైన మానసిక ప్రశాంతతను మరియు సంస్థపై నమ్మకాన్ని కలిగిస్తుంది.

**భద్రతకు అగ్రతాంబూలం :** ప్రయాణికుల భద్రత, ముఖ్యంగా మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల రక్షణ విషయంలో భారత్ టాక్సీ రాజీపడదు. ప్రైవేట్ సంస్థల్లో డ్రైవర్ల నియామకం కొన్నిసార్లు అంతంత మాత్రంగానే ఉంటుంది. కానీ భారత్ టాక్సీలో చేరే ప్రతి డ్రైవర్ (సారథి) నేపథ్యాన్ని ప్రభుత్వం పోలీస్ వెరిఫికేషన్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఇది ప్రయాణికులకు మొదటి స్థాయి భద్రతను ఇస్తుంది. అంతేకాకుండా, యాప్‌లో అత్యాధునిక సాంకేతికతను జోడించారు. ప్రతి వాహనాన్ని రియల్–టైమ్‌లో ట్రాక్ చేసే సౌకర్యం, ఏదైనా ప్రమాదం లేదా అనుమానాస్పద స్థితిలో వెంటనే పోలీసులకు సమాచారం చేరవేసే ఎమర్జెన్సీ ఎస్‌ఓఎస్ బటన్ వంటివి ఇందులో ఉన్నాయి. ప్రయాణ సమయంలో తన లొకేషన్‌ను కుటుంబ సభ్యులతో పంచుకునే వీలుండటం వల్ల, రాత్రి సమయాల్లో కూడా మహిళలు నిర్భయంగా ప్రయాణించవచ్చు.

**మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీ ప్రైవేట్ సంస్థలకు సవాలు :** భారత్ టాక్సీ రాకతో రవాణా రంగంలో గుత్తాధిపత్యానికి తెరపడనుంది. గత దశాబ్ద కాలంగా ఓలా, ఉబర్ వంటి అంతర్జాతీయ సంస్థలు భారతీయ మార్కెట్‌ను శాసిస్తూ, తమ ఇష్టానుసారం నిబంధనలను మారుస్తూ వచ్చాయి. అయితే, ప్రభుత్వ అండదండలతో, సహకార నమూనాలో నడిచే ఈ స్వదేశీ వ్యవస్థ ఒక బలమైన ప్రత్యామ్నాయంగా నిలవడమే కాకుండా, మార్కెట్‌లో సమతుల్యతను కాపాడనుంది.

**ధరల నియంత్రణ –పారదర్శకత :** ప్రైవేట్ క్యాబ్ సంస్థలు డైనమిక్ ప్రైసింగ్ లేదా సర్జ్ ప్రైసింగ్ పేరుతో రద్దీ సమయాల్లో లేదా వర్షం పడినప్పుడు సాధారణ ధర కంటే రెండు మూడు రెట్లు ఎక్కువ వసూలు చేయడం మనం చూస్తున్నాం. ఇది ప్రయాణికులపై భారీ ఆర్థిక భారాన్ని మోపుతోంది. భారత్ టాక్సీ లాభాపేక్ష లేని సహకార సంస్థ కావడంతో, ఇక్కడ ధరలు స్థిరంగా మరియు పారదర్శకంగా ఉంటాయి.

**ఇది సామాన్య ప్రజలకు ఎంతో ఊరటనిచ్చే అంశం.** ఈ ధరల స్థిరత్వం ప్రైవేట్ సంస్థలపై ఒత్తిడిని పెంచుతుంది. భారత్ టాక్సీ తక్కువ ధరకే నమ్మకమైన సేవలు అందిస్తున్నప్పుడు, కస్టమర్లను కాపాడుకోవడానికి ఓలా, ఉబర్ వంటి సంస్థలు కూడా తమ సర్జ్ ప్రైసింగ్‌ను నియంత్రించుకోక తప్పదు. దీనివల్ల మార్కెట్‌లో అనవసరమైన ధరల పెరుగుదలకు అడ్డుకట్ట పడి, ప్రయాణికులకు తక్కువ ధరకే క్యాబ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది వినియోగదారుల హక్కులను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**సేవల నాణ్యత, భద్రతలో పోటీ :** పోటీ పెరిగినప్పుడు సహజంగానే సేవల నాణ్యత పెరుగుతుంది. భారత్ టాక్సీ నేరుగా ప్రభుత్వ పర్యవేక్షణలో ఉండటం వల్ల, డ్రైవర్ల ప్రవర్తన మరియు వాహనాల స్థితిగతులపై కఠినమైన నిబంధనలు ఉంటాయి. డ్రైవర్లను సారథులుగా గౌరవిస్తూ వారికి వాటా కల్పించడం వల్ల, వారు కూడా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఉత్సాహం చూపుతారు.ఇది ప్రయాణికులకు ఒకగౌరవప్రదమైనఅనుభవాన్ని మిగిలిస్తుంది. దీనికి ప్రతిగా, ప్రైవేట్ కంపెనీలు తమ ఉనికిని చాటుకోవడానికి తమ యాప్‌లలో భద్రతా ఫీచర్లను మరింత మెరుగుపరచాల్సి ఉంటుంది. కేవలం డిస్కౌంట్లు ఇవ్వడమే కాకుండా, ప్రయాణికుల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం, వాహనాల శుభ్రతను పాటించడం వంటి అంశాలపై దృష్టి పెట్టక తప్పదు. ఇలా ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలు ఒకదానితో ఒకటి పోటీ పడటం వల్ల, రవాణా రంగం మొత్తం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించబడుతుంది.

**డ్రైవర్ల సంక్షేమం - వలసల నిరోధం :** ప్రస్తుతం ప్రైవేట్ యాప్స్ ద్వారా వచ్చే తక్కువ ఆదాయం మరియు 25–30% వరకు ఉండే అధిక కమీషన్ల వల్ల డ్రైవర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. భారత్ టాక్సీ ప్రవేశపెట్టిన సున్నా కమీషన్ విధానం డ్రైవర్ల జీవితాల్లో కొత్త వెలుగును నింపుతుంది. తాము కష్టపడి సంపాదించిన ప్రతి పైసా తమకే దక్కుతుందనే నమ్మకం డ్రైవర్లలో పని పట్ల నిబద్ధతను పెంచుతుంది. తమ వేదికలపై ఉన్న డ్రైవర్లు భారత్ టాక్సీ వైపు వెళ్లకుండా అడ్డుకోవాలంటే, ప్రైవేట్ సంస్థలు తమ కమీషన్ నిర్మాణాన్ని మార్చుకోవాల్సి వస్తుంది. డ్రైవర్లకు మెరుగైన ఇన్సెంటివ్‌లు ఇవ్వడం, వారి పని గంటలను క్రమబద్ధీకరించడం మరియు సామాజిక భద్రత కల్పించడం వంటి చర్యలు చేపట్టక తప్పదు. దీనివల్ల పరోక్షంగా లక్షలాది మంది గిగ్ కార్మికులఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి.

**డిజిటల్ విప్లవం - భవిష్యత్తు రవాణాకు దిక్సూచి :** భారత్ టాక్సీ కేవలం ఒక రవాణా సౌకర్యం మాత్రమే కాదు, ఇది డిజిటల్ ఇండియా మరియు సహకార రంగాల కలయికతో ఏర్పడిన ఒక సరికొత్త విప్లవం. ప్రభుత్వ పర్యవేక్షణలో ఉండటం వల్ల, ఈ వ్యవస్థ అత్యాధునిక సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేస్తోంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం: ప్రైవేట్ సంస్థలు సంపాదించే లాభాల్లో అధిక భాగం విదేశీ పెట్టుబడిదారులకు చేరుతుంటాయి. కానీ భారత్ టాక్సీ ద్వారా వచ్చే ప్రతి రూపాయి దేశీయంగానే చలామణి అవుతుంది. డ్రైవర్ల చేతికి నేరుగా డబ్బు అందడం వల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వినియోగం పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ: భారత్ టాక్సీ తన సారథులకు కేవలం డ్రైవింగ్‌లోనే కాకుండా, కస్టమర్ సర్వీస్, డిజిటల్ పేమెంట్స్ మరియు ప్రథమ చికిత్స వంటి అంశాల్లో నిరంతరం శిక్షణ ఇస్తుంది. ఇది డ్రైవర్లను మరింత బాధ్యతాయుతమైన పౌరులుగా మార్చడమే కాకుండా, వారి వృత్తిపరమైన విలువను పెంచుతుంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, రవాణా రంగంలో వస్తున్న ఇటువంటి మార్పులు అత్యంత కీలకం. భారత్ టాక్సీ కేవలం ప్రైవేట్ కంపెనీలకు పోటీగా మాత్రమే కాకుండా, ఒక ఆదర్శ రవాణా నమూనాగా అవతరిస్తోంది. ప్రయాణికుడికి భద్రత – డ్రైవర్‌కు భరోసా అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రయాణం, రవాణా రంగంలో నెలకొన్న దశాబ్దాల నాటి దోపిడీకి చరమగీతం పాడుతోంది. ప్రభుత్వం, డ్రైవర్లు మరియు ప్రయాణికులు.. ఈ ముగ్గురికీ ప్రయోజనం చేకూర్చే ఈ విన్–విన్ మోడల్, భవిష్యత్తులో ఇతర రంగాలకు కూడా స్ఫూర్తిగా నిలవడంలో సందేహం లేదు. అంతిమంగా, ఈవ్యవస్థ సామాన్య పౌరుడి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, దేశాన్ని వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) దిశగా మరో అడుగు ముందుకు తీసుకెళ్తుంది.

# మీ వేలు ఎవరిని ఎన్నుకోబోతోంది?



**ఫిరోజ్ ఖాన్,**
**9640466464**

వేలిపై సిరా చుక్క పడబోతోంది.. ఐదేళ్ల భవిష్యత్తును శాసించబోతోంది. ఆ చిన్న గుర్తు కేవలం ఓటుకు సాక్ష్యం మాత్రమే కాదు, మీ వీధి వెలుగుకు, మీ పట్టణ ప్రగతికి అది ఒక బలమైన హామీ. మురికి కాల్వల నిర్వహణ నుంచి మున్సిపల్ కార్యాలయాల పారదర్శకత వరకు మన నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే క్షేత్రస్థాయి సమరానికి తెలంగాణ వేదికైంది. ఈ ఎన్నికలు కేవలం అధికారం కోసం జరిగే పోటీ కాదు ప్రజాస్వామ్య ఫలాలను నేరుగా ప్రజల ముంగిటకు చేర్చే ఒక మహత్తర అవకాశం. మీ వార్డు ప్రగతి రథసారథి ఎవరో నిర్ణయించే సమయం వచ్చేసింది.

**పట్టణ ప్రగతికి దిక్సూచి:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పురపాలక ఎన్నికలు క్షేత్రస్థాయి పాలనకు అసలైన పునాదులుగా నిలుస్తాయి. పట్టణ ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి ప్రాథమిక సేవలన్నీ పురపాలక వ్యవస్థ ద్వారానే అమలవుతాయి. అందుకే ఈ ఎన్నికల్లో పౌరుల చురుకైన భాగస్వామ్యం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అత్యంత ఆవశ్యకం. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో, పారదర్శకమైన పురపాలక పాలన పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

**గణాంకాల్లో ప్రజా చైతన్యం:** రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం విడుదల చేసిన సమాచారం ప్రకారం, తెలంగాణలో 116 మునిసిపాలిటీలు, 7 నగరపాలక సంస్థలు ఈ ఎన్నికల్లో భాగస్వామ్యమవుతున్నాయి. మొత్తం 2,996 వార్డుల్లో సుమారు 52,43,023 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. వీరిలో 26,80,014 మంది మహిళా ఓటర్లు, 25,62,639 మంది పురుష ఓటర్లతో పాటు 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ విస్తృత పౌర భాగస్వామ్యం పట్టణ పాలనలో సంభవించబోయే సానుకూల మార్పులకు స్పష్టమైన సూచిక.

**రాజకీయ బహుముఖ పోటీ:** ఈసారి పురపాలక ఎన్నికలు బహుముఖ పోటీతో రసవత్తరంగా సాగుతున్నాయి. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, భారత జాతీయ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాద్–ఉల్–ముస్లిమీన్, తెలంగాణ జన సమితి, బాహుజన్ సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ కొన్ని నగర ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని కొనసాగిస్తాయి. అదనంగా, ఇతర చిన్న పార్టీలతో పాటు వేల సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండటంతో ప్రతి వార్డులో సగటున 6 నుంచి 8 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అంచనా. ఇది ఎన్నికలను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తోంది.

**పాలనా కాలక్రమం:** ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ అధికారిక ప్రకటనల ప్రకారం, పురపాలక పోలింగ్ ఫిబ్రవరి 11, 2026న ఒకే విడతలో నిర్వహించనున్నారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా అంతరాయం కలిగితే ఫిబ్రవరి 12న తిరిగి పోలింగ్ నిర్వహించే వెసులుబాటు ఉంది. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించగా, ఫిబ్రవరి 16న మేయర్లు లేదా చైర్మన్ల ఎంపికతో ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఇది రాజ్యాంగపరమైన గడువులకు అనుగుణంగా, స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేసేందుకు చేపడుతున్న చట్టబద్ధమైన ప్రక్రియ.

**న్యాయపరమైన విధి:** రాజ్యాంగ దత్తమైన అధికారం భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ భాగం, పన్నెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులు నేరుగా ప్రజల ప్రాథమిక అవసరాలతో ముడిపడి ఉన్నాయి. స్థానిక స్వపరిపాలన అనేది కేవలం అధికార వికేంద్రీకరణ మాత్రమే కాదు, అది పౌరుడికి అప్పగించిన సామాజిక బాధ్యత. ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతంగా, విచక్షణతో ఓటు వేయడం ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం. కుల మతాలకు అతీతంగా అభివృద్ధినే ప్రమాణంగా తీసుకుని ఓటు వేయడమే పరిపక్వ ప్రజాస్వామ్య లక్షణం.

**వివేకంతో కూడిన తీర్పు:**పట్టణ భవిష్యత్తుకు బాట పురపాలక ఎన్నికలు కేవలం తాత్కాలిక నినాదాల పోటీ కాదు ఇవి మన నగరాల భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపులు. వేలిపై పడే సిరా చుక్క బాధ్యతకు చిహ్నమైతే, ఆ వేలు ఎన్నుకున్న నాయకత్వమే పట్టణ వికాసానికి ప్రాణం. ఎన్నికలతో ప్రజాస్వామ్యం ముగియదు, అక్కడే బాధ్యతాయుత పాలన మొదలవుతుంది. మీ వీధి వెలగాలంటే, మీ పట్టణం గెలవాలంటే ఫిబ్రవరి 11న మీ ఓటు హక్కును చట్టబద్ధంగా, విచక్షణతో వినియోగించుకోవడమే నిజమైన పౌర ధర్మం. వివేకంతో ఓటు వేద్దాం.. వికాసానికి దారి చూపుదాం.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తున్న మరో ఆర్థిక మాంద్యం!

యావత్తు ప్రపంచాన్ని ఇప్పుడు ఆర్థిక మాంద్యం అనే పెనుభూతం హడలేత్తిస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. అసలే కరోనా దెబ్బతో కకావికలమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ధరాభారంతో పెనం మీంచి పొయ్యిలో పడినట్లయింది.ముఖ్యంగా యూరప్, అమెరికా దేశాల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉందని లెక్కలు చెబుతున్నాయి,పలు సర్వే రిపోర్ట్ లు సైతం స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

అదేవిధంగా ఉక్రెయిన్ – రష్యా యుద్ధం మొదలయ్యాక యూరప్,అమెరికా దేశాల్లోనే కాదు ఆసియా లోని చాలా దేశాల్లోను ధరలు ఆకాశాన్ని అంటాయి.ప్రత్యేకంగా ద్రవ్యోల్బణం అంతకంతకు పెరిగిపోతుండటం ఆ సెగను తగ్గించేందుకు అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను అదేపనిగా ఎడా పెడా పెంచుతుండటం,చైనా లో మళ్ళీ కరోనా భయాలతో అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం,రష్యా పై పశ్చిమ దేశాల ఆంక్షలతో గ్యాస్ రేట్లు భగ్గుమనడం ఇలా అనేక దుష్పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మాంద్యం కొరల్లో పీకల దాక చిక్కుకునేలా చేశాయి.ఇక ఈ భీకరమైన ఆర్థిక మాంద్యం దెబ్బకు మైక్రోసాఫ్ట్, అమెజాన్,మెటా,గూగుల్,హెచ్ పీ వంటి అనేక అమెరికా టెక్నాలజీ దిగ్గజాలు ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగాల కోతలు ప్రకటించాయి అంటే ఆర్థిక మాంద్యం యొక్క విశ్వ రూపం ఏ స్థాయిలో సంభవించిందో మనం ఇట్టే ఊహించవచ్చు.అయి-తే ఈ ఆర్థిక మాంద్యం దెబ్బకు ఏడు అతి పెద్ద వర్ధమాన దేశాలు,అభివృద్ధి చెందిన దేశాల్లో జీడిపి వృద్ధి రేటు దారుణంగా తగ్గగా అయా దేశాలతో పోలిస్తే ఈ ఏడాది భారతదేశంలో మాత్రం అత్యంత వేగవంతమైన వృద్ధి రేటు నమోదు కావడం అనేది నిజంగా ఒక కొసమెరుపు,ఇది ఒక విధంగా ఆహ్వానించదగ్గ శుభ పరిణామం కూడా.అంతేగాకుండా పశ్చిమ దేశాల విచ్చలవిడి కరెన్సీ ప్రింటింగు కు తోడు కరోనా దెబ్బతో సరఫరా వ్యవస్థలు చిన్నాభిన్నం కావడంతో ప్రపంచవ్యాప్తంగా ధరలకు రెక్కలొచ్చాయి.ఏకంగా ధరల దెబ్బకు సామాన్యుడే కాదు ఆర్థిక వ్యవస్థలు సైతం అల్లాడిపోతున్నాయి,తల్లడిల్లి పోతున్నాయి.మన పొరుగున వున్న శ్రీలంకలో ధ్వవ్యోల్బణం దెబ్బకు ప్రజలు ఎలా రోడ్డెక్కి అధ్యక్షుడిని సైతం పారిపోయేలా చేశారో మనం కళ్లారా చూశాం.

అలాగే పాకిస్తాన్ లో సైతం గోధుమ పిండి,ఇతరాత్ర నిత్యావసరాల కోసం జరుగుతున్న కొట్లాటలతో కూడిన యుద్ధాలకు సైతం ధరల తీవ్రతే కారణం అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఏదిఏమైన యూరోపియన్ దేశాల్లో ద్రవ్యోల్బణం కనీవినీ ఎరుగని స్థాయికి (చాలా దేశాల్లో అల్ టైమ్ గరిష్టం ) ఎగబాకడం,( రష్యా చౌక గ్యాస్ కాదని ) అమెరికా ప్రాద్భలంతో రష్యా పై విధించిన అంక్షలు చివరకు యూరప్ దేశాల మెడకే చుట్టుకొని, రష్యా చౌక గ్యాస్, క్రూడ్ ను కాదని భారీ మొత్తానికి అమెరికా ఇతర దేశాల నుంచి యూరప్ దేశాలు దిగుమతి చేసుకుంటుండటంతో అయా దేశాలపై ఆర్థికంగా పెనుబారం పడి వారు విలవిలలాడిపోతున్నారు అనే మాట సత్యదూరం కాదు.

ఏమైనా ఈ ఆర్థిక సంక్షోభం ఓక శరఘాతం లా మారి ఒక్కసారిగా ప్రపంచ దేశాల ప్రజల ఆర్థిక స్థితిగతులు తీవ్రంగా దెబ్బతిని,తారుమారై ధరల పెరుగుదల అనే వినాశకారి ఓక తుఫాన్ లా విరుచుకుపడటంతో వారి జీవన గమనం తీవ్ర కష్టాల కుంపట్ల లోకి, సుడిగుండం లోకి చాలా తీవ్ర స్థాయిలో చొచ్చుకుపోయి వారంతా అతలాకుతలం అవుతున్నారు అనే మాట పచ్చి యదార్థం. అయితే ఈ ఆర్థిక మాంద్యం నుంచి యావత్తు ప్రపంచ దేశాలు ఎప్పుడు బయటపడతాయి అనేది రాబోయే కాలమే నిర్ణయించాలి.అంతవరకు ఈ ప్రపంచ ప్రజానీకానికి ఈ ఆర్థిక మాంద్యం అనే బ్రహ్మరాక్షసితో ఎదురీత తప్పదు కాక తప్పదు. యావత్తు ప్రపంచ ప్రజానీకం ఆర్థికంగా పరిపూష్టులు కావాలి!వారి జీవితాలు వీలయినంత త్వరలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడాలి!

**– బుగ్గన మధుసూదనరెడ్డి,9000369660**

## అమెరికా సుంకాల ఆట ; కాసేపు ఊరట

తాజాగా భారత్ వాణిజ్యంపై వడ్డించిన 50 శాతం సుంకాల్ని 18 శాతంకి తగ్గిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం ఊరట. ఆయన ఇంతవరకూ ప్రపంచ దేశాల కు వివిధ పేర్లతో వడ్డిస్తున్న సుంకాల కన్నా, మిత్రుడంటూ భారత్ పట్ల పెంచిన సుంకాలే అధికం.రష్యా ఇంధనం కొంటున్నందుకు ప్రతీకారంగా పాతిక శాతం, ఇచ్చి పుచ్చుకున్న విధానంలో పాతిక శాతం వెరసి ఏభై శాతం పన్నులు నిర్ణయించారు. ఇప్పుడు వాటిని 18 శాతంగా ప్రకటించడం హర్షణీయమే.కానీ కొన్ని సందేహాలు మిగిలి ఉన్నాయి. భారత్ తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరబోతుంది అన్నారు. మంచిదే.పనిలో పనిగా భారత్ తమ మాట విని రష్యా ఇంధనాన్ని కొనుక్కోవడం ఆపేస్తుందని చెప్పారు.అది చెప్పాల్సింది మనం కదా!అలా ఆపడం ద్వారా చిరకాల మిత్రుడిని, ప్రయోజనాన్ని, స్వతంత్ర నిర్ణయాన్ని భారత్ వదులుకో వస్తుంది.అందుకనే మన ప్రధాని ఆ మాటపై మౌనం వహించారు. రష్యా ఇంధనం పట్ల ఇప్పుడు నడుస్తున్న వైఖరికి కట్టుబడి ఉంటే,ఆయన మళ్లీ ప్రతీకార సుంకం పల్లవి ఎత్తుకుంటారేమో తెలీదు.వెనిజులా ఇంధనం పట్ల కూడా మన తరపున ఆయనే బేరాలు మొదలెట్టారు. భారత్ మిగతా దేశాలతో వరుసగా చేసుకుంటున్న వాణిజ్య ఒప్పందాలే ట్రంప్ ని కదిలించి ఉంటాయి.బెట్టు సడలించారు.అయితే ఇది ఎన్నాళ్ళ ముచ్చట అన్నది వేచి చూడాల్సిందే.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

# బిజినెస్

## సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో దేశీయ మార్కెట్ వృద్ధి




దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభపడి ముగిశాయి. ఆర్థిక నియంత్రణ సంస్థ వడ్డీ రేట్లపై చేసిన ప్రకటనల నేపథ్యంలో సూచీలు ఉదయం నష్టాలతో ప్రారంభమైనా, సాయంత్రానికి లాభంలోకి మారాయి. సెన్సెక్స్ 266 పాయింట్లు పెరిగి 83,580 వద్ద నిలిచింది. నిఫ్టీ 50 సూచీ 50 పాయింట్లు పెరిగి 26,693 వద్ద ముగిసింది. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 36 పైసలు తగ్గి 90.70 వద్ద స్థిరపడింది. పెట్టుబడిదారులు వడ్డీ రేట్ల స్థిరత్వాన్ని పాజిటివ్ సిగ్నల్ గా తీసుకున్నారు.

ముఖ్య కంపెనీలలో ఐటీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌యూఎల్ షేర్లు బలమైన లాభాలను చూపించాయి. ఈ కంపెనీలు వాణిజ్య, బ్యాంకింగ్ మరియు వినియోగత ఉత్పత్తుల రంగాలలో ప్రభావవంతమైన కార్యకలాపాలతో పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంచాయి. కొన్ని కంపెనీల షేర్లలో కనీసం 2–3 శాతం వరకు లాభాలు నమోదయ్యాయి.

అయితే, టెక్ రంగంలోని కొన్ని పెద్ద కంపెనీలు నష్టాలను చవిచూశాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఆటో షేర్లు కొద్దిగా విలువ తగ్గాయి. ప్రత్యేకంగా, ఐటీ రంగంలో కొత్త టూల్స్ ప్రకటనల కారణంగా కొంత అస్థిరత కొనసాగింది. మార్కెట్ విశ్లేషకులు దీన్ని 'సాంకేతిక తగ్గుదల' అని భావించారు, కానీ దీర్ఘకాల పెట్టుబడిదారులకోసం ఇది పెద్ద ప్రభావం చూపలేదు.

విదేశీ పెట్టుబడిదారులు మరియు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు కూడా మార్కెట్ తీర్పుపై ప్రభావం చూపాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, టెలికాం రంగాలలో పెట్టుబడులు పెరిగాయి, అలాగే కౌన్సిలింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఉత్పత్తి రంగాలలో కొద్దిగా వృద్ధి కనిపించింది.

మొత్తం లావాదేవీలు స్థిరంగా కొనసాగుతూ, సూచీలు పైభాగంలో నిలిచాయి, పెట్టుబడిదారులకు భరోసా కలిగించే స్థితిని మార్కెట్ సూచించిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

## కోటక్ మహీంద్రా: డిజిటల్ ఎఫ్పిఐ లైసెన్స్ మొదటి సంస్థ

ముంబైలోని కోటక్ మహీంద్రా బ్యాంక్ భారత్‌లోని మొదటి కస్టోడియన్‌గా ఒక విశిష్టమైన సాదన సాధించింది, ఇది ఎలక్ట్రానిక్ సంతకాల ద్వారా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్పిఐ) రిజిస్ట్రేషన్ మరియు ఖాతా ప్రారంభాన్ని పూర్తి చేయగలదు. ఈ విప్లవాత్మక ప్రయత్నంలో ఇప్పటికే రెండు ఎఫ్పిఐ లైసెన్స్‌లు డిజిటల్ సంతకాల ఆధారంగా జారీ చేయబడ్డాయి. ఈ ప్రయత్నం మొత్తం రాజుదీ× డిజిటల్–రూపాంతర కార్యాచరణ విధానానికి అనుగుణంగా ఉంది, దీని ద్వారా భారత పెట్టుబడి మార్కెట్‌ను మరింత డిజిటల్, ఆధునిక, మరియు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం లక్ష్యం.

ఈ డిజిటల్ మార్పు, కాగితపు సంతకాలను తొలగించడం ద్వారా, ఆపరేషన్ రిస్క్‌ను తగ్గిస్తుంది మరియు వినియోగదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన అనుభవాన్ని అందిస్తుంది. ప్రపంచ పెట్టుబడిదారుల కోసం వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తూ, భారతదేశం పెట్టుబడి–స్నేహపూర్వక, డిజిటల్ మార్కెట్‌గా ఎదగడానికి మద్దతు ఇస్తుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ యొక్క ఈ ప్రయత్నం, మార్కెట్ యాక్సెస్ వేగవంతం చేయడం, డిజిటల్–ఫస్ట్ కస్టోడి మరియు ఖాతా ప్రారంభ వ్యవస్థను స్థాపించడం ద్వారా, భవిష్యత్తుకు సిద్ధమైన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తుంది.

సచిన్ సామంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ బ్యాంకింగ్ మరియు ఆర్థిక సంస్థల విభాగం అధ్యక్షుడు, ఈ ఘట్టాన్ని "గ్లోబల్ పెట్టుబడిదారుల కోసం ఘర్షణ లేనిది డిజిటల్ అనుభవం నిర్మించడం" లో కీలకంగా పేర్కొన్నారు.

ఎఫ్పిఐ రిజిస్ట్రేషన్ మరియు ఖాతా ప్రారంభాన్ని పూర్తిగా డిజిటల్ సంతకాల ద్వారా నిర్వహించటం, సెబీ యొక్క ప్రగతిశీల పునరుద్ధరణలకు అనుగుణంగా, భారత పెట్టుబడుల మార్కెట్‌ను ఆధునిక, కాగితరహిత వ్యవస్థగా మారుస్తుంది.

ఇది సెబీ జనవరి 2026 లో ప్రారంభించిన సమగ్ర వర్క్‌ఫ్లో కార్యక్రమంతో కూడా అనుసంధానమై ఉంది, దీనివల్ల ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు డిజిటల్ సంతకాల సర్టిఫికెట్లు మరియు ఎలక్ట్రానిక్ సంతకాలను క్రమబద్ధంగా జారీ చేయవచ్చు. ఈ సర్టిఫికెట్లు భారతీయ సర్టిఫైయింగ్ అథారిటీల ద్వారా, 2000లోని సమాచార సాంకేతికత చట్టం అనుగుణంగా మాత్రమే జారీ చేయబడతాయి. ఈ విధానం, భారత ఎఫ్పిఐ మార్కెట్‌ను మరింత డిజిటల్, సమర్థవంతమైన, మరియు పెట్టుబడిదారుల కోసం సౌకర్యవంతమైనదిగా మారుస్తుంది.

## కాగ్నిజంట్: పాలాంటిర్‌తో ఏఐ ఆధారిత సాంకేతిక భాగస్వామ్యం




బెంగళూరులోని కాగ్నిజంట్ కంపెనీ పాలాంటిర్ టెక్నాలజీస్‌తో ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది, దీని ద్వారా ఆరోగ్య సంరక్షణ మరియు వ్యాపార కార్యకలాపాల్లో ఏఐ ఆధారిత ఆధునికీకరణ వేగవంతం చేయబడుతుంది. ఈ భాగస్వామ్యం కాగ్నిజంట్ యొక్క ట్రిజెట్టో ఆరోగ్య వేదికలలో పాలాంటిర్ ఫౌండ్రి మరియు ఏఐ ప్లాట్‌ఫారమ్ (ఏఐపి)ను ఉపయోగించి ఏఐ సమీకరణాన్ని పెంచుతుంది, అలాగే వ్యాపార ప్రాసెస్ ఆపరేషన్స్‌లో సురక్షిత, స్కేలబుల్ ఏఐ పరిష్కారాలను రూపొందించడానికి విస్తృత అవకాశాలను అన్వేషిస్తుంది.

భాగస్వామ్యం ద్వారా కాగ్నిజంట్ "ఏఐ బిల్డర్" స్థిరమైన వ్యూహాన్ని ముందుకు తీసుకెళ్తుంది, అంటే ఏఐ సామర్థ్యాన్ని వాస్తవ వ్యాపార విలువగా మార్చే ప్రత్యేక, సంస్థ స్థాయి పరిష్కారాలను సృష్టించడం. కాగ్నిజంట్ యొక్క పరిశ్రమ నైపుణ్యాలు, సరిహద్దు ఏఐ వేదికలు, మరియు సేవల మిశ్రమం వ్యాపారాలు, నియంత్రిత పరిసరాలు, మరియు క్లయింట్ల ఆపరేషన్లలో నూతన పరిష్కారాలను అందించడంలో దోహదపడతాయి.

ఈ భాగస్వామ్యంతో, ట్రిజెట్టో ఆరోగ్య వేదికలలో మరియు వ్యాపార ప్రక్రియలలో అధిక విలువైన వర్క్‌ఫ్లోలను ఏఐ ద్వారా మెరుగుపరచడానికి ఏఐపిను అన్వయిస్తారు, ఇది నూతన ఉత్పత్తి అభివృద్ధిని వేగవంతం చేయడం, భవిష్యత్ ఏఐ సామర్థ్యాల కోసం సురక్షిత, నియంత్రిత మౌలికాన్ని ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలను సాధిస్తుంది. ఇది ఎంటర్‌ప్రైజ్–గ్రేడ్ ఏఐ పరిష్కారాలను మోడలింగ్ చేయడానికి పునరావృతమైన ఫ్రేమ్‌వర్క్‌గా కూడా ఉపయోగపడుతుంది, క్లయింట్లకు సంబంధిత చట్టాలు మరియు నియంత్రణలకు అనుగుణంగా ఆడిట్ చేయదగినది విధానాలను అందిస్తుంది.

పాలాంటిర్ కంపెనీ ఆంటాలజీ ఆధారిత ఏఐ నైపుణ్యంతో ఏఐని ప్రధాన వర్క్‌ఫ్లోలులో ఏకీకృతం చేస్తుంది, కాగ్నిజంట్ వాడుకలోని సామర్థ్యాలను విస్తరించడం, ఆపరేషన్లలో నూతన వ్యూహాలను ఏర్పాటు చేయడం, మరియు ఆరోగ్య విభాగం మించి ఇతర పరిశ్రమలలో కూడా సంస్థ ఏఐ పరిష్కారాలను విస్తరించడం లక్ష్యంగా ఉన్న భాగస్వామ్యం. ఈ ప్రయత్నం కాగ్నిజంట్ యొక్క ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల ఎకోసిస్టమ్ నిర్మాణాన్ని, అంతర్గత మరియు క్లయింట్–ప్రేరిత మార్పులను ముందుకు తీసుకెళ్తుంది.

## గ్లోబల్ సోలార్ ఎక్స్‌పో 2026: తెలంగాణలో పునరుత్పాదక రేఖ



హైదరాబాద్‌లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించిన గ్లోబల్ సోలార్ ఎక్స్‌పో 2026, తెలంగాణలో పునరుత్పాదక ఇంధన రంగ భవిష్యత్తును ప్రేరేపించే వేదికగా నిలిచింది. ఎక్స్‌పోలో ముఖ్యంగా ప్యానల్ చర్చలో ప్రభుత్వ విధాన నిర్ణయకర్తలు, విద్యుత్ సంస్థల ప్రతినిధులు, పరిశ్రమ నిపుణులు, ప్రాజెక్ట్ డెవలపర్లు పాల్గొని రాష్ట్రంలో సోలార్ మరియు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల భవిష్యత్తుపై సమగ్రంగా చర్చించారు.

చర్చలో ప్రాజెక్టుల జీవన చక్రం, బిడ్ సమర్పణ, ఫైనాన్షియల్ క్లోజర్, నిర్మాణం, గ్రిడ్ అనుసంధానం, దీర్ఘకాలిక నిర్వహణ వంటి అంశాలను 360 డిగ్రీల దృష్టితో విశ్లేషించారు. విస్తారమైన సోలార్ సామర్థ్యం, అమలు సామర్థ్యం, నియంత్రణ స్పష్టత తెలంగాణ భవిష్యత్ వృద్ధి వేగాన్ని నిర్ణయించనుందని ప్యానలిస్టులు పేర్కొన్నారు.

ప్రధాన చర్చలో శక్తి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీజెన్‌కో డైరెక్టర్ పి. బాల రాజు, జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ హెడ్ కిరణ్ కుమార్ పెర్కా, పవరిక్స్ ఎనర్జీ వ్యవస్థాపకుడు పవన్ చంద్ర వి, ఏఎస్‌జే సోలార్ సీఈఓ సత్య వెంకట్ అజయ్‌కుమార్, వైబ్రెంట్ ఎనర్జీ సీఈఓ వినయ్ పబ్బా, త్రినాథ్ చౌదరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఓపెన్ యాక్సెస్, రూఫ్‌టాప్ సోలార్ విస్తరణ, కుసుమ్ పథకం, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌ల సమన్వయం వంటి అంశాలు చర్చకు ముఖ్యాంశమయ్యాయి.

ప్యానల్ చర్చలో పరిశ్రమ––ప్రభుత్వ సంభాషణ, వేగవంతమైన ట్రాన్స్‌మిషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంచనా వేయదగిన నియంత్రణ వ్యవస్థల అవసరం గుర్తించబడింది. గ్లోబల్ సోలార్ ఎక్స్‌పో 2026 చర్చలు తెలంగాణను పునరుత్పాదక ఇంధన గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర సంకల్పాన్ని స్పష్టంగా ప్రదర్శించాయి.

## టాఫే మాస్సె డైనస్టార్ కాంటెస్ట్ విజేతకి

### -రూ. 8.2 లక్షల విలువైన మాస్సీ పెర్గూసన్ 254 డైనస్మార్ట్ ట్రాక్టర్ బహుమతి




హైదరాబాద్: ప్రాథమిక స్థాయిలోని నైపుణ్యం మరియు గ్రామీణ వ్యవస్థాపకతను విజయవంతంగా ప్రతిబింబించిన రెండు అత్యంత విజయవంతమైన సీజన్ల స్ఫూర్తితో, ప్రపంచంలోని ప్రముఖ ట్రాక్టర్ తయారీ సంస్థలలో ఒకటైన టాఫే ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్ మెంట్ లిమిటెడ్, అలాగే భారతదేశపు ప్రతిష్టాత్మక మాస్సె పెర్గూసన్ ట్రాక్టర్ల తయారీదారు, ఈ రోజు 'మాస్సె డైనాస్టార్ కాంటెస్ట్ 2026 సీజన్ ప్రారంభాన్ని ప్రకటించింది. టాఫే నిర్వహిస్తున్న మాస్సె డైనస్టార్ సీజన్ 3, ఇప్పటివరకు నిర్వహించిన వాటిలో అతిపెద్ద ఎడిషన్గా, రైతులు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, స్టార్టప్లు మరియు గ్రామీణ మార్పుకు దోహదపడే వారిని శక్తివంతం చేసే జాతీయ స్థాయి ఆవిష్కరణ వేదికగా రూపుదిద్దుకుంది. వ్యవసాయం మరియు గ్రామీణ వ్యవస్థాపకతలో వినూత్న ఐడియాలను గుర్తించి ప్రోత్సహించే తన ప్రగతిశీల దృక్పథానికి పేరుగాంచిన మాస్సి డైనస్టార్ పోటీ, రైతులు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, విద్యావేత్తలు మరియు మాస్సి ఫెర్గూసన్ ట్రాక్టర్లను ఉపయోగించి అర్థవంతమైన మార్పును తీసుకురాగల సృజనాత్మక భావనలతో ముందుకు వచ్చే ఆవిష్కర్తలకు ఒక సమగ్ర ఆన్లైన్ వేదికగా పనిచేస్తుంది.

సీజన్ 3లో, వ్యవసాయం, అనుబంధ రంగాలు మరియు గ్రామీణ వ్యాపారాలలో కొత్త అవకాశాలను తెరచే ఏదైనా మాస్సీ ఫెర్గూసన్ ట్రాక్టర్ ఆధారత వినూత్న ఆలోచనలను పోటీకి ఆహ్వానిస్తున్నారు. ఈ విస్తృత పరిధి వల్ల పాల్గొనేవారికి ఆకర్షణీయమైన బహుమతులు పొందే అవకాశం తో పాటు, తమ సృజనాత్మకతను జాతీయ స్థాయిలో ప్రదర్శించే వేదిక లభిస్తుంది. పాల్గొన్న వారిలో షార్ట్‌లిస్ట్ అయిన వారికి జాతీయ గుర్తింపు లభించడంతో పాటు, పరిశ్రమ నిపుణులు మరియు

టాఫే సీనియర్ నాయకులతో కూడిన నిపుణుల జ్యూరీ ముందు తమ కాన్సెప్టులను వివరించే అవకాశం ఉంటుంది. మాస్సి డైనస్టార్ సీజన్ 3 విజేతకు, పనితీరు, బహుముఖ ప్రజ్ఞ మరియు ఆధునిక రూపకల్పనకు పేరుగాంచిన సుమారు రూ. 8.2 లక్షల విలువైన మాస్సీ పెర్గూసన్ 254 డైనస్మార్ట్ ట్రాక్టర్ బహుమతిగా అందించబడుతుంది.

పాల్గొనేవారు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు మరియు వారి ఐడియాలను వీడియో లేదా టెక్స్ట్ ఫార్మాట్లో ఆంగ్లంలో లేదా ఏదైనా భారతీయ ప్రాంతీయ భాషలో సమర్పించవచ్చు. ప్రతి ప్రజెంటేషన్ వ్యవసాయ పద్ధతులను పెంచే, కొత్త వ్యాపార అవకాశాలను కల్పించే లేదా సానుకూల సామాజిక మరియు ఆర్థిక మార్పును నడిపించే మాస్స్ ఫెర్గూసన్ ట్రాక్టర్ యొక్క ఆచరణాత్మక మరియు సాధ్యమయ్యే అప్లికేషను ప్రదర్శించాలి. షార్ట్ లిస్ట్ చేయబడిన ఫైనలిస్టులు గ్రాండ్ ఫినాలే ఈవెంట్లో జ్యూరీకి తమ సొల్యూషన్లను ప్రెజెంట్ చేయడానికి ఆహ్వానించబడతారు, ఇక్కడ అత్యంత వినూత్నమైన మరియు ప్రభావవంతమైన కాన్సెప్టులను గుర్తించి ప్రదానం చేస్తారు.

## సూపర్‌యూ, యునికమర్స్ తో ఈ-కామర్స్ ఫుల్‌ఫిల్మెంట్ మౌలిక సదుపాయం




నటుడు రణవీర్ సింగ్ మరియు నికుంజ్ బియానీ సహ–స్థాపించిన వినియోగత పోషక బ్రాండ్ సూపర్‌యూ,, తన ఈ–కామర్స్ మరియు క్విక్ కామర్స్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి యునికమర్స్ తో భాగస్వామ్యం చేసింది. ఈ భాగస్వామ్యంలో, బ్రాండ్ యునికమర్స్ యొక్క ప్రధాన ప్లాట్‌ఫారమ్ యూనివేర్ ను ఆర్డర్లు, ఇన్వెంటరీ, మరియు గిడారాల కార్యకలాపాలను ఒకే డ్యాష్‌బోర్డ్ ద్వారా కేంద్రీకరించడానికి ఉపయోగిస్తుంది.

యూనివేర్ ఉపయోగించి, సూపర్‌యూ, అనేక చానెల్‌ల కార్యకలాపాలను ఒకే ప్లాట్‌ఫారమ్ ద్వారా పర్యవేక్షించగలదు. ఇది ఆర్డర్లు, ఇన్వెంటరీ, గిడారాల వర్క్‌ఫ్లోలపై రియల్ టైం విజిబిలిటీని అందిస్తుంది. ఆర్డర్ మేనేజ్‌మెంట్ మరియు వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ వలన, బ్రాండ్ వినియోగదారులకు తక్షణ మరియు అదే రోజు డెలివరీ అవసరాలను తీర్చగలదు.

ప్లాట్‌ఫారమ్ రిటర్న్ మేనేజ్‌మెంట్‌ను కూడా కేంద్రీకరిస్తుంది. దీని ద్వారా మార్కెట్‌ప్లేస్‌లు, క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, మరియు డి2సి వెబ్‌సైట్‌లోని రివర్స్ లాజిస్టిక్ పై పూర్తి విజిబిలిటీ మరియు నియంత్రణ లభిస్తుంది. ఇది రిటర్న్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేస్తుంది, ఇన్వెంటరీ సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది, మరియు వాల్యూమ్ పెరుగుతున్నప్పుడు మానవ హస్తక్షేపాన్ని తగ్గిస్తుంది.

ఈ భాగస్వామ్యం సాంకేతికత ఆధారిత ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడి పెరుగుతున్న ధోరణిని ప్రతిబింబిస్తుంది. సూపర్‌యూ, సహ–స్థాపకుడు నికుంజ్ బియానీ ప్రకారం, "డిజిటల్–ఫస్ట్ బ్రాండ్‌గా, ఈ–కామర్స్ మరియు క్విక్ కామర్స్ చానెల్‌లలో నిరంతర పెరుగుదల కోసం నమ్మకమైన ఆపరేషనల్ బ్యాక్‌బోన్ అవసరం. యూనివేర్ డ్యాష్‌బోర్డ్ వలన అన్ని చానెల్‌ల ఆర్డర్లు, ఇన్వెంటరీ, ఫుల్‌ఫిల్మెంట్ ని సమర్థవంతంగా నిర్వహించవచ్చు".

### అదిత్య బిర్లా క్యాపిటల్ త్రైమాసిక వృద్ధి

అదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ తన 31 డిసెంబరు 2025న ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఏకీకృత ఆదాయం 30% పెరిగి 14,181 కోట్ల రూపాయల వద్ద నిలిచింది, నికర లాభం 41% పెరిగి 983 కోట్ల రూపాయలుగా నమోదైంది. మొత్తం రుణ పోర్ట్‌ఫోలియో 30% వృద్ధితో 1,90,386 కోట్లకు చేరింది.

జీవన బీమా మొదటి సంవత్సర ప్రీమియం 3,076 కోట్లకు పెరిగినట్లు, ఆరోగ్య బీమా ప్రీమియం 4,651 కోట్లకు పెరిగింది. ఎంఎస్‌ఎంఈల కోసం ఉద్గోత ఫ్లస్ బ్లాట్‌ఫారమ్ ఎయుఎం 5,000 కోట్ల మార్క్ ను దాటింది, డి2సి ప్లాట్‌ఫారమ్ ఎబిసిడి ద్వారా సుమారు 93 లక్షల కొత్త వినియోగదారులను ఆకర్షించింది. కంపెనీ దేశవ్యాప్తంగా 30 కొత్త శాఖలను కలపడం ద్వారా మొత్తం 1,742 శాఖలతో తన నెట్‌వర్క్ ను విస్తరించింది.

## గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ భద్రతా లాకర్లకు పెరిగిన డిమాండ్

భారతదేశంలో వివాహ కాలం సమయంలో బంగారం, ఆభరణాలు, నగదు వంటి విలువైన ఆస్తుల కొనుగోలు పెరుగుతున్న నేపథ్యంలో, గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ భద్రతా పరిష్కారాల విభాగం గృహ లాకర్లకు గణనీయమైన డిమాండ్‌ను నమోదు చేస్తోంది. బంగారం ధరలు అధికంగా ఉండటంతో ఆస్తుల భద్రతపై అవగాహన పెరిగి, వివాహ ప్రణాళికల్లో భాగంగా ఇంట్లోనే బలమైన భద్రతా లాకర్లను ఏర్పాటు చేసుకోవడం కుటుంబాల ప్రాధాన్యతగా మారింది. నగరాలతో పాటు ద్వితీయ, తృతీయ పట్టణాల్లోనూ ఆదాయాలు పెరగడం, బంగారం కలిగి ఉండే అలవాటు ఎక్కువ కావడం వల్ల ఈ వ్యాపారం వేగంగా విస్తరిస్తోంది. దొంగతనం, అగ్ని ప్రమాదాలు, అనధికార ప్రవేశం నుంచి రక్షణ కల్పించే ఆధునిక లాకర్లతో, కొత్త దంపతులు మరియు వారి కుటుంబాలకు దీర్ఘకాలిక భద్రతా నమ్మకాన్ని ఈ సంస్థ అందిస్తోంది.

## జెనరాలి సెంట్రల్ జీవ బీమా దీర్ఘకాల ప్రణాళిక ప్రచారం




జెనరాలి సెంట్రల్ జీవ బీమా సంస్థ తన 'ఇక్కడ ఇప్పుడే' ప్రచారాన్ని రెండో దశకు విస్తరించి, పిల్లల భవిష్య లక్ష్యాలు మరియు పదవీ విరమణ భద్రత వంటి ముఖ్యమైన జీవిత దశలపై దృష్టి సారించింది. ప్రస్తుతం తీసుకునే ఆర్థిక నిర్ణయాలే రేపటి భద్రమైన జీవితానికి పునాదిగా నిలుస్తాయనే భావనతో, ఈ ప్రచారం కుటుంబాలను ధైర్యంగా కలలు కనేందుకు, పెద్దగా ఆలోచించేందుకు ప్రోత్సహిస్తోంది. పిల్లల చదువు, ఆశయాలకు బలమైన ఆర్థిక ఆధారం కల్పించడం, పదవీ విరమణ అనంతరం స్వేచ్ఛాయుతమైన, ఉద్దేశ్యపూరిత జీవితాన్ని గడపడం వంటి లక్ష్యాలకు జీవ బీమా ఎలా తోడ్పడుతుందో ఈ కార్యక్రమం వివరిస్తోంది. నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిన ప్రచార మాధ్యమాల ద్వారా, ప్రతి జీవిత దశలోనూ ప్రజలకు సరైన ఆర్థిక మార్గదర్శకత్వాన్ని అందించాలనే సంస్థ సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తోంది.

## ఆడి ఇండియా హైదరాబాద్ రెండవ షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్‌లో ఆడి ఇండియా తన రెండవ అత్యాధునిక షోరూమ్‌ను ప్రారంభించి, ప్రోగ్రెసివ్ షోరూమ్ భావనను పరిచయం చేసింది. వినియోగదారుల అనుభవాన్ని కేంద్రంగా చేసుకుని రూపొందించిన ఈ కేంద్రంలో సాంకేతికత, సౌకర్యం, స్థిరత్వం సమన్వయంగా కనిపిస్తాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మార్కెట్‌లో లగ్జరీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణ చేపట్టింది. కొత్త షోరూమ్‌తో పాటు ప్రీ––ఓన్డ్ వాహనాలు మరియు సేవల కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా, ఆడి బ్రాండ్‌పై ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో ఆడి వాహనాలకు ఉన్న బలమైన ఆదరణ, పనితీరు కార్లపై వినియోగదారుల ఆసక్తిని ఈ చర్య స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.

## డైసన్ గాలి శుద్ధికరణ పరికరాల అవసరం పెరుగుతోంది



హైదరాబాద్‌లో గాలి నాణ్యత సూచిక స్థాయి పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు శ్వాసకోశ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మనం ఎక్కువ సమయం ఇళ్లలోనే గడుపుతుండటంతో, ఇంటి లోపలి గాలిని శుభ్రంగా ఉంచడం అత్యంత అవసరంగా మారింది. సూక్ష్మ మరియు అతి సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల్లోకి సులభంగా ప్రవేశించి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీయగలవు. ఈ పరిస్థితుల్లో, గది పరిమాణానికి తగిన విధంగా గాలిని శుభ్రపరచి సమానంగా ప్రసరింపజేసే, నిశ్శబ్దంగా పనిచేసే మరియు స్వయంచాలకంగా గాలి నాణ్యతను గుర్తించే స్మార్ట్ సదుపాయాలు కలిగిన శుద్ధికరణ పరికరాలను ఎంచుకోవడం ముఖ్యం. ఆధునిక గృహాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన డైసన్ గాలి శుద్ధికరణ పరిష్కారాలు, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన ఇంటి వాతావరణాన్ని అందించడంలో సహాయపడుతున్నాయి.

## కేనన్ కొత్త అల్ట్రా-వైడ్ లెన్స్‌లతో ఇమేజింగ్‌లో కొత్త దిశ




కేనన్ 2026లో అల్ట్రా–వైడ్ ఇమేజింగ్‌ను పునర్నిర్వచిస్తూ రెండు అత్యాధునిక ఆర్ఎఫ్ మౌంట్ లెన్స్‌లను విడుదల చేసింది. కొత్త ఆర్ఎఫ్ ఏడునుంచి పద్నాలుగు మిల్లీమీటర్ ఫిష్ఐ లెన్స్ ప్రపంచంలోనే తొలిసారిగా వృత్తాకారంగా నూట తొంభై డిగ్రీల వీక్షణ కోణాన్ని అందిస్తూ, వాస్తుశిల్పం, క్రీడా ప్రాంగణాలు వంటి విస్తృత దృశ్యాలను అద్భుతంగా చిత్రీకరించే అవకాశాన్ని కల్పిస్తుంది. మరోవైపు ఆర్ఎఫ్ పద్నాలుగు మిల్లీమీటర్ ఎఫ్ ఒక పాయింట్ నాలుగు ఎల్ వీసీఎం లెన్స్ తక్కువ వెలుతురు పరిస్థితుల్లోనూ విశాల దృశ్యాలను స్పష్టంగా బంధించగల సామర్థ్యంతో, ఫోటోగ్రఫీ మరియు వీడియో అవసరాలకు అనువుగా రూపొందించబడింది. తేలికైన నిర్మాణం, అధునాతన ఆప్టికల్ సాంకేతికత, ధూళి–నీటి నిరోధకత వంటి లక్షణాలతో ఈ లెన్స్‌లు వృత్తిపరమైన ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో సృష్టికర్తలకు అధిక పనితీరు, విశ్వసనీయతను అందించనున్నాయి.

## హ్యుందాయ్ మోటార్: కస్టమర్ సేవల సప్తాహం




హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఒక దేశవ్యాప్తంగా "హ్యుందాయ్ ఆల్వేస్ అరౌండ్" అనే క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తోంది, ఫిబ్రవరి 8, 2026 (ఆదివారం) న ఒక రోజు పాటు దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో కొత్త మరియు ఇప్పటికే ఉన్న కస్టమర్ల కోసం అమ్మకాలు, సేవ, వాహన పరిశీలన, మార్పిడి వంటి అన్ని సౌకర్యాలను ఒకే స్థలంలో అందిస్తారు. ఈ ప్రయత్నం ద్వారా కస్టమర్ల స్వంతత అనుభవాన్ని మెరుగుపరచడం, వారి అవసరాలను అర్థం చేసుకోవడం, భవిష్యత్తులో విశ్వసనీయమైన సంబంధాన్ని స్థాపించడం లక్ష్యంగా ఉంది. కార్యక్రమంలో కస్టమర్లు మార్గనిర్దేశిత పరీక్షా డ్రైవ్ ద్వారా హ్యుందాయ్ వాహనాలను అనుభవించగలరు, వాహనాలను పరిశీలించవచ్చు, సేవలను పొందవచ్చు, మార్పిడి అవకాశాలను కూడా పరిశీలించవచ్చు.

## ఏవీపీఎన్ ఆరోగ్య ప్రభావ నాయకత్వ వేదిక 2026 హైలైట్స్




హైదరాబాద్‌లో నిర్వహించిన ఏవీపీఎన్ ఆరోగ్య ప్రభావ నాయకత్వ వేదిక 2026లో ఆరోగ్య రంగంలో వినూత్న పరిష్కారాలు మరియు చివరి స్థాయి వరకు చేరే ప్రభావంపై విస్తృత చర్చ జరిగింది. ప్రభుత్వ, కార్పొరేట్, ఔషధ, జీవ విజ్ఞాన, ఆరోగ్య సేవలు మరియు విధాన రంగాల నేతలు ఈ సమావేశంలో పాల్గొని, భారతదేశంలో మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం భాగస్వామ్యాన్ని బలోపేతం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ కీలక ప్రసంగంలో ప్రభుత్వ––ప్రైవేట్––సామాజిక రంగాల సమన్వయం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ వేదికలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్‌లో తొలి గుర్తించని వ్యాధుల హ్యాకథాన్ ఫలితాలను వెల్లడించడం ముఖ్య ఆకర్షణగా నిలిచింది. అరుదైన మరియు గుర్తించని వ్యాధుల నిర్ధారణలో సాంకేతికత, డేటా ఆధారిత విధానాలు ఎంత కీలకమో ఈ చర్చలు స్పష్టం చేశాయి. మొత్తం మీద, ఈ వేదిక భారత ఆరోగ్య వ్యవస్థను మరింత బలంగా, సమగ్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగుగా నిలిచింది.

## హ్యుందై ముంబై వోర్లి సీ లింక్‌ను ప్రకాశింపజేస్తుంది




ఐసిసి మేన్ టి20 వన్డర్ కప్ 2026 కి ముందుగా, హ్యుందై మోటార్ ఇండియా లిమిటెడ్ ముంబైలో ప్రసిద్ధ వోర్లి సీ లింక్‌ను విశిష్ట ప్రాజెక్షన్‌తో మార్చింది. ఈ వినూత్న లైటింగ్ ఇన్‌స్టాలేషన్ ద్వారా హ్యుందై ఐసిసితో ఉన్న గ్లోబల్ భాగస్వామ్యాన్ని ప్రదర్శించి, క్రికెట్ అభిమానుల కోసం ప్రత్యేక, సాంస్కృతికంగా సంబంధిత అనుభవాన్ని సృష్టించింది. హ్యుందై మార్కెటింగ్ హెడ్ విరాట్ ఖుల్లర్ ప్రకారం, భారతీయుల హృదయాల్లో క్రికెట్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని, వోర్లి సీ లింక్ ద్వారా ఐసిసి మేన్ టి20 కప్ ఉత్సాహాన్ని ప్రజలతో చేరుస్తున్నారు. ఈ ప్రాజెక్షన్, హ్యుందై క్రికెట్ ప్రేమను అభిమానులతో భాగస్వామ్యం చేయడంలో, క్రీడా ఉత్సవాలను స్టేడియాలను దాటించి వ్యక్తం చేసే ప్రయత్నంలో కీలకంగా నిలిచింది.

## మారుతి సుజుకి ఆన్‌లైన్ డ్రైవింగ్ పరీక్షలు




Maruti Suzuki signs MoA with the Transport Department, Government of Andhra Pradesh to automate four driving licence test tracks in the state. The MoA was signed by Shri Manish Kumar Sinha IPS, Transport Commissioner of Andhra Pradesh (right) and Shri Tarun Agarwal, Senior Vice President, CSR Maruti Suzuki (left) at the Secretariat in Velagapudi in Amaravati. The signing was also graced by Shri MT Krishna Babu IAS Special Chief Secretary – Transport, Roads and Buildings Department of Andhra Pradesh (centre)

మారుతి సుజుకి భారతంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ శాఖతో ఒక అవగాహనా ఒప్పందం కుదిర్చింది. ఈ ఒప్పందం ప్రకారం, ఎలూరు, ఒంగోలు, విశాఖపట్నం, అనకాపల్లి లలో నాలుగు ఆన్‌లైన్ డ్రైవింగ్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయబడతాయి. ఈ కేంద్రాలు లైట్ మరియు హేవీ వాహనాలు, రెండు చక్రాల వాహనాల డ్రైవింగ్ అర్హతను పరీక్షించేందుకు సాంకేతిక పద్ధతిలో పనిచేస్తాయి. హెచ్‌డీ కెమెరాలు, ఆర్ఎఫ్ఐడి సెన్సర్లు, రియల్ టైమ్ విశ్లేషణ మరియు సమగ్ర ఐటి వ్యవస్థతో ఈ పరీక్షలు సులభతరం, సమర్థవంతం మరియు పారదర్శకంగా నిర్వహించబడతాయి. ఈ సాంకేతికత ద్వారా అర్హత పొందిన మంది మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందుతారు, తద్వారా రోడ్డు భద్రత మరింత పెరుగుతుంది.

## అలెంబిక్ ఫార్మా పార్కిన్సన్స్ మందులు

ముంబైలోని అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్‌కి యుఎస్ఎఫ్‌డిఎ (యుఎస్ఎఫ్‌డిఎ) నుండి పార్కిన్సన్స్ రోగుల చికిత్స కోసం కార్బిడోపా, లెవోడోపా, ఎంటకాపోన్ మాత్రలపై తుది ఆమోదం లభించింది. ఈ మందులు స్టేలేవో బ్రాండ్ మందుకు సమానమైన వైద్య ప్రభావాన్ని చూపుతాయి. అలెంబిక్ ఇప్పటికే యుఎస్ఎఫ్డిఎ నుంచి మొత్తం 234 మందులపై ఆమోదాలను పొందింది, వీటిలో 214 తుది ఆమోదాలు, 20 తాత్కాలిక ఆమోదాలు ఉన్నాయి. ఈ ఆమోదం ద్వారా కంపెనీ పార్కిన్సన్స్ రోగుల చికిత్సలో మరింత ప్రభావవంతమైన సాధారణ మందులను సరఫరా చేయగలదు.ఆమోదించబడిన ఆండా, ఓరియన్ కార్పొరేషన్ వారి రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ ప్రొడక్ట్ (ఆర్ఎల్‌డి) అయిన స్టాలెవో టాబ్లెట్లు, 12.5 ఎంజి/50 ఎంజి/200 ఎంజి, 18.75 ఎంజి/75 ఎంజి/200 ఎంజి, 25 ఎంజి/100 ఎంజి/200ఎంజి, 31.25 ఎంజి/125 ఎంజి/200 ఎంజి, 37.5 ఎంజి/150 ఎంజి/200 ఎంజి, మరియు 50 ఎంజి/200 ఎంజి/200 ఎంజి, లకు చికిత్సాపరంగా సమానమైనది.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్: ఆర్‌బీఐ ద్రవ్య విధానంపై వ్యాఖ్య



రిజర్వ్ బ్యాంక్ విధాన వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం అంచనాల ప్రకారమే జరిగిందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అభిప్రాయపడింది. ఇటీవల వృద్ధి వేగం మెరుగుపడటం, వాణిజ్య ఒప్పందాల వల్ల సానుకూల ప్రభావాలు ఉండొచ్చన్న నమ్మకంతో ఆర్‌బీఐ ఆర్థిక వృద్ధి అంచనాలను పెంచింది. అయితే అదే సమయంలో ద్రవ్యోల్బణ అంచనాలను కూడా పైకి సవరించి, పెరుగుతున్న లోహ ధరలు, ముడి ఖర్చులు మరియు వాతావరణ సంబంధిత ప్రమాదాల వల్ల మరింత ద్రవ్యోల్బణ ఒత్తిడి ఉండొచ్చని హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వడ్డీ రేట్ల తగ్గింపు దశ ముగిసినట్టేనని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి అయిదు పాయింట్ రెండు ఐదు శాతం తుది స్థాయిగా ఉండవచ్చని బ్యాంక్ అంచనా వేస్తోంది. వ్యవస్థలో ద్రవ్యత మెరుగుపడుతున్నా, గ్లోబల్ యీల్డు మరియు సరఫరా––డిమాండ్ అసమతుల్యతల కారణంగా బాండ్ యీల్డు కొంతకాలం అధికంగానే ఉండే అవకాశం ఉందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

## భారత్‌లోకి ఫైన్ ఏకర్స్-వింధమ్ భాగస్వామ్యంతో డోల్చే హోటళ్లు

భారత అతిథి సేవల రంగంలో కీలక అడుగుగా, ఫైన్ ఏకర్స్ సంస్థ వింధమ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని డోల్చే హోటల్స్ అండ్ రిసార్ట్స్ బ్రాండ్‌ను తొలిసారిగా భారత్‌కు పరిచయం చేసింది. ఈ సహకారంలో భాగంగా గోవా మరియు ఉదయ్‌పూర్‌లో డోల్చే బై వింధమ్ రిసార్ట్స్ అభివృద్ధి చేయబడుతున్నాయి, ఇవి లగ్జరీ విహారం, వివాహాలు మరియు సమావేశాల విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పనున్నాయి. అలాగే వింధమ్ గ్రాండ్ జైపూర్ ఆమేర్ ప్రారంభంతో ఫైన్ ఏకర్స్ గ్లోబల్ హాస్పిటాలిటీ పోర్ట్‌ఫోలియో మరింత బలపడింది. వసతి మాత్రమే కాకుండా అనుభవాలు, భావోద్వేగ అనుబంధం మరియు దీర్ఘకాలిక విలువ సృష్టించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. ఐదువేల గదుల లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఫైన్ ఏకర్స్, అంతర్జాతీయ నైపుణ్యాన్ని స్థానిక అవగాహనతో మేళవిస్తూ భారత ప్రీమియం హాస్పిటాలిటీ భవిష్యత్తును ఆకారమిస్తోంది.

## వాన్‌బరి లిమిటెడ్: లాభాల్లో భారీ పెరుగుదలం

ముంబైలోని వాన్‌బరి లిమిటెడ్ కంపెనీ తుది త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది, క్యూ3 ఎఫ్ వై26లో ఆదాయంలో 21.7 శాతం మరియు 9ఎం ఎఫ్ వై26లో 13.6 శాతం వృద్ధి నమోదు అయ్యింది. ఆదాయంలో ఈ వృద్ధి ప్రధానంగా అధిక ఏపీఐ వాల్యూమ్, కీలక ఉత్పత్తి కేంద్రాల్లో సామర్థ్య వాడకం మెరుగుదల, మరియు బ్రాండెడ్ ఫార్ములేషన్ వ్యాపారంలో స్థిరమైన ప్రదర్శన కారణంగా వచ్చింది. త్రైమాసిక ఇబిఐటిడిఎ 26.9 కోట్లుగా 81.7 శాతం వృద్ధి సాధించింది, ఇది ప్రాముఖ్యంగా ఆపరేటింగ్ సామర్థ్యం, సరఫరా వ్యూహాల మెరుగుదల, అధిక ఉత్పత్తి రేట్లు, ద్రావణ పునరావృత్తి వ్యవస్థల కారణంగా సాధించబడింది. క్యూ3 ఎఫ్ వై26 ప్యాట్ 15.8 కోట్లుగా 1,194.3 శాతం వృద్ధి చెందింది, కాస్ట్ సామర్థ్యాలు, మార్జిన్ విస్తరణ, ఆపరేటింగ్ ప్రదర్శన మరియు తక్కువ ఆర్థిక వ్యయాల వల్ల. ఏపీఐ వ్యాపారంలో, తానుకు కేంద్రంలో అధిక సామర్థ్యమున్న అనస్తీటిక్స్ APIకి యూరోపియన్ కస్టమర్‌కు కమర్షియల్ షిప్మెంట్ పూర్తయింది.




# ఇంటర్నెట్ చీప్ అని.. సమయం వృథా చేసుకోకండి



● సరికొత్త ఉత్సహాన్ని నింపేలా పరీక్షాపే చర్చా కార్యక్రమం ● "పరీక్షలను , ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడంపై అద్భుతమైన చర్చ ● చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవలని సూచన ● విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్న ప్రధాని మోడీ ● ఆహ్లాదకర వాతావరణంలో సాగిన పరీక్ష పే చర్చ

న్యూఢిల్లీ : పరీక్షల ముందు ఒత్తిడిలో ఉండే విద్యార్థుల్లో సరికొత్త ఉత్సహాన్ని నింపేలా పరీక్షాపే చర్చా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారితో మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఆ సందర్భంగా వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను శుక్రవారం మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది" అని రాసుకొచ్చారు. అలాగే ఈ వీడియోను అందరూ చూడాలని సూచించారు.

పరీక్షాపే చర్చా కార్యక్రమంలో భాగంగా కొంతమంది విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. శుక్రవారం ప్రధాని అధికారిక నివాసంలో.. దేశంలోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూర్, రాయ్‌పూర్, గువాహటి, ఢిల్లీ నుంచి ఎంపికైన ఎగ్జామ్ వారియర్స్.. మోదీతో ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇచ్చారు. 'ప్రతి ఒక్కరి ఆలోచనా విధానంలో తేడా ఉంటుంది. పరీక్షలను పండుగలా చేసుకోవాలి. మీతో మీరు పోటీపడాలి' అని అన్నారు.

సుమారు 4.50 కోట్ల మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ 15 నిమిషాలు ప్రసంగించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. 'పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది. ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను అందరూ తప్పకుండా చూడాలి' అని రాసుకొచ్చారు.

ఈ వీడియోలో మోదీ విద్యార్థులతో మాట్లాడుతూ.. "నేను ప్రధానిని అయ్యాను. కానీ పనితీరు గురించి ప్రజలు ఎన్నో విషయాలు చెప్తుంటారు. ఆ సలహాలు అన్నీ తీసుకోవాలి. కానీ అందులో మనకు సరిపోయేది ఎంచుకోవాలి. నేను కూడా కొన్ని సూచనలు తీసుకొని, పనిలో మార్పులు చేసుకున్నాను. నా విలువలను మాత్రం వదులుకోలేదు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి. అదే ఎదుగుదలకు కీలకంగా మారుతుంది. ఆటలు ఆడటం అనేది ఒక నైపుణ్యం. వాటిని ఒక సరదాగా మాత్రమే చూడకండి. జూదం జోలికి వెళ్లకండి. బెట్టింగ్‌ల వంటి వాటికి వ్యతిరేకంగా మన దేశంలో చట్టాలు ఉన్నాయి. అలాగే గతం దగ్గరే ఆగిపోకుండా.. మీ ముందున్న దాన్ని చూసేందుకు ప్రయత్నించండి. ఇంకా చేయాల్సిన వాటి గురించి ఆలోచించండి. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోకండి. పరీక్షలను పండుగలా చేసుకోవాలి.. మీతో మీరు పోటీపడాలి" అంటూ పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరి ఆలోచనా విధానానికి తేడా ఉంటుందని గుజరాత్ విద్యార్థి సాన్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు 4.5 కోట్ల మంది నమోదయ్యారు.




# మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

● ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ ● మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నినాదాలు ● కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ

న్యూఢిల్లీ : రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్? మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్?, అమెరికా డీల్?ను ట్రాప్? డీల్?గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు.

అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు.

"ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

**ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?:** "ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు. "నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం



లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

**ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే! :** అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్? కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమశ్ ఆరోపించారు. భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

● రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే! ● టీవీకే చీఫ్ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత ● ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం ● 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు ● రూ.15 కోట్ల ఆదాయాన్ని దాచారని అభియోగం

చెన్నై: ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ.1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది.

**అసలేం జరిగింది? :** ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.

**రూ.1.50 కోట్ల పెనాల్టీ :** సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

**వాదనలు ఏంటి? :** విజయ్, ఐటీ శాఖ తరఫున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్లు ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరఫున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.




**న్యాయమూర్తి తీర్పు ఇదే :** ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.

**విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి?:** పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పిలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.



# ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు

● అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి నియామావళిని ఉల్లంఘించింది ● తక్షణ చ్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టులో ప్రశాంత్ కిషోర్ పిటిషన్ ● ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా? అని ఆగ్రహం ● ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీం చురకలు

న్యూఢిల్లీ : జన్? సురాజ్? పార్టీ అధినేత ప్రశాంత్? కిశోర్?కు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఛాలెంజ్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్?ను తోసిపుచ్చింది. బిహార్? ఎన్నికల సమయంలో ఎన్?డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసిందని, అది నియామావళిని ఉల్లంఘించడమే అంటూ ఆయన పిటిషన్?లో పేర్కొన్నారు. ఈ పిటిషన్?ను సీజేఐ సూర్యకాంత్? నేతృత్వంలోని విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది. ఇప్పుడు ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అంటూ ప్రశ్నించింది."అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ఎన్ని ఓట్లు వచ్చాయి? ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. ఇప్పుడు ప్రజాదరణ పొందడానికి న్యాయ వేదికను ఉపయోగించుకుంటున్నారా? ఇంతవరకు వేచిచూడకుండా అప్పుడే ఎవరైనా ఆ పథకం గురించి మా దృష్టికి తీసుకువచ్చి ఉండాల్సింది. ఇప్పుడు వచ్చి ఎన్నికలను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ సమస్య కేవలం రాష్ట్రా నికి సంబంధించినది కాబట్టి, మీరు హైకోర్టును సంప్రదించండి." అని ప్రధాన న్యాయ మూర్తి వ్యాఖ్యానించారు. మరోవైపు, ఎన్నికల ముందు ఉచితాల గురించి దాఖలైన పిటిషన్‌ను పరిశీలిస్తున్నామని, మార్చిలో వాటిని విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

**ఎన్నికల్లో ఘోర ఓటమి పాలైన జన్‌సురాజ్ పార్టీ !** గతేడాది నవంబర్?లో బిహార్?లో 243 స్థానాలకు గానూ? అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అందులో బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ కూటమి 202 స్థానాలను గెలుచుకుని అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఆ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్? పార్టీ 238 స్థానాల్లో పోటీకి దిగి ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. అంతేకాదు, ఆ పార్టీ అభ్యర్థుల్లో చాలా మంది తమ డిపాజిట్లనూ కోల్పోయారు. ఈ నేపథ్యంలో జన్? సురాజ్ పార్టీ (జేఎస్‌పీ) ఎన్?డీఏ కూటమి గెలుపును సవాల్? చేస్తూ బిహార్‌లో కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, జన్‌సురాజ్ పార్టీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సీ.యు. సింగ్ తన వాదనలు వినిపించారు. ఎన్?డీఏ కూటమి, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ప్రకటించిన పథకాన్ని 'ఎంసీసీ' అమల్లో ఉండగానే అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిందని ఆయన ఆరోపించారు. అది ఓటర్లను ప్రభావితం చేయడానికి ఉద్దేశపూర్వక ప్రయత్నమని పిటిషన్?లో పేర్కొన్నారు.

**అసలు ఈ పథకం లక్ష్యమేంటి? :** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్?డీఏ కూటమి వ్యూహాత్మకమైన అడుగులు వేసింది. రాష్ట్ర మహిళల అభ్యున్నతి కోసం 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో బిహార్ ఎన్?డీయే ప్రభుత్వం రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని రూపొందించింది. ప్రతి కుటుంబంలోని ఓ మహిళకు జీవనోపాధిలో భాగంగా వారు ఎంచుకున్న రంగంలో ఆర్థికసహాయం అందిస్తామని తెలిపింది. వ్యవసాయం, పశుపోషణ, హస్తకళలు, టైలరింగు, నేత, చిన్నతరహా సంస్థల వంటి ఎంపిక చేసిన రంగాల్లో మహిళలకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పింది.

ఇదిలా ఉండగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ కూటమిలోని బీజేపీ పార్టీ 89 స్థానాలను దక్కించుకోగా, జేడీయూ 85, ఎల్‌జేపీ (ఆర్‌వీ) 19 స్థానాలను, హెచ్‌ఏఎం 5, ఆర్‌ఎల్‌ఎం 4 స్థానాలను దక్కించుకున్నాయి. ఉపముఖ్యమంత్రులు విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌధరీతో పాటు జానపద గాయనీ మైథిలీ ఠాకూర్, ప్రేమ్ కుమార్, శ్రేయసి సింగ్, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ తదితర కీలక నేతలు విజయం సాధించారు. మరోవైపు, ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ మాత్రం కేవలం 35 సీట్లకే పరిమితమై ఘోర ఓటమిని చవిచూసింది.

# టెక్సాస్‌లో భారతీయులపై వివక్ష..!

● ఫ్రిస్కో కౌన్సిల్ సమావేశంలో సంప్రదాయ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు ● హెచ్-1బీ వీసా దారులు తమ నగరాన్ని ఆక్రమించారంటూ ఆగ్రహం ● భారతీయుల సంఖ్య పెరిగిపోవడంపై కౌన్సిల్ సమావేశంలో పలువురు మండిపాటు

వాషింగ్టన్ : అమెరికాలో టెక్సాస్ రాష్ట్రంలో జరిగిన ఓ సమావేశంలో అక్కడి భారతీయులు వివక్షకు గురయినట్లు తెలుస్తోంది. హెచ్-1బీ వీసా దారులు తమ నగరాన్ని ఆక్రమించారంటూ ఫ్రిస్కో నగరంలోని కౌన్సిల్ సమావేశంలో అక్కడి సంప్రదాయ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. అయితే, దీనికి హాజరైన భారతీయులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3న జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానిక పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. వాటి ప్రకారం.. ఫ్రిస్కో నగరంలో భారతీయుల సంఖ్య పెరిగిపోవడంపై కౌన్సిల్ సమా వేశంలో మాట్లాడేందుకు రావాలని సోషల్ మీడియా కన్జర్వేటివ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు కైలీ కాంబెల్, మార్క్ పలాసియానోలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొందరు వ్యక్తులు యూఎస్‌కు మద్దతుగా ఉండే టోపీలు, మాస్క్‌లతో పాల్గొన్నారు. వారు హెచ్-1బీ వీసాకు, ఇక్కడి భారతీయులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్క్ పలాసియానో మాట్లాడుతూ.. ఇక్కడ భారతీయుల జనాభా పెరగడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇక్కడ వీసాల జారీలో మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. త్వరలో ఈ ప్రాంతం మొత్తం భారతీయులతో నిండిపోతుందని.. ఇప్పటికైనా అమెరికన్లు మేలుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన అమెరికన్ల ఉద్యోగాలను లాక్కొనే వీసా విధానానికి తాను, తన మద్దతుదారులు ఎప్పటికీ వ్యతిరేకమేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఈ వివక్షపూరిత వ్యాఖ్యలను సమావేశంలో పాల్గొన్న అనేకమంది ఇండో-




అమెరికన్లు తీవ్రంగా ఖండించారు. హెచ్-1బీ వీసాల జారీలో జరుగుతున్న మోసాలను తాము వ్యతిరేకిస్తామని.. అయితే, ఇందుకు ఇక్కడి భారతీయులపై ఆరోపణలు చేయ డాన్ని తప్పుబట్టారు. తాము ఇక్కడ జీవించడం వల్ల ఈ ప్రాంతానికి కూడా ప్రయోజనకరమని స్పష్టంచేశారు. నగరంలో నివసించే భారతీయులకు ఫ్రిస్కో మేయర్ జెఫ్ చెనీ మద్దతుగా నిలిచారు. కాగా, ఫ్రిస్కోలో భారతీయ మూలాలున్న జనాభా అధికం. ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం.. 2010లో 10 శాతంగా ఉన్న వీరి సంఖ్య ఇప్పుడు 33 శాతానికి పెరిగింది.

## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి

**షెహజాద్ ప్రాంతంలో ఓ ప్రార్థనా మందిరం లక్ష్యంగా దాడి- 31 మంది ప్రాణాలు కోల్పోగా, 169 మందికి గాయాలు**



ఇస్లామాబాద్ : పాకిస్థాన్ ఇస్లామాబాద్‌లోని షెహజాద్ ప్రాంతంలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. షియా మసీదు లోపల జరిగిన పేలుడులో దాదాపు 31 మంది మరణించగా, 169 మంది గాయపడినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. పోలీసులు క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఇస్లామాబాద్‌లోని అన్ని ప్రధాన ఆస్పత్రుల్లో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

**దుండగుడిని మొదట గేటు వద్దే అడ్డుకున్నారు!** పోలీసుల సమాచారం ప్రకారం, దాడి చేసిన వ్యక్తిని మసీదు గేటు వద్దనే భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అయితే అక్కడే తన వద్ద ఉన్న బాంబును పేల్చుకోవడంతో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ప్రభావంతో మసీదు ప్రాంగణం మొత్తం దెబ్బతింది. దాడి నేపథ్యంలో ఘటనా ప్రాంతంలో భద్రతా దళాలు పెద్ద ఎత్తున మోహరించాయి. పేలుడు జరిగిన ప్రదేశంతో పాటు చుట్టుపక్కల గాలింపు చర్యలు చేపట్టాయి.అయితే, ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ కూడా ఈ దాడికి బాధ్యత వహిస్తూ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, దాడి చేసిన వ్యక్తి విదేశీ పౌరుడై ఉండవచ్చని, తెహ్రీక్?–ఎ–తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. శుక్రవారం ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఆయన రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం గురువారం వచ్చారని ఓ అధికారి తెలిపారు.

**దాడిని ఖండించిన ప్రధాని షెహబాజ్? షరీఫ్?** ఇదిలా ఉండగా, ఈ దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. 'పౌరులపై దాడులు చేయడం హేయమైన చర్య' అని జర్దారీ పేర్కొన్నారు. అదే విధంగా, సెనెట్ ప్రతిపక్ష నేత అల్లామా రాజా నాసిర్ అబ్బాస్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. 'ప్రార్థనా స్థలాలపై దాడి చేయడం మానవత్వం, మతం, సామాజిక విలువలపై ప్రత్యక్ష దాడి. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం' అని ఆయన పేర్కొన్నారు.

**ఇలాంటి ఉగ్ర చర్యలు దేశ మనోధైర్యాన్ని దెబ్బతీయలేవు! :** మరోవైపు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తారిక్ ఫజల్ చౌధ్రీ కూడా ఈ ఘటనను 'పిరికిపంద చర్య'గా అభివర్ణిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉగ్ర చర్యలు దేశ మనోధైర్యాన్ని దెబ్బతీయలేవని, శాంతి, సహనం, స్థిరత్వం కోసం అంతా ఐక్యంగా నిలవాలని ఫజల్ చౌధ్రీ పిలుపునిచ్చారు. కాగా, దాడి అనంతరం పాక్? అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి తలాల్ చౌధ్రీ (పీఎంఎల్) ఆస్పత్రిని సందర్శించి గాయపడిన వారిని పరామర్శించారు. అంతకుముందు, ఇస్లామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఇర్ఫాన్ నవాజ్ మెమన్ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. ఈ పేలుడులో 80 మందికి పైగా గాయపడ్డారని, 15 మృతదేహాలను వేర్వేరు ఆసుపత్రులకు తరలించామని పేర్కొన్నారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలిలో సహాయక చర్యలు ప్రారంభించాయని తెలిపారు. పేలుడు శబ్దాలు చాలా దూరం వరకు వినిపించాయని చెప్పారు. అయితే, ఈ దాడికి సంబంధించి దర్యాప్తు జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఇదివరకు ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టు వెలుపల ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ సమయంలో దాదాపు 12 మంది మృతి చెందగా, 25 మంది గాయపడ్డారని స్థానిక వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఆ ఘటన జరిగిన మూడు నెలల తర్వాత ఈ దాడి జరగడం గమనార్హం.

## గడ్చిరోలిలో కాల్పుల కలకలం..

**ముగ్గురు మావోయిస్టుల మృతి**



పోదేవాః : మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు నిన్నటి(గురువారం) నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఎస్ ఎల్ ఆర్ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు.

**కొనసాగుతున్న ఆపరేషన్..** ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## ఢిల్లీని వణికిస్తాం, ఆగ్రాను కాల్చేస్తాం..

**లష్కరే తోయిబా ఉగ్రవాది హెచ్చరిక..**



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ద్వారా బుద్ధి చెప్పినా, పాకిస్తాన్ ఉగ్రవాదులు మారడం లేదు. భారత్ చేసిన దాడుల్లో లష్కరే తోయిబా మురిడ్కే హెడ్‌క్వార్టర్, బహవల్పూర్‌లోని జైషే మహ్మద్ ముఖ్య కార్యాలయాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. అయినా కూడా వారు తమ భారత వ్యతిరేకతను వీడటం లేదు. టైమ్ కుదిరితే భారత్‌పై విధ్వంసానికి దిగుతామని వార్నింగ్ ఇస్తున్నారు. అఖండ భారత్‌ను ముక్కలు చేస్తాం, ఢిల్లీని వణికిస్తాం, ఆగ్రాని అగ్నికి ఆహుతి చేస్తాం, దక్కన్ ప్రాంతాన్ని తగలబెడుతాం, కాశ్మీర్‌ను విముక్తి చేస్తామంటూ ప్రగల్భాలు పలికాడు. తాజాగా లష్కర్-ఏ-తయిబా సీనియర్ కమాండర్ సయీద్ అబ్దుల్ రెహ్మాన్ నక్వీ, లాహోర్‌లో జరిగిన పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఆగ్రా వంటి నగరాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. "కాశ్మీర్ సాలిడారిటీ డే" సందర్భంగా పాక్ ఉగ్రవాదులు అనేక కార్యక్రమాలు నిర్వహించి భారత్‌పై విషం కక్కారు. భారతదేశాన్ని ముక్కలుగా చేస్తామని, కాశ్మీర్‌కు విముక్తి చేస్తామని అన్నారు. లష్కరే తోయిబా రాజకీయ పార్టీగా ఉన్న పాకిస్తాన్ మర్కజీ ముస్లిం లీగ్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న నక్వీ, తన పార్టీని ఉగ్రవాదంతో అనుసంధానించాడు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, ఆయన కుమారుడు తల్హా సయీద్‌లకు నక్వీ అత్యంత సన్నిహితుడిగా పేరుంది.




# బీసీలపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదు

● మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రచారం యాక్టివ్‌గా లేదు

● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయాలో.. వద్దో.. బీసీలు ఆలోచించుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పెద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేశారా? అని ప్రశ్నించారు. తమ రాజకీయ పార్టీ ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని.. ఏర్పాటు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశముందని ఈ సందర్భంగా కవిత తెలిపారు. "మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం అంత యాక్టివ్‌గా లేదు. ఆ పార్టీ నేతలెవరూ కిందిస్థాయిలో క్రియాశీలంగా లేరు. కృష్ణార్జునులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదు? అలా ప్రచారం చేయడం లేదంటే.. వారు రాష్ట్రస్థాయి నేతలు కారా?. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ తన విధానాన్ని స్పష్టంగా చెప్పలేదు. ఆ సామాజిక వర్గానికి వారు అనుకూలమా?, లేదా? అనేది వెల్లడించాలి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన మాధవరెడ్డికి ఆ పార్టీ టికెట్ ఎలా కేటాయిస్తుంది? బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి. సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలి. సీఎం రేవంత్ ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు. నేను అసంబద్ధంగా మాట్లాడితే ప్రజలే ప్రశ్నిస్తారు. ఎవరు సమాధానాలు దాటవేస్తున్నారో వారు గమనిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదు" అని కవిత అన్నారు.

# మా కార్యకర్తలపై దౌర్జన్యంగా దాడి

## మాజీ మంత్రి మల్లారెడ్డి ఆరోపణ

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వర్గీయులు దాడి చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం లాల్‌గడి మలక్‌పేట్‌లోని ఓ ఇంటిలో కౌన్సిలర్లతో తాను సమావేశమైనట్లు మల్లారెడ్డి తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు డీజే సౌండ్ ఎక్కువగా పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో సౌండ్ తగ్గించమని తమ కార్యకర్తలు కోరగా.. కాంగ్రెస్ శ్రేణులు తగ్గించకుండా వాహనాన్ని అక్కడే నిలిపివేశారన్నారు. దీంతో తమ కార్యకర్తలు డీజే పిన్ తీసి సౌండ్ ఆపేశారని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ వర్గీయులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ కార్యకర్తలపై దౌర్జన్యంగా దాడి చేశారని మల్లారెడ్డి ఆరోపించారు.

# సమ్మక్క సారక్క మీరే దిక్కు

● మేడారం హుండీ కానుకల్లో చిత్ర విచిత్రాలు

● ఆస్తి కోసం ఒకరు.. ప్రేమకోసం మరొకరు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః మేడారం జాతర ముగిసింది.. హుండీల లెక్కింపు కొనసాగుతుంది. కానుకల లెక్కింపు సందర్భంగా లభ్యమవుతున్న భక్తుల వింత కోరికల లేఖలు సిబ్బందిని ఆశ్చర్యపరుస్తున్నాయి. కరెన్సీ కట్టలకు సమాంతరంగా వింత కోరికలు చూసి అంతా షాక్ అవుతున్నారు.. ఇంతకి ఆ లేఖల్లో ఏముంది..! భక్తుల వింత కోరికలు ఎలా ఉన్నాయో చూడండి..

సమ్మక్క సారక్క మీరే దిక్కు.. మేడారం హుండీ కానుకల్లో చిత్ర విచిత్రాలు.. ఆస్తి కోసం ఒకరు.. ప్రేమకోసం మరొకరు. మేడారం హుండీ లెక్కింపు కొనసాగుతోంది.. అయితే భక్తులు హుండీలో డబ్బుతో పాటు కొన్నిలేఖలు కూడా వేయడం, లెక్కించే సిబ్బందిని షాక్ అయ్యేలా చేసింది. జాతర హుండీల లెక్కింపులో కొన్ని ప్రేమలేఖలు రావడం, తమ ప్రేమ సక్సెస్ కావాలని కోరుకుంటున్న లేఖలు హుండీలో కనిపించాయి. అంతేకాదు ఆస్తి తగాదాలు పరిష్కారం అవ్వాలని, భార్యాభర్తల పంచాయతీలు లేకుండా ఉండాలని ఇలా రకరకాలుగా రాసి హుండీలలో వేశారు. హుండీలను లెక్కిస్తున్న సిబ్బందికి ఈ లేఖలు దర్శనమివ్వడం ఆసక్తికర చర్చకు కారణమైంది. ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ మొత్తం పది రోజుల పాటు సాగనుంది. మేడారం మహా జాతరలో ఏర్పాటుచేసిన 828 హుండీలను హన్మకొండలోని టిటిడి కళ్యాణ మండపానికి తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచారు.. సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు, పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.. 5వ తేదీ నుండి కట్టుదిట్టమైన భద్రత మధ్య హుండీల లెక్కింపు కొనసాగుతోంది.. సుమారు 500 మంది సిబ్బంది హుండీల లెక్కింపులో పాల్గొంటున్నారు. అయితే హుండీ కౌంటింగ్ లో లభ్యమవుతున్న కానుకలతో పాటు భక్తుల లేఖలు సిబ్బందిని ఆశ్చర్యపరుస్తున్నాయి.. వింత వింత కోరికలు లేఖల రూపంలో రాసి సమ్మక్క సారక్క దేవతలకు మొరపెట్టుకొని హుండీలలో వేశారు. ఓ భక్తుడు తన కొడుకు బారి నుండి కాపాడు తల్లిని వేడుకుంటూ 100 రూపాయల నోటు పై తన కోరిక రాసి సమ్మక్క తల్లి హుండీలో వేశాడు.. మరో భక్తుడు తన తల్లిదండ్రుల ఆస్తి శివరాత్రి లోపే తనకు దక్కేలా చూడాలని కోరుకుంటూ లేఖ రాసి సమ్మక్క తల్లి హుండీలో వేశాడు. మరో ప్రేమ జంట వాళ్ళ ఇరు కుటుంబాలు కలిసి వారిని ఆహ్వానించాలని, ఇరు కుటుంబాలు కలిసి శుభకార్యాలు నిర్వహించాలని కోరుకున్నారు. సమ్మక్క సారక్క దేవతలకు లేఖ రాసి అందులో వేశారు.. మరో భక్తుడు వాళ్ళ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అయ్యేలా దీవించుతల్లి అని వేడుకుంటూ లేఖలు రాశాడు.

వింత వింత కోరికలతో భక్తులు సమ్మక్క సారక్క దేవతల హుండీలో వేసిన లేఖలు కౌంటింగ్ లో కలకలం రేపుతున్నాయి.. సిబ్బంది కడుపుబ్బ నవ్వుకుంటూ కాస్త రిలాక్స్ అవుతున్నారు.

# ఇంటర్ కళాశాలల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం

● ఫిబ్రవరి 12 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ● మార్చి 13 వరకు ఫీజు లేకుండా అవకాశం ● సేఫ్టీ సర్టిఫికేట్లు తప్పనిసరి

● నిబంధనలు ఉల్లంఘిస్తే గుర్తింపు రద్దు హెచ్చరిక

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల నిర్వహణ , అఫిలియేషన్ ప్రక్రియలో ఇంటర్మీడియట్ విద్యా మండలి కీలక మార్పులను ప్రవేశపెట్టింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ కళాశాలల అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తుల ప్రక్రియ ఫిబ్రవరి 12, 2026 నుండి ఆన్‌లైన్ వేదికగా ప్రారంభం కానుంది. విద్యా సంస్థలు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 13, 2026 వరకు గడువు ఇచ్చారు. ఒకవేళ నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేయని పక్షంలో, గరిష్టంగా రూ.20,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 17, 2026 వరకు అవకాశం కల్పించారు. ఈసారి దరఖాస్తులు , ఫీజు చెల్లింపుల ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసిన బోర్డు, ఆఫ్‌లైన్ ద్వారా వచ్చే డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)లు లేదా చలాన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కళాశాలల నాణ్యత , భద్రత విషయంలో బోర్డు ఈసారి అత్యంత కఠినమైన నిబంధనలను అమలు చేస్తోంది. దరఖాస్తు చేసే సమయంలో కళాశాల యాజమాన్యాలు తమ వద్ద ఉన్న ఫిక్స్డ్ డిపాజిట్ రశీదు , భవనానికి సంబంధించిన రిజిస్టర్డ్ లీజు పత్రం, , అత్యంత కీలకమైన ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్‌తో పాటు శానిటరీ, బిల్డింగ్ సౌండ్‌నెస్ సర్టిఫికేట్లు చట్టబద్ధంగా అమలులో ఉండాలని సూచించింది. వీటితో పాటు బోధనా సిబ్బంది వివరాలు , వారి విద్యార్హత పత్రాలను కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి చేశారు. ముఖ్యంగా, అదనపు వసతులు కల్పించకుండా కేవలం కోరుకునే అదనపు సెక్షన్ల ప్రతిపాదనలను బోర్డు నేరుగా తిరస్కరిస్తుంది. ముందస్తు అనుమతి లేకుండా కొత్త సెక్షన్లు ప్రారంభించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. కళాశాలల్లో చేయాలనుకునే మార్పుల విషయంలో కూడా మండలి స్పష్టమైన గడువును విధించింది. కళాశాల పేరు మార్చడం, ఒకే మండలం పరిధిలో స్థలం మార్చడం లేదా కో-ఎడ్యుకేషన్‌కు సంబంధించిన మార్పులు చేయాలనుకునే వారు తమ అఫిలియేషన్ ప్రతిపాదనలతో పాటే ఏప్రిల్ 17లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఏ కళాశాలైనా నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు, ఆ కళాశాల గుర్తింపును శాశ్వతంగా రద్దు చేసే అధికారం విద్యా మండలికి ఉంటుంది. ఈ నిబంధనలన్నీ విద్యార్థుల భద్రతను , విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయి.




# జోరుగా ఎన్నికల ప్రచారం

● ఇక మిగిలింది నాలుగు రోజులే ● వార్డుల్లో నాయకుల సందడే.. సందడి ● ప్రజలను ఆకట్టుకునే పనిలో నేతలు..11న పోలింగ్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం హోరా హోరీగా కొనసాగుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రచారంలో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పువ్వాడ అజయ్, ఎర్రబెల్లి తదితర ముఖ్య నేతలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ..బీఆర్ఎస్ గెలుపు కై ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణలో అనూహ్యంగా 8 ఎంపీ సీట్లను వైవశం చేసుకున్న కమలదళం రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్శించడానికి రకరకాల ఎత్తులు ప్రదర్శిస్తున్నారు. మైకులు, కళాకారుల ఆట పాటలతో చారాన్నిహోరెత్తిస్తున్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగనుంది.

ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ముఖ్య నాయకులు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి స్థానికంగా ఉంటూ ప్రచారం చేస్తున్నారు. కొందరు స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీ మునిసిపాలిటీ గెలుచుకోవాల్సిందే అని ఎమ్మెల్యేలకు, నాయకులకు దిశానిర్దేశం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పట్టణంలో పట్టు నిలుపుకుంటే కేడర్‌లో జోష్ పెరుగడం వల్ల కేడర్‌ను కాపాడుకుని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సులభం అవు తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయి. దీంతో ప్రధాన పార్టీల నాయకులు ప్రచారానికి పదును పెంచుతున్నారు. కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు బల నిరూపణకు పోటీ పడి ప్రజలను ప్రచారానికి తీసుకెళ్తున్నారు. ప్రచారానికి వెళ్తే ఒక్కొక్కరు రూ. 200 నుంచి 500 వరకు ముట్టచెబుతున్నారు. మరికొన్నిచోట్ల రూ. 200 ఇవ్వడంతో పాటు చికెన్, బిర్యాని కూడా పంపిణీ చేస్తున్నారు. కార్నర్ మీటింగులకు ఓటర్లను తరలించే కొందరు నాయకులకు వారి గ్రూప్ సంఖ్యను బట్టి రూ5000 నుంచి రూ20000వరకు ముట్టచెబుతున్నారు. ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసు కుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతున్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండ దంతో పార్టీలు ఎన్ని ఎత్తులు వేస్తాయో, ఎవరు ఎటు జంప్ అవు తారో ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే

# కాంగ్రెస్ గెలుపు ఖాయం

● హుస్నాబాద్‌లో 20 సీట్లు మావే ● మాకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

● అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే..అభివృద్ధి మరింత సాధ్యం ● మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు లభిస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం హుస్నాబాద్ లోని వార్డు, వార్డుకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ ర్యాలీగా కార్యకర్తలు , మహిళలతో ఇంటింట ప్రచారంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తమ ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లు కి బోనస్ , రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్. కాంగ్రెస్ నేతలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ హుస్నాబాద్ లో 20 సీట్లు సాధించేలా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం ప్రచారం నిర్వహించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 250 పడకల ఆసుపత్రి,శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ,రోడ్లు కనెక్టివిటీ,డ్రైనేజీ నిర్మాణాలు,తాగునీటి వ్యవస్థ,ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు,కొత్త చెరువు,పల్లె చెరువు అభివృద్ధి పనులు,ఆలయాల అభివృద్ధి,అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు,జంక్షన్ ల అభివృద్ధి ,బస్ స్టేషన్ అభివృద్ధి ,గ్రామగ్రామాన బస్ కనెక్టివిటీ ,మహిళలకు ఉపాధి కోసం సెట్విన్ ద్వారా శిక్షణ , ఇండస్ట్రియల్ పార్క్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, హుస్నాబాద్ కి చుట్టూ ఉన్న జిల్లా కేంద్రాలకు రోడ్ల అభివృద్ధి ఇలా ప్రత్యేక ప్రణాళిక ద్వారా హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచుతున్నామని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.




# ఉద్యమకారుల హామీలు నెరవేర్చడం అభినందనీయం

● సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, టీపీసీసీ అధ్యక్షుల చిత్రపటాలకు పాలాభిషేకం ● 1200 మంది ఆత్మ బలిదానాలతో తెలంగాణ వచ్చింది ● గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసింది ● ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను త్వరలో అమలు చేయనున్న తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్స్ చీమ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరుచేందుకు సిద్ధమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ఈనెలలో అమలు చేయనున్నారని సమాచారంతో ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ మహేష్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ కారులను పూర్తిగా విస్మరించితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారులకి 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం హామీల ను పెట్టటం జరిగింది. ఇచ్చిన హామీలను అమలుపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గత శాసన మండలి లో ప్రస్తావించటం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ హామీలను అమలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ప్రకటన చేయటం జరిగింది. ఈనెలలో హామీల అమలును ప్రారంభించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు సమాచారంతో వారికి తెలంగాణ ఉద్యమ కారుల తరపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం చేసిన ఉద్యమం ఫలితంగా తెలంగాణ ఉద్యమ కారుల అంశం గత అసెంబ్లీ ఎన్నికల్లో అజెండాగా మార్చి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టించటం జరిగింది.నేడు ఇచ్చిన హామీలను అమలు ప్రారంభం చేయబోతున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారుల బంధువుగా మారనున్నారని తెలియ చేశారు. కార్యక్రమంలో దయానంద్ జగన్ యాదవ్. కొండా స్వామి. నాగ జ్యోతి. రజనీకాంత్. సంధ్యారెడ్డి, జయ, సమ్మెట గౌడ్, బింగి రాజు భూపాల్, బాల నరసింహ, శివ కుమార్ నేత.జోగు అంజయ్య, చంద్ర శేఖర్, భానుప్రకాష్ రెడ్డి, గుప్తా, గొల్ల పల్లి నాగరాజు, మంజూష తదితరులు పాల్గొన్నారు.

# ఐటి హబ్‌గా హైదరాబాద్

● కార్పొరేట్ గిఫ్టింగ్ రంగంలో 75బిలయన్ డాలర్లకు చేరిక

● హైటెక్స్ క్వెస్ట్ ఏసియా గిఫ్టింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభం ● ఫిబ్రవరి 8 వరకు అందుబాటులో స్కూల్ అండ్ ఆఫీస్ ఎక్స్‌పో



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: దేశవ్యాప్తంగా కార్పొరేట్ గిఫ్టింగ్ ఇండస్ట్రీ వేగంగా వృద్ధి చెందుతోందనీ, ఈ రంగం మొత్తం విలువ యేటా 75బిలియన్ డాలర్లకు చేరుకుందని అరబిందో ఫార్మా అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కే సురేష్ కుమార్ అన్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లోని హాల్ నంబర్ వన్ లో 'క్వెస్ట్ ఏసియా' పేరుతో గిఫ్టింగ్ ఎగ్జిబిషన్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ఇనాగరల్ సెషన్లో సురేష్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ గిఫ్టింగ్ ఇండస్ట్రీ వచ్చే రెండేళ్లలో 90బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. హైదరాబాద్ ఐటీ హబ్ గా మారిన నేపథ్యంలో కార్పొరేట్ గిఫ్టింగ్ కల్చర్ బలంగా పాతుకుపోయిందన్నారు. తెలంగాణలో 500కు పైగా సాఫ్ట్వేర్, ఐటీ కంపెనీలు, 2,400కు పైగా ఫార్మా కంపెనీలు, ల్యాబ్ లు, బ్యాంకింగ్, మల్టీనేషనల్ కంపెనీలు ఉండటంతో ఈ రంగం వేల కోట్ల బిజినెస్ గా మారిందని ఆమె వివరించారు. ఫలితంగా గిఫ్టింగ్ రంగం గణనీయంగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఎక్స్పో గెలాక్సియా ఫౌండర్ డైరెక్టర్ రాఖీ ముఖర్జీ మాట్లాడుతూ ఫిబ్రవరి 8 (ఆదివారం) వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి గిఫ్టింగ్ ఐటమ్స్, స్టేషనరీ, హోం డెకోర్, టెక్నాలజీ హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తులు ప్రదర్శన కొలువుదీరినట్లు చెప్పారు. అత్యంత తక్కువ ధర నుంచి ఖరీదైన వస్తువుల వరకు ఈ ఎగ్జిబిషన్లో అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు కార్పొరేట్ గిఫ్ట్స్, లెదర్, ట్రావెల్ బ్యాగ్స్, టీ-షర్ట్స్, స్మార్ట్ వాచ్లు, స్టోరేజ్ గిఫ్ట్స్, స్కూల్-, ఆఫీస్ స్టేషనరీ, డెకోరేటివ్ ఐటమ్స్, లైఫ్స్టైల్, హెల్త్కేర్ ప్రొడక్ట్స్ తదితర బ్రాండెడ్ వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఎక్స్పో ప్రారంభోత్సవంలో జీఏసీఎస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ఉపాధ్యాయ్, శ్రీకాంత్లతో పాటు ఎక్స్పో గెలాక్సియా ప్రతినిధులు దేవ్, తదితరులు పాల్గొన్నారు. సాఫ్ట్వేర్ నిపుణులు, ఎంఎన్సీల ప్రతినిధులతో పాటు సాధారణ ప్రజలు ఈ ఎగ్జిబిషన్ అమితంగా ఆకర్షితులవుతున్నారని తెలిపారు.ఈ ఎగ్జిబిషన్ ద్వారా కార్పొరేట్ సెక్టార్తో పాటు సాధారణ గిఫ్టింగ్ పై ఆసక్తి వారికి విభిన్న వస్తువులు అందుబాటులో ఉన్నాయనీ రాఖీ ముఖర్జీ వివరించారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు తెరతీసింది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ నిబద్ధత పూర్తిగా క్షీణించిందని, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీ అహంకారంతో, నిరంకుశంగా నిర్వహించబడుతున్నాయని ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రావణ్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలు అత్యంత దుర్మార్గంగా, హేయమైన రీతిలో సాగుతున్నాయని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈ ఎన్నికలను ప్రహసనంగా మార్చేశారని విమర్శించారు. పాలకపక్షం విచ్చలవిడిగా డబ్బులు పంచుతుంటే, రాష్ట్ర ఎన్నికల సంఘం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘం, పోలీసులు ప్రేక్షకుల్లా మారారని, చట్టం అమలు చేయాల్సిన వారు చేతులు ముడుచుకుని కూర్చున్నారని దుయ్యబట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ దాడులు, బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావును మంచిర్యాల జిల్లాలో ఎన్నికల ప్రచారం చేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎన్నికలు సజావుగా జరిగే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ఎన్నికలు నిర్వహించలేని స్థితిలో ఉంటే, అధికార కాంగ్రెస్ పార్టీ గెలిచిందని సర్టిఫికెట్లు ఇచ్చేసి ఎన్నికల సంఘం మూసేసినా సరిపోతుందనే స్థాయిలో పరిస్థితులు తయారయ్యాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోదాడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మామిడి దివ్యను కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. అక్కడ బీఆర్ఎస్ హిందూ అభ్యర్థిని బురఖా కప్పి లోపలికి తీసుకెళ్లి నామినేషన్ ఉపసంహరణ చేయించి, కాంగ్రెస్ అభ్యర్థిని ఏకగ్రీవంగా గెలిపించడం ప్రజాస్వామ్య హత్యేనన్నారు. స్పీకర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించి కాంగ్రెస్ కండువాలు కప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. కంచె చేనును మేసినట్లుగా వ్యవహరిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించి మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ఎలుక తోలు ఎంత రుద్దినా నలుపు నలుపే అన్నట్లుగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషలో ఎలాంటి మార్పు లేదని" అన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం దుర్మార్గమని విమర్శించారు. ముఖ్యమంత్రి భాషపై ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల సంఘం, పోలీసులు గుడ్డి గుర్రం పళ్ళు తోమినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బుట్టంగారి మాధవ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ అంశంపై స్పందిస్తూ, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని, పార్టీ సహేతుకమైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నది రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడారో ప్రజలకు తెలుసన్నారు. బీసీ సంఘాలు రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ధర్నాకు పిలుపునిస్తే, పాల్గొనే మొదటి వ్యక్తి నేనేనని స్పష్టం చేశారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం చేసే వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం

● ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం ● 42 శాతం రిజర్వేషన్లు కేటాయించేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం

● నైన్త్ షెడ్యూల్‌లో చేర్చినంతవరకు ఊరుకునే ప్రసక్తే లేదు ● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న నిరంతర అన్యాయాలపై బీసీ సంఘాలు, బీసీ మేధావులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలు---బీసీలకు అనుకూలంగా కాకుండా, స్పష్టంగా బీసీ వ్యతిరేక విధానాలతోనే వ్యవహరిస్తున్నాయని బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు అన్నారు. శుక్రవారం సచివాలయంలో గల మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ బీసీల వైఖరి పై రాజకీయ పార్టీల తీరును ఈ సందర్భంగా ఖండించారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వైఖరి పూర్తిగా బీసీ వ్యతిరేకమని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంలో బీసీలకు వ్యతిరేకంగా జారీ చేసిన ప్రభుత్వ జీవోపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న వ్యక్తికే కౌన్సిలర్‌గా బీ-ఫామ్ ఇవ్వడం జరిగింది. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఉన్న అసలైన ఓబీసీ/బీసీ దృక్పథాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు..

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో బీసీలకు ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించబడ్డాయన్నారు. బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయించినట్లు చూపించి, వాటిని పూర్తిగా విడుదల చేయకుండా తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఒక్కరోజు కూడా నిజాయితీతో ఉద్యమం చేయని పార్టీగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. కులగణన అంశంలో భాగస్వామ్యమై ఉన్నప్పటికీ, దాని ఫలితాలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చూపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ

నామినేటెడ్ పోస్టులన్నింటినీ అధికంగా అగ్రవర్ణాలతో నింపి, బీసీలను పక్కన పెట్టిందన్నారు. బీజేపీ పార్టీ ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42%శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించే బిల్లు ప్రవేశపెట్టాలని 9వ షెడ్యూల్ లో చేర్పించాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. అడగకుండానే ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు ఇస్తున్న కేంద్ర పాలకులు, బీసీలు కు మాత్రం మోకాలు అడ్డం పెట్టటం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కూడా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ బీసీలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాల్సిందే అని డిమాండ్ చేసారు.ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రకటించి, గత రెండు సంవత్సరాల్లో కేటాయించాల్సిన నిధుల్లో కనీసం పది శాతం కూడా ఖర్చు చేయకపోవడం కాంగ్రెస్ పాలకుల బీసీ వ్యతిరేక ధోరణీ కి నిదర్శమన్నారు. యూనివర్సిటీల్లో ఈక్విటీ రూల్స్‌ను తక్షణమే అమలు చేయాలన్నారు. బీసీలకు సంబంధించిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. లేకపోతే రాబోయే కాలంలో బీసీలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో భారీ ఉద్యమాలకు సిద్ధమవుతారని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము. అని తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలగోని బాలరాజ్ గౌడు ప్రసంగిస్తూ, మూడు ప్రధాన పార్టీల బీసీ వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఎన్నికల్లో బీసీల చేతిలో చావు దెబ్బ తినక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం తరపున కాంత్, లింగేష్ యాదవ్, ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జాక్ లీడర్ రమేష్ యాదవ్ గారు పాల్గొని, యూనివర్సిటీ ఈక్విటీ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా వెంకన్న దుర్గయ్య గౌడు, ఎలికంటి విజయ్ కుమార్ గారు, అంబాల నారాయణ గౌడ్, బైరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అణ్వాయుధాలు

# యుద్ధాతద్ధం?

**'న్యూ స్టార్ట్'కు ది ఎండ్. కార్డు పడినట్టేనా?- ఫిబ్రవరి 5తో ముగిసిన ఒప్పందం**

**విశ్వ వ్యాప్తంగా అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు**

**మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామన్న రష్యా - తిరస్కరించిన అగ్రరాజ్యం**

**అమెరికారష్యా మధ్య ఉన్న న్యూస్టార్ట్ అణు ఆయుధ నియంత్రణ ఒప్పందం గడువు 2026 ఫిబ్రవరి 5వ తేదీతో ముగిసింది. ఒప్పందం పునరుద్ధరణ ప్రస్తావనే లేకపోవడంతో.. ఈ రెండు దేశాల మధ్య అణు ఆయుధాలపై ఎలాంటి అధికారిక పరిమితులు లేకుండా పోయాయి. ఇప్పుడు అమెరికా, రష్యా తమ అణు శక్తిని ఇష్టానుసారం పెంచుకునే అవకాశం పొందాయి. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న అణు శక్తి దేశాలపై దీని ప్రభావం గణనీయంగా ఉండనుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5తో ముగియటంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందుకొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు ప్రకటించాయి.

### నాటి ఒప్పందం...

అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నెవ్‌ల మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్‌ల మధ్య 'న్యూ స్టార్ట్' పేరుతో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధవిమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే, ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ.. ఐదేళ్లపాటు పొడిగించారు.



### విఫలమైతే విస్తరణే..!

తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, 'అణు' ఘర్షణల ముప్పును పెంచుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపుపై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు. తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించిప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

### ప్రపంచవ్యాప్తంగా అణు ఆయుధాల నిల్వలు



ప్రస్తుతం ప్రపంచంలోని అణు ఆయుధాలలో 90 శాతానికి పైగా రష్యా- అమెరికా వద్దే ఉన్నాయి.

**రష్యా: 4309 వార్‌హెడ్‌లు (జనవరి 2025 నాటికి)**

అమెరికా: 3700 వార్‌హెడ్‌లు

చైనా: 600 వార్‌హెడ్‌లు

ఫ్రాన్స్: 290 వార్‌హెడ్‌లు

బ్రిటన్: 225 వార్‌హెడ్‌లు

### నియంత్రణ లేని అణు ఆయుధాల తయారీ

2011 నుండి అమలులో ఉన్న ఈ ఒప్పందం ప్రకారం.. ఇరు దేశాలు గరిష్ఠంగా 1550 వార్‌హెడ్‌లు, 700 లాంచర్లు, 800 మోహరించిన లాంచర్లను మాత్రమే ఉంచుకోవడానికి అనుమతి ఉంది. ఈ ఒప్పందం ముగియడంతో 50 ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఇరు దేశాలపై అణు ఆయుధాల తయారీ విషయంలో ఎటువంటి ఆంక్షలు లేకుండా పోయాయి. ఇది ప్రపంచ భద్రతకు తీవ్ర ముప్పు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రష్యా ప్రతిపాదనను పట్టించుకోని అమెరికారష్యా అధ్యక్షుడు పుతిన్ సెప్టెంబర్ 2025లో ఈ ఒప్పందాన్ని మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రతిపాదించారు. అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రతిపాదనపై ఎటువంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. నేటి పరిస్థితుల్లో చైనా ఈ ఒప్పందంలో భాగస్వామి కానప్పుడు దీనికి ప్రాముఖ్యత లేదని అమెరికా భావిస్తోంది. ఇప్పుడు రష్యా కూడా ఈ నిబంధనలను పాటించడానికి నిరాకరించడంతో అణు ఆయుధాల పోటీ మళ్లీ మొదలయ్యే ప్రమాదం పొంచి ఉంది.

### రష్యా ప్రతిపాదనను పట్టించుకోని అమెరికా

రష్యా అధ్యక్షుడు పుతిన్ సెప్టెంబర్ 2025లో ఈ ఒప్పందాన్ని మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రతిపాదించారు. అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రతిపాదనపై ఎటువంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. నేటి పరిస్థితుల్లో చైనా ఈ ఒప్పందంలో భాగస్వామి కానప్పుడు దీనికి ప్రాముఖ్యత లేదని అమెరికా భావిస్తోంది. ఇప్పుడు రష్యా కూడా ఈ నిబంధనలను పాటించడానికి నిరాకరించడంతో అణు ఆయుధాల పోటీ మళ్లీ మొదలయ్యే ప్రమాదం పొంచి ఉంది.

### కోవిడ్ -19 సమయంలో

ఆన్-సైట్ తనిఖీలు మరియు బిసిసి సమావేశాలను నిలిపివేయడానికి యునైటెడ్ స్టేట్స్ మరియు రష్యా పరస్పరం అంగీకరించాయి. 2022 లో, యునైటెడ్ స్టేట్స్ అటువంటి చర్యలను పునఃప్రారంభించడానికి మరియు రెండు దేశాలు పరస్పరం న్యూ స్టార్ట్ ను పూర్తిగా అమలు చేయడానికి ప్రయత్నించాయి. రష్యా ఆ ప్రయత్నాలను తిరస్కరించింది మరియు ఫిబ్రవరి 2023లో, ఉక్రెయిన్‌కు యుఎస్ మద్దతు మరియు పశ్చిమ దేశాల ఇతర శత్రు చర్యలను పేర్కొంటూ పుతిన్ దేశం న్యూ స్టార్ట్ ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఒప్పందం యొక్క కేంద్ర పరిమితులకు కట్టుబడి ఉండటానికి రష్యా కట్టుబడి ఉన్నప్పటికీ, అది న్యూ స్టార్ట్ ధృవీకరణ నిబంధనలను నెరవేర్చడం మరియు బిసిసి లో పాల్గొనడం ఆపివేసింది. రష్యా యొక్క సస్పెన్షన్ బాధ్యతారాహిత్యం మరియు చట్టవిరుద్ధం అని యునైటెడ్ స్టేట్స్ భావించింది తనిఖీలను అనుమతించడానికి, బిసిసి లో సమావేశమవడానికి మరియు రష్యా అణు దళాల స్థితిపై సమాచారం మరియు నోటిఫికేషన్‌లను యునైటెడ్ స్టేట్స్‌కు అందించడానికి నిరాకరించడం వలన 2022 నుండి రష్యా న్యూ స్టార్ట్ తో కట్టుబడి లేదని గుర్తించింది. మాస్కో ఉల్లంఘనలకు ప్రతిస్పందనగా, యునైటెడ్ స్టేట్స్ ప్రతిఘటనలను అమలు చేసింది మరియు యుఎస్ ఒప్పంద డేటాను నిలిపివేయడం ప్రారంభించింది యుఎస్ అణు స్థావరాల యొక్క ఆన్-సైట్ తనిఖీలను నిర్వహించే సామర్థ్యాన్ని రష్యాకు నిరాకరించింది. న్యూ స్టార్ట్ అమలుపై యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ బక్క వార్షిక నివేదికల ప్రకారం, ఒప్పందం కేంద్ర పరిమితుల నుండి రష్యా ఎటువంటి బ్రేక్‌అవుట్‌ను యునైటెడ్ స్టేట్స్ గుర్తించలేదు. అయితే, గత మూడు వరుస నివేదికలు రష్యా తన ధృవీకరణ బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమైందని, ముఖ్యంగా దాని అణు స్థావరాల వద్ద ఆన్-సైట్ తనిఖీలను అనుమతించకపోవడం ద్వారా, గత మూడు సంవత్సరాలుగా రష్యా వార్‌హెడ్ పరిమితికి అనుగుణంగా ఉందని యునైటెడ్ స్టేట్స్ నిర్ధారించకుండా నిరోధించిందని పేర్కొన్నాయి.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181.**

---

అమెరికా-రష్యా మధ్య ముగిసిన

## 'న్యూ స్టార్ట్' ఒప్పందం



అణు యుద్ధ భయం!రష్యా అధ్యక్షుడు పుతిన్ సెప్టెంబర్ 2025లో ఈ ఒప్పందాన్ని మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రతిపాదించారు. అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రతిపాదనపై ఎటువంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. ఫిబ్రవరి 5, 2026న, రష్యా అమెరికా అణ్వాయుధ బలగాలను నియంత్రించే చివరి ద్వైపాక్షిక ఒప్పందమైన న్యూ స్ట్రాటజిక్ ఆర్మ్స్ రిడక్షన్ ట్రీటీ (న్యూ స్టార్ట్) గడువు ముగియడంతో, ప్రపంచ అణ్వాయుధ నిల్వలపై దశాబ్దాలుగా ఉన్న చట్టబద్ధమైన పరిమితులు ముగిసిపోతాయి. రెండు దేశాలు తమ బలగాలపై పరిమితులను కొనసాగించడానికి అంగీకరించకపోతే, ప్రపంచం నియంత్రణ లేని అణ్వాయుధాల పెంపుదల కాలంలోకి ప్రవేశిస్తుంది. చైనా అణ్వాయుధ విస్తరణ మరియు అస్థిరపరిచే కొత్త సాంకేతికతల వంటి అదనపు అంశాల దృష్ట్యా, ఇది ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి అణ్వాయుధ పోటీ కంటే మరింత సంక్లిష్టమైనదిగా ఉంటుంది. న్యూ స్టార్ట్ ఒప్పందం అమెరికా సెనేట్ యొక్క ఉభయపక్షాల ఆమోదం తర్వాత 2011లో అమల్లోకి వచ్చింది. దీనికి ప్రారంభంలో 10 సంవత్సరాల కాలపరిమితి ఉంది, దీనిని అదనంగా ఐదేళ్ల పాటు పొడిగించే అవకాశాన్ని అమెరికా మరియు రష్యా 2021 ఫిబ్రవరి ప్రారంభంలో స్వీకరించడానికి అంగీకరించాయి. ఈ ఒప్పందం అమెరికా రష్యా యొక్క వ్యూహాత్మక అణ్వాయుధాల సంఖ్యను పరిమితం చేసింది మరియు ఒక ముఖ్యమైన క్షేత్రస్థాయి తనిఖీ మరియు పర్యవేక్షణ విధానాన్ని ఏర్పాటు చేసింది. 1980ల మధ్యలో 70,000గా ఉన్న ప్రపంచ అణ్వాయుధాల నిల్వను నేడు సుమారు 12,000కు తగ్గించడానికి దోహదపడిన ఒప్పందాల పరంపరలో ఇది తాజాది.

## 1970ల నుండి సాగిన అణు చర్చల ప్రస్థానం



అమెరికా-రష్యాల మధ్య అణు నియంత్రణ చర్చలు 1970ల నాటి శీతల యుద్ధ కాలంలో ప్రారంభమయ్యాయి:

సాల్ట్ ఒప్పందం: అణు ఆయుధాల సంఖ్యను అరికట్టాలని ప్రతిపాదించారు.

1991 ( స్టార్ట్ -1): జార్జ్ బుష్, గోర్బచెవ్ మధ్య ఒప్పందం కుదిరి అణు ఆయుధాలపై ఆంక్షలు విధించారు.

1993 ( స్టార్ట్ 2 ): ఆయుధాల తగ్గింపుపై ఒప్పందం జరిగినప్పటికీ అది సరిగ్గా అమలు కాలేదు.

2002 (సోర్ట్ ): జార్జ్ బుష్- పుతిన్ మధ్య 1700-2200 వార్‌హెడ్‌లను తగ్గించడానికి అంగీకారం కుదిరింది.

2011 (న్యూస్టార్ట్ టి): 2010లో ప్రాగ్ నగరంలో సంతకాలు జరగగా 2011 ఫిబ్రవరి 5 నుండి అమలులోకి వచ్చింది. దీనిని 2021లో జో బైడెన్ మరో ఐదేళ్లు పొడిగించారు.

## కొత్త స్టార్ట్ ఎందుకంటే...

కొత్త స్టార్ట్ యునైటెడ్ స్టేట్స్ రష్యాలను ఒక్కొక్కటి 1,550 మోహరించిన వ్యూహాత్మక అణు వార్‌హెడ్‌లకు పరిమితం చేస్తుంది; 800 మోహరించిన మరియు మోహరించని వ్యూహాత్మక లాంచర్లు; మరియు 700 కంటే ఎక్కువ మోహరించని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, జలాంతర్గామి ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు భారీ బాంబర్‌లను కలిగి ఉండదు. ఈ ఒప్పందం విస్తృతమైన ధృవీకరణ మరియు పారదర్శకత చర్యలను అందిస్తుంది. ఒకరి అణు స్థావరాల వద్ద క్లుప్త నోటీసు ఆన్-సైట్ తనిఖీలుప్రతి వైపు ఒప్పంద-జవాబుదారీ వ్యవస్థల సంఖ్య స్థితికి సంబంధించిన సాధారణ డేటా మార్పిడి నోటిఫికేషన్‌లుఒప్పంద-జవాబుదారీ వ్యవస్థల యొక్క కొత్త రకాలు మరియు వైవిధ్యాల ప్రదర్శనలుసమ్మతిని పర్యవేక్షించడానికి మరొకరి జాతీయ సాంకేతిక మార్గాలతో జోక్యం చేసుకోకూడదనే బాధ్యతసంవత్సరానికి కనీసం రెండుసార్లు సమావేశం కావాల్సిన సమ్మతి మరియు అమలు సంస్థ అయిన ద్వైపాక్షిక కన్సల్టేటివ్ కమిషన్ ఏర్పాటు.



## ఇషాన్ కిషన్‌కే అవకాశం?



టీం ఇండియాకు అత్యంత అసౌకర్యకరమైన పోరాటం ప్రత్యర్థి దాడితో కాదు, దాని స్వంత డ్రెస్సింగ్ రూమ్లోనే – వికెట్ కీపింగ్ బ్యాట్స్మన్ సంజు సామ్సన్ మరియు ఇషాన్ కిషన్ మధ్య గ్లోవ్స్ మరియు ఓపెనింగ్ స్లాట్ కోసం నిశ్శబ్దంగా, పరిష్కారం కాని పోటీ.దాదాపు రెండు సీజన్లలో, సామ్సన్ చివరకు గాజు సీలింగ్ను ఛేదించినట్లు అనిపించింది. 2024లో మూడు ı20× సెంచరీలు స్కోర్కార్డ్లను నింపడం కంటే ఎక్కువ చేశాయి; అవి అవగాహనను మార్చాయి. అతను ఇకపై ప్రతిభావంతులైన ఎనిగ్మా కాదు, కానీ తుది ఉత్పత్తి – తన సొంత నిబంధనల ప్రకారం ఆటలను గెలవగల వికెట్ కీపర్. అయినప్పటికీ, ప్రపంచ కప్ తెర పైకి వస్తున్న కొద్దీ, సామ్సన్ మళ్ళీ సైడ్లైన్స్ నుండి ప్రారంభిస్తున్నాడు.సామ్సన్ పతనం ఆందోళనకరంగా ఉంది. మూడు ı20× సెంచరీలు కొట్టినప్పటికీ, న్యూజిలాండ్తో జరిగిన లీడ్–అప్ సిరీస్లో సామ్సన్ సగటున 9.20 మాత్రమే సాధించాడు. న్యూజిలాండ్తో జరిగిన ఐదు మ్యాచ్లలో అతని స్కోర్లు వరుసగా 10, 6, 0, 24 మరియు 6.అతను ప్రారంభాలను మార్చడంలో చాలా కష్టపడ్డాడు, ı20 జట్టులో అతని స్థానంపై గణనీయమైన ఒత్తిడికి దోహదపడ్డాడు. సామ్సన్ 15 మంది సభ్యుల జట్టులో ఉన్నప్పటికీ, అతను ఓపెనర్గా బెంచ్ మీద బరిలోకి దిగే అవకాశం ఉంది.ప్రస్తుతానికి, సామ్సన్ లేని సంఖ్యలు కిషన్కు ఉన్నాయి. చాలా కాలం తర్వాత, కిషన్ ఆధిపత్య దేశీయ సీజన్ (సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో 517 పరుగులు) ద్వారా తిరిగి వచ్చాడు. న్యూజిలాండ్పై అతని ఇటీవలి ı20× సెంచరీ (43 బంతుల్లో 103) మరియు ఫిబ్రవరి 4న దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్లో 20 బంతుల్లో 53 పరుగులు అతన్ని ఓపెనర్గా మార్చాయి. కిషన్ చాలా దూరం వెనక్కి తగ్గాడు. అంతర్జాతీయ స్థాయిలో పడిపోయి, సందేహించబడి, ఎక్కువగా మరచిపోయి, అతను నిరూపించడానికి ఏదో ఒకదానితో మరియు దాచడానికి ఎక్కడా లేకుండా దేశీయ క్రికెట్లోకి తిరిగి వచ్చాడు.ప్రతిస్పందన దృఢంగా ఉంది. పరుగులు వాల్యూమ్లో మరియు వేగంతో వచ్చాయి, కమాండింగ్ సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ ప్రచారం ద్వారా అందరికీ అతని బ్యాటింగ్ ఎలా ఉంటుందో గుర్తుచేసింది, ఇది స్వభావాన్ని జాగ్రత్త కంటే నమ్మినప్పుడు అతని బ్యాటింగ్ ఎలా ఉంటుందో గుర్తుచేసింది.తరువాత సమయం వచ్చింది – ఒకరికి క్రూరమైనది, మరొకరికి సరైనది. ఈ ఏడాది ప్రారంభంలో న్యూజిలాండ్పై కిషన్ చేసిన ı20× సెంచరీ మరియు దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి వార్మప్లో 20 బంతుల్లో 53 పరుగులు ఆడిషన్లు కాదు, ప్రకటనలు. తక్షణ చర్యకు ప్రతిఫలమిచ్చే ఫార్మాట్లో, అతను సెలెక్టర్ల చేతిని బలవంతం చేశాడు.సామ్సన్ విషయానికొస్తే, సంఖ్యలు కఠినమైన కథను చెప్పాయి. న్యూజిలాండ్లో జరిగిన ఒక బలహీనమైన సిరీస్లో పరుగులు రావడానికి నిరాకరించడం, ఆత్మవిశ్వాసం సన్నగిల్లడం, అత్యంత చెత్త సమయంలో సుపరిచితమైన ప్రశ్నలను తిరిగి తెరుచుకుంది. ఇది ı20 క్రికెట్ యొక్క క్రూరమైన వాస్తవికత – ఫామ్ నెమ్మదిగా తగ్గదు; అది రాత్రికి రాత్రే అదృశ్యమవుతుంది.అయినప్పటికీ ఇది ప్రతిభ గురించి చర్చ కాదు. అది ఎప్పుడూ జరగలేదు. సామ్సన్ క్లీనర్ వికెట్ కీపర్గా, స్మూత్ మూవర్గా, బంతిని మరింత క్లాసికల్ టైమర్గా కొనసాగిస్తాడు. వేరే సందర్భంలో, అతను ఆటోమేటిక్ ఎంపిక అయి ఉండవచ్చు. కానీ సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని ఈ భారత జట్టు మొమెంటం మరియు ధైర్యంపై నిర్మించబడింది – మరియు ప్రస్తుతం, కిషన్ రెండింటినీ కలిగి ఉన్నాడు.నిర్ణయాన్ని మరింత క్లిష్టతరం చేసేది పాత్ర. భారతదేశం తమ వికెట్ కీపర్ ముందుగానే దాడి చేయాలని, పవర్ప్లేలో రిస్కు గ్రహించాలని మరియు మిడిల్ ఆర్డర్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడానికి అనుమతించాలని కోరుకుంటుంది.కిషన్ ఎడమచేతి వాటం దూకుడు ఆ టెంప్లేట్కు మరింత సహజంగా సరిపోతుంది. సామ్సన్ తన అందం కోసం, మిడిల్ ఓవర్లను నియంత్రించడానికి బాగా సరిపోతాడు – ప్రస్తుతం ఖాళీ లేని పాత్ర.వైరుధ్యం ఏమిటంటే, సామ్సన్ గత హీరోయిక్స్ తిరస్కరించలేనివి, అయితే కిషన్ ప్రస్తుత ఫామ్ ఎదురులేనిది. ఒకటి చరిత్రకు రుజువు; మరొకటి, ప్రస్తుత వాదన.ప్రస్తుతానికి, చేతి తొడుగులు కిషన్ సొంతం. కానీ ప్రపంచ కప్లు చాలా పొడవుగా ఉంటాయి, ఫామ్ పెళుసుగా ఉంటుంది మరియు అవకాశం ప్రకటించకుండానే తిరిగి వచ్చే అలవాటు ఉంది. సామ్సన్కు ఇది ఎవరికన్నా బాగా తెలుసు. అతను ఇంతకు ముందు వేచి ఉండే ఆటను జీవించాడు.చివరికి, ఇది బహిరంగంగా లేదా సౌండ్బైట్లలో ఆడే పోటీ కాదు. ఇది నెట్ సెషన్లు, బాడీ లాంగ్వేజ్ మరియు సంసిద్ధతలో కొలవబడిన ప్రైవేట్ ద్వంద్వ పోరాటం. ఒక వ్యక్తికి వేదిక ఉంటుంది; మరొకరికి ఓపిక  ఏదో ఒక సమయంలో, దానికి రెండూ అవసరం కావచ్చు.

# నేడే టి20 వరల్డ్ కప్

### భారత్ VS అమెరికా






కొలంబోలోని సారా గ్రౌండ్లో ఉదయం 11 గంటలకు మొదటి బంతి వేయబడుతుంది, బహుశా ఇప్పటివరకు అత్యంత వివాదాస్పదమైన ı20 క్రికెట్ ప్రపంచ కప్ ఇది, పాకిస్తాన్ "ఒక్కటే భారత్ను బహిష్కరించడం" ద్వారా మైదానాన్ని విచ్చలవిడిగా మార్చడం దీనికి కారణం, టోర్నమెంట్ మూడు వేదికలలో ప్రారంభమవుతుంది, ఆరు జట్ల మధ్య మూడు మ్యాచ్లు జరుగుతాయి,

ఇది వేగవంతమైన మరియు ఉగ్రమైన క్రికెట్ యొక్క ఒక రోజంతా జరిగే సమ్మిట్ లైన్ క్రికెట్.కొలంబోలోని సారా గ్రౌండ్లో ఉదయం 11 గంటలకు పాకిస్తాన్ నెదర్లాండ్స్తో మైదానంలోకి దిగుతుండగా, రెండుసార్లు ఛాంపియన్ అయిన వెస్టిండీస్ మధ్యాహ్నం 3 గంటలకు కోల్కతాలోని లెజెండరీ ఈడెన్ గార్డెన్స్లో స్కాట్లాండ్తో తలపడుతుంది. సాయంత్రం 7 గంటలకు, ఆతిథ్య భారతదేశం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ప్రణాళికాబద్ధమైన ప్రారంభోత్సవం తర్వాత ఉత్సాహంగా ఉన్న ఖూూతో తలపడుతుంది. అందరి దృష్టి ముంబైలోని వాంఖడే స్టేడియంపై ఉంటుంది, ఎందుకంటే సూర్య కుమార్ యువ బృందం అతి తక్కువ కేటగిరీలో మూడవ కప్పు సాధించడంపై దృష్టి సారిస్తుంది.ఫార్మాట్ గత ఎడిషన్ మాదిరిగానే ఉంటుంది. దాదాపు 20 జట్లను ఐదు జట్లు చొప్పున నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారు ఫిబ్రవరి 21 నుండి మార్చి 1 వరకు జరిగే సూపర్ 8కి చేరుకుంటారు, ఆ తర్వాత మార్చి 4 మరియు 5 తేదీల్లో కోల్కతా మరియు ముంబైలలో సెమీ–ఫైనల్స్ జరుగుతాయి.పాకిస్తాన్ అర్హత సాధిస్తే ఫైనల్ మ్యాచ్ మార్చి 8న అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియంలో లేదా కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరుగుతుంది. నిబంధనల ప్రకారం, భారతదేశం ఇప్పటికీ కొలంబోకు వెళ్లి పాకిస్తాన్ యొక్క ఫోర్ఫీషియల్ నుండి దాని మూడవ గ్రూప్ నుండి రెండు పాయింట్లను పొందుతుంది. అక్కడి నుండి, ఫిబ్రవరి 21న నెదర్లాండ్స్తో జరిగే చివరి గ్రూప్ మ్యాచ్ మరియు మొదటి సూపర్ 8 కోసం అహ్మదాబాద్కు వెళ్లాల్సి ఉంది. ఫిబ్రవరి 2 నుండి 6 వరకు జరిగిన వార్మప్ మ్యాచ్లతో టోర్నమెంట్ ఫీవర్ మొదలైంది, అనేక మంది పోటీదారుల నుండి బలమైన ప్రారంభ ఫామ్ను ప్రదర్శించింది. ఇషాన్ కిషన్ 20 బంతుల్లో 53 పరుగులు చేయడం ద్వారా హై–స్కోరింగ్ వార్మప్లో భారతదేశం దక్షిణాఫ్రికాను 30 పరుగుల తేడాతో ఓడించగా, ఆఫ్ఘనిస్తాన్ స్కాట్లాండ్ మరియు వెస్టిండీస్పై విజయాలు సాధించింది.భారత లాఠీ రోకో నుండి సాఖ్, ఇంగ్లాండ్కు వెళుతోంది, 20 ఏళ్ల వ్యక్తితో ఆధిక్యంలో ఉంది,ఇవి కాకుండా, అన్ని అవాంతరాలు ఉన్నప్పటికీ, ×జజ యొక్క ı20 ప్రపంచ కప్ 2026 ఒక హై డ్రామా, హై–ఆక్టేన్, హై–పెర్ఫార్మెన్స్ సమ్మిట్ ఘర్షణగా ఉంటుందని హామీ ఇస్తుంది, దానిలోని అన్ని అంశాలు చివరకు బ్లాక్బస్టర్ 55–రోజుల ఈవెంట్గా ఉద్భవించాయి, ప్రస్తుతం పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒక ప్రశ్నకు ఇంకా సమాధానం లేదు – ఫిబ్రవరి 15న భారతదేశంపై ఓటమి పాలైనప్పటికీ, నాకౌట్ రౌండ్లలో మెన్ ఇన్ బ్లూతో తలపడటానికి పాకిస్తాన్ ఏమి చేస్తుంది.

## వైభవ్ 175
# భారత్ ఘన విజయం

శుక్రవారం హరారే క్రికెట్ స్టేడియంలో ఇంగ్లాండ్ అండర్–19 జట్టుతో జరిగిన అండర్–19 ప్రపంచ కప్ 2026 ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన భారత అండర్–19 జట్టు 411/9 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ 80 బంతుల్లో 175 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్తో మ్యాచ్కు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఆయుష్ మాత్రే కూడా అర్ధ సెంచరీతో రాణించాడు.భారత్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ఆరోన్ జార్జ్ (9) వికెట్ను కోల్పోయి 20/1 స్కోరుకు పరిమితమైంది. ఆ తర్వాత మాత్రే మరియు సూర్యవంశీ ద్వయం రెండో వికెట్కు 90 బంతుల్లో 142 పరుగులు జోడించింది. మాత్రే అవుటైన తర్వాత, సూర్యవంశీ ఒక వైపు నుండి పరుగుల వేగాన్ని పెంచుతూనే ఉన్నాడు మరియు అండర్–19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక స్కోరును నమోదు చేయడంలో జట్టుకు కీలక పాత్ర పోషించాడు. హరారేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్లో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్లో ఇంగ్లాండ్ అండర్–19 జట్టుపై భారత అండర్–19 జట్టు టాస్ గెలిచింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే మాట్లాడుతూ, స్కోరుబోర్డుపై పటిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పాడు.జట్టు మార్పులు భారత్ అదే జట్టుతో ఆడుతుండగా, ఇంగ్లాండ్ తమ జట్టులో ఒక మార్పు చేసింది. ప్లేయింగ్ ఎలెవన్లో అలెక్స్ ఫ్రెంచ్ స్థానంలో అలెక్స్ గ్రీన్ వచ్చాడు. కెప్టెన్ల ప్రకటనలు ఆయుష్ మాత్రే: మేము మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాము. ఇది చాలా మంచి పిచ్ లాగా ఉంది, చాలా గట్టిగా ఉంది, మరియు మేము మంచి లక్ష్యాన్ని నిర్దేశించడానికి ప్రయత్నిస్తాము. ఇది బ్యాటింగ్కు అనుకూలమైన పిచ్, మరియు బ్యాట్స్మెన్ మంచి బ్యాటింగ్ను ప్రదర్శించారు, ఇది మాకు మంచి విషయం. మేము మా సహజమైన ఆటను ఆడతాము, దానిని ఎక్కువగా క్లిష్టతరం చేయకుండా సరళంగా ఉంచుతాము. జట్టులో మార్పులు లేవు.






థామస్ రేవ్: మేము మొదట బౌలింగ్ చేయాలని చూస్తున్నాము. ఇది ఛేజింగ్కు మంచి మైదానం. గొప్ప సెషన్, ఆటగాళ్లందరూ ఉత్సాహంగా, తాజాగా ఉన్నారు, ఆడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఉదయం ప్రారంభంలో బంతి కొద్దిగా స్వింగ్ అవ్వవచ్చు. మేము ఆటగాళ్లపై ఒత్తిడిని తగ్గించాము, కేవలం బయటకు వెళ్లి ఆటను ఆస్వాదించమని చెప్పాము. మా జట్టులో ఒక మార్పు ఉంది.

# యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ సీజన్–2 ముగింపు






ముంబై, : 'అంతర్జాతీయ క్రీడా విజయాలపై భారత్ తన దృష్టిని మరింత కేంద్రీకరిస్తున్న ఈ సమయంలో, భవిష్యత్తు విజయాలకు అవసరమైన పునాదులు గ్రామీణ మరియు పాఠశాల స్థాయిలోనే నిర్మించబడుతున్నాయి. కేవలం రెండో సీజన్లోనే అనేక నగరాల్లో 2,50,000 మందికిపైగా పిల్లలను చేరుకోవడం ద్వారా, యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ దేశంలోనే అత్యంత విస్తృతంగా విస్తరిస్తున్న యువ క్రీడా కార్యక్రమాలలో ఒకటిగా ఎదిగింది. ఈ కార్యక్రమం శారీరక నైపుణ్యాలను బలోపేతం చేయడం, పాఠశాలలకు మద్దతు ఇవ్వడం, అలాగే కామన్వెల్త్ గేమ్స్ మరియు ఒలింపిక్ గేమ్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ పోటీలలో భారత్ దీర్ఘకాలిక లక్ష్యాలకు తోడ్పడడం వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తోంది..  భారత్ క్రీడా నైపుణ్యాలు మరియు అంతర్జాతీయ విజయాల వైపు మరింత దృష్టి సారిస్తున్న వేళ, భవిష్యత్ సాధనల పునాదులు అత్యున్నత స్థాయి పోటీలకు ముందే వేయబడుతున్నాయి. యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ రెండో సీజన్ ముగింపు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది: స్థిరమైన క్రీడా విజయం అనేది పునాది స్థాయి నుంచే ప్రారంభమవుతుంది. కేవలం రెండు సీజన్లలోనే ఈ కార్యక్రమం 2,50,000 మందికిపైగా పిల్లలను చేరుకుంది. ఒకే నగరంలో ప్రారంభమైన ప్రయోగాత్మక కార్యక్రమం ఇప్పుడు ముంబై, పుణె, హైదరాబాద్, అహ్మదాబాద్ మరియు చెన్నై నగరాల్లో విస్తరించిన బహు–నగర ఉద్యమంగా మారింది. 7 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పాఠశాల పిల్లలకు క్రమబద్ధమైన అథ్లెటిక్స్ శిక్షణను పరిచయం చేయడం ద్వారా, యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ భారత క్రీడా వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధికి గణనీయంగా తోడ్పడుతోంది.ఎకామన్వెల్త్ గేమ్స్ మరియు ఒలింపిక్ గేమ్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లలో భారత్ కలిగిన ఆశయాలు, యువ క్రీడాకారుల విస్తృతమైన మరియు బలమైన పునాది అవసరాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. పరుగెత్తడం, దూకడం, విసరడం వంటి మౌలిక కదలికలతో కూడిన అథ్లెటిక్స్ దాదాపు ప్రతి క్రీడకు పునాదిగా నిలుస్తుంది. చిన్న వయస్సు నుంచే శారీరక నైపుణ్యాలు, సమన్వయం మరియు ఆత్మవిశ్వాసం అభివృద్ధి చెందడంలో అథ్లెటిక్స్ కీలక పాత్ర పోషిస్తుంది.పరుగెత్తడం, దూకడం, విసరడం వంటి మౌలిక కదలికలతో కూడిన అథ్లెటిక్స్ దాదాపు ప్రతి క్రీడకు పునాదిగా నిలుస్తుంది. చిన్న వయస్సు నుంచే శారీరక నైపుణ్యాలు, సమన్వయం మరియు ఆత్మవిశ్వాసం అభివృద్ధి చెందడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది."అంతర్జాతీయ విజయం ఎలైట్ స్థాయిలో ప్రారంభం కాదు -- అది అవకాశాలు, భాగస్వామ్యం మరియు కదలికలపై ఆనందంతోనే మొదలవుతుంది," అని డీఎస్పవర్పార్ట్స్ సీఈఓ మరియు ఈ కార్యక్రమం సహ–స్థాపకుడు డేనియల్ షెన్కర్ అన్నారు."యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ ఆ పునాదినే నిర్మించడానికి రూపకల్పన చేయబడింది. లక్షలాది పిల్లలను చేరుకోవడం ద్వారా, ఒక ఆశావహ క్రీడా దేశానికి అవసరమైన బలమైన ఆధారాన్ని మేము నిర్మిస్తున్నాము."

పునాది స్థాయి పాల్గొనడం నుంచి జాతీయ ఆశయాల దాకా : ముందుగానే ప్రతిభను ఎంపిక చేయడంపై దృష్టి పెట్టకుండా, యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ సమగ్రత (ఇన్క్లూజన్) మరియు విస్తృత స్థాయి పాల్గొనడంపై దృష్టి సారిస్తుంది. ఈ విధానం క్రీడాభివృద్ధిలో గ్లోబల్ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఉంటుంది. చిన్న వయస్సులో విస్తృతంగా పాల్గొనడం వల్ల సమగ్ర ఆరోగ్య ఫలితాలు మెరుగుపడటంతో పాటు, భవిష్యత్లో ఎలైట్ క్రీడాకారులు తయారయ్యే అవకాశాలు కూడా పెరుగుతాయి. ఈ దీర్ఘకాలిక దృష్టికోణాన్ని ఒలింపిక్ మరియు ప్రపంచ ఛాంపియన్, ఈ కార్యక్రమ అంబాసడర్ అయిన నీరజ్ చోప్రా హైలైట్ చేస్తూ ఇలా అన్నారు:"ప్రతి క్రీడాకారుడి ప్రయాణం సులభమైన కదలికలు మరియు ఆనందంతోనే ప్రారంభమవుతుంది. భారత్ ప్రపంచ వేదికపై విజయం సాధించాలంటే, ప్రతి చోటా పిల్లలకు క్రీడలు అందుబాటులో ఉండాలి. ఈ దిశగా యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ ఒక అనివార్యమైన ముందడుగు."

స్థిరమైన క్రీడాభివృద్ధికి పాఠశాలలే వెన్నెముక : యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ విజయానికి పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న టూల్కిట్తో, దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు మైదానాలు, ప్రాంగణాలు మరియు కమ్యూనిటీ స్థలాల్లో పోటీలను నిర్వహిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు తక్కువగా ఉన్నా, నిబద్ధత మాత్రం అత్యధికంగా కనిపిస్తోంది. "క్రీడలు సమగ్ర విద్యకు మరియు దీర్ఘకాలిక జాతీయ అభివృద్ధికి అత్యంత కీలకమైన భాగం," అని యూబీఎస్ ఇండియా సర్వీస్ కంపెనీ హెడ్ మథియాస్ షాకె తెలిపారు."యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ ద్వారా, పిల్లలు, పాఠశాలలు మరియుమేము మద్దతు ఇవ్వాలనుకుంటున్నాం.

సూర్య www.suryaa.com

# సినిమా

# నిర్మాతగా ఏకంగా మూడు చిత్రాలతో నాని



ప్రస్తుత కాలంలో హీరోలు ఒకే విభాగంలో సెటిల్ కాకుండా తమ అభిరుచులను చాటుకుంటూ వివిధ విభాగాలలో పని చేస్తూ దూసుకుపోతున్నారు. అలా హీరోలు ఒకవైపు సింగర్లుగా, దర్శకులుగా, నిర్మాతలుగా మారి సత్తా చాటుతున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది హీరోలు ఒకవైపు హీరోగా వరుస సినిమాలు చేస్తూనే.. మరొకవైపు చిన్న సినిమాలను నిర్మిస్తూ ఇటు నిర్మాతగా కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. అంతేకాదు అటు ఆదాయపరంగా కూడా భారీగా ఆర్జిస్తున్న విషయం తెలిసిందే. అలాంటి వారిలో మహేష్ బాబు, రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి వారితో పాటు నేచురల్ స్టార్ నాని కూడా ఆ జాబితాలోకి చేరిపోయారు. తరుణ్ భాస్కర్ ఏమన్నారంటే? ఒకవైపు హీరోగా భిన్నవిభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే.. మరొకవైపు చిన్న సినిమాలే అయినా కంటెంట్ బేస్ట్ సినిమాలు తీస్తూ నిర్మాతగా కూడా సత్తా చాటుతున్నారు నాని. ఒకవైపు హీరోగా తన సినిమాల షూటింగ్లలో బిజీగా ఉంటూనే.. మరొకవైపు వచ్చే ఏడాది ఏకంగా తన సొంత నిర్మాణ సంస్థ ద్వారా మూడు చిత్రాలను ప్రేక్షకులకు అందించడానికి సిద్ధం అయ్యారు. మరి నాని నిర్మాణ సంస్థ ద్వారా వచ్చే ఏడాది రాబోతున్న ఆ చిత్రాలేంటో ఇప్పుడు చూద్దాం. నేచురల్ స్టార్ నాని తన వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ పై వచ్చే యేడాది మూడు చిత్రాలను నిర్మిస్తున్నారు. అందులో భాగంగానే శైలేష్ కొలను హిట్ ఫ్రాంచైజీలకు నిర్మాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే . అందులో భాగంగానే హిట్ 3 క్లైమాక్స్ లో గెస్ట్ రోల్ పోషించిన నాని.. ఇప్పుడు హిట్ 4 లో కార్తి లీడ్ రోల్ పోషిస్తూ ఉండగా ఇందులో నాని కూడా నటిస్తున్నారు. అంతేకాదు ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తున్నారు కూడా.. అలాగే రామ్ జగదీష్ తో మరో సినిమా చేస్తున్న నాని.. దీప్తి గంట దర్శకత్వంలో ఒక చిన్న బడ్జెట్ మూవీని కూడా లైన్లో పెట్టారు. ఈ చిత్రాలన్నింటినీ కూడా నాని నిర్మించబోతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఈ మూడు చిత్రాలు కూడా విడుదల కానున్నట్లు సమాచారం. నాని నటిస్తున్న ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాలో హీరోగా నటిస్తున్న నాని.. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అలాగే సుజీత్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. నానికి ఇది 32వ చిత్రం కావడం గమనార్హం. యాక్షన్ థ్రిల్లర్ జానర్ లో రాబోతోంది. మరి అలా ఒకవైపు హీరోగా సినిమాలు చేస్తూనే.. మరొకవైపు నిర్మాతగా సినిమాలు నిర్మిస్తూ మరింత బిజీగా మారారు నాని.

## 'యుఫోరియా'ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

**- డైరెక్టర్ గుణశేఖర్**



భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'యుఫోరియా'. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న విడుదలైంది. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సక్సెస్ సెలబ్రేషన్స్‌లో... డైరెక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ "యుఫోరియా' మూవీ సినిమాకు మార్నింగ్ షో నుంచే మంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ టైటిల్ చూసి యూత్ వస్తారని అనుకున్నాను. అయితే ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా వస్తున్నారు. భూమికగారు, సారా అర్జున్ అందుకు కారణం కావచ్చు. చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. సినిమా నుంచి ఏదైతే ఆశించామో అది వస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ పంథాలో కాకుండా, ఎలాంటి ఫార్ములా ఫాలో కాకుండా హార్డ్ హిట్టింగ్ చెప్పాలని అనుకునే ప్రయత్నించాం. దానికి మంచి స్పందన వస్తుంది. మిత్రులందరి నుంచి అభినందిస్తున్నారు. రెగ్యులర్ ఫార్మేట్‌ను వదిలేసి కొత్త నటీనటులతో ఇంత పెద్ద స్కేల్‌లో సినిమా చేయటం సాహసమని అందరూ భావిస్తున్నారు. ఇంత బోల్డ్ కంటెంట్‌ను ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్నీ వర్గాల ప్రేక్షకులు అభినందించేలా సినిమాను చేశామని అంటున్నారు. గుణశేఖర్‌ను కొత్తగా చూస్తున్నామని అప్రిషియేట్ చేస్తుంటే చాలా గొప్ప ప్రశంసగా అనిపిస్తుంది. నన్ను నేను కొత్తగా ఆవిష్కరించుకోవాలని యుఫోరియాతో ప్రయత్నించాను. ఆ ప్రయత్నాన్ని ఈరోజు చాలా మంది అభినందిస్తున్నారు. ఓ కొత్త దర్శకుడిలా ఆలోచించి తీశానని అంటున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ముందు నుంచి అడోలసెన్స్, పేరెంటింగ్, సోషల్ ఇంపాక్ట్ అనే అంశాలను చక్కగా రియలిస్టిక్‌గా, కమర్షియల్ అప్రోచ్‌తో రూపొందించాం. తల్లి కొడుకు మధ్య ఉన్న సంఘర్షణను చూపించాం. సినిమా సెకండాఫ్‌లో ఉత్కంఠతను ఎంజాయ్ చేస్తున్నామని ఫ్యామిలీ ఆడియెన్స్ చెబుతున్నారు. ఈ మధ్య ఇలాంటి స్టాండర్డ్ క్లైమాక్స్‌ను చూడలేదని ప్రేక్షకులు అంటున్నారు. మౌత్ టాక్‌ను మేం నమ్ముతాం. దాన్ని మరింత పాజిటివ్‌గా అందరికీ స్ప్రెడ్ చేయాలి. ఇంటిల్లిపాది అందరూ చూడటం కోసం మేం అందం చేసిన సినిమా" అన్నారు.

## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన 'మన శంకర వర ప్రసాద్ గారు'



ఈ ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సాధించిన 'మన శంకర వర ప్రసాద్ గారు' మూవీ ఇప్పుడు డిజిటల్‌లో సందడి చేయటానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ మాధ్యమం జీ5లో ఫిబ్రవరి 11 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. చిరంజీవి, నయనతార జంటగా నటించిన ఈ చిత్రం ఈ సీజన్‌లో విడుదలైన చిత్రాలన్నింటిలో అతి పెద్ద బ్లాక్ బస్టర్‌గా నిలవగా దీని డిజిటల్ హక్కులను జీ5 సొంతం చేసుకుంది. ఇప్పటికే సంక్రాంతికి ప్రకటించినట్లుగా జీ5లో అందుబాటులో ఉన్న అన్నీ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. దీంతో ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులతో పాటు దక్షిణాసియా ప్రేక్షకులను కూడా మెప్పించనుంది. మన శంకర వర ప్రసాద్ గారు సినిమాకు అనీల్ రావిపూడి రైటర్, డైరెక్టర్. మెగాస్టార్ చిరంజీవి పవర్‌ఫుల్ రోల్‌లో కథానాయకుడిగా మెప్పించారు. ఆయనతో పాటు వెంకటేశ్ దగ్గుబాటి, నయనతార, క్యాథరిన్ ట్రెసా తదితరులు ఇతర పాత్రల్లో అలరించారు. ఈ సందర్భంగా.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ "మన శంకర వర ప్రసాద్ గారు' అనేది కుటుంబంలోని బంధాలు, బాంధవ్యాలు గురించి చెప్పిన ఎంటర్‌టైనర్. ఈ సినిమాపై థియేటర్లలో ప్రేక్షకులు చూపిన ప్రేమ మాకెంతో ఆనందాన్నిచ్చింది. ఇప్పుడు జీ5 ద్వారా ఈ సినిమా ఇంకా ఎక్కువ భాషల్లో, ఎక్కువ దేశాల్లో ఉన్న ప్రేక్షకుల దగ్గరకు చేరువ కానుండటం మరింత సంతోషంగా ఉంది.

## ఫిబ్రవరి 9న 'గాయపడ్డ సింహం' టీజర్



డిఫరెంట్ ఎంటర్‌టైనర్స్ తో అలరిస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్– డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రావోతున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఆకాశంలో ఒక తార చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న పవన్ సాధినేని సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్ , జీ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను రివిల్ చేశారు. గాయపడ్డ సింహం అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం ఆకట్టుకునే పోస్టర్ ద్వారా సినిమా మూడ్ , నేపథ్యాన్ని ప్రజెంట్ చేస్తోంది. అమెరికన్ శైలిలో ఉన్న ఎరుపు–తెలుపు రంగుల బొమ్మలతో నిండిన ఈ డిజైన్‌లో, అమెరికా జెండాను గుర్తుచేసే నక్షత్రాలు, నిలువు గీతల నేపథ్యంలో దూసుకుపోతున్న విమానం కనిపిస్తుంది. పాస్‌పోర్ట్ స్టాంప్ ఒక సాహసోపేతమైన, సెటైరికల్ కథనాన్ని సూచిస్తుంది. రివాల్వర్, డొనాల్డ్ ట్రంప్‌ను పోలి ఉన్న క్యారికేచర్, నటరాజ కాంపస్ బాక్స్ ఇవన్నీ ఆసక్తికరంగా వున్నాయి. ఈ అంశాలు పొలిటికల్ సెటైర్, క్రైమ్, హాస్యం కలగలిసిన ఎంటర్‌టైనర్ ని సూచిస్తున్నాయి.

## వెంకీ కుడుముల ఇట్లు అర్జున ఫైండింగ్ అర్జున వాల్యూమ్



స్టార్ డైరెక్టర్ వెంకీ కుడుముల ఇట్లు అర్జునతో నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు, వాట్ నెక్స్ట్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఇది అతని మొదటి వెంచర్. న్యూ గై ఇన్ టౌన్ అనిష్ హీరోగా మహేష్ ఉప్పల దర్శకత్వంలో, అనస్వర రాజన్ హీరోయిన్ గా ఈ సినిమా రూపొందుతోంది. అక్కినేని నాగార్జున వాయిస్ ఓవర్ ఇచ్చిన టైటిల్ గ్లింప్స్‌తో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. అనిష్ పుట్టిన సందర్భంగా ఒక ప్రత్యేక పోస్టర్, వీడియో విడుదల చేశారు. పోస్టర్‌లో అనీష్ కూల్ అండ్ చార్మింగ్‌గా కనిపించారు. కొత్తగా విడుదలైన వీడియోతో మేకర్స్ ఆ పాత్ర వెనుక ఉన్న యాక్టర్ పై ఫోకస్ చేశారు. ఫైండింగ్ అర్జున వాల్యూమ్ 1 వీడియో ఒక క్యారెక్టర్‌ను పరిచయం చేయడమే కాదు ఆ క్యారెక్టర్‌లోకి వెళ్ళడానికి అనీష్ చూపించిన కమిట్మెంట్ మైండ్‌సెట్‌ను ఆవిష్కరిస్తుంది. అర్జున్ మూగవాడు, సంభాషణలపై ఆధారపడకుండా, పూర్తిగా బాడీ లాంగ్వేజ్, ఎమోషనల్ డెప్త్‌తోనే ప్రేక్షకులను ఆకట్టుకోవాల్సిన పాత్ర ఇది. కొత్త నటుడికి ఇది ఒక పెద్ద సవాలు. కానీ అనీష్ దీన్ని ఒక సవాలుగా కాకుండా, తన నటనా పరిధిని విస్తరించుకునే అవకాశంగా స్వీకరించిన తీరు ప్రత్యేకంగా నిలుస్తుంది.

## టెలివిజన్ రికార్డులను బద్దలు కొట్టిన తేజ సజ్జా మిరాయ్



సూపర్ హీరో తేజసజ్జా మిరాయ్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. థియేటర్లలో ఘనవిజయం సాధించిన ఈ చిత్రం, ఓటీటీ, ఇప్పుడు టెలివిజన్‌లోనూ సంచలన రికార్డులు సృష్టిస్తూ అరుదైన ఘనతను సాధించింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన మిరాయ్ ఫాంటసీ, ఎమోషన్, యాక్షన్ తో థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అనంతరం హాట్‌స్టార్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోనూ యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల నుంచి భారీ వ్యూయర్‌షిప్‌ను దక్కించుకుంది. ఇప్పుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌తో మరో మైలురాయిని అందుకుంది. స్టార్‌మా లో ప్రసారమైన మిరాయ్ టీవీ ప్రీమియర్‌కు 9.1+ టీఆర్పీ నమోదవ్వగా, గరిష్టంగా 10.80 టీఆర్పీ పీక్ రేటింగ్‌ను అందుకుంది. 2026లో ఇప్పటివరకు ఏ సినిమాకు లభించని అత్యధిక టీఆర్‌పీగా ఇది రికార్డ్ అయింది. ఓటీటీ రిలీజ్‌ల కారణంగా టీవీ వ్యూయర్‌షిప్ తగ్గుతున్న ఈ రోజుల్లో మిరాయ్ అద్భుతం చేసింది.

## 'మా వందే' హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ పూర్తి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను మా వందే టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందుతోంది. మా వందే చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ సినిమా హైదరాబాద్ లో ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ఈ మొదటి షెడ్యూల్ షూటింగ్ లో సినిమాలోని పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ కు సంబంధించిన ఫొటోస్ ను మూవీ టీమ్ షేర్ చేసింది. మా వందే టీమ్ మెంబర్స్ నెక్స్ట్ షెడ్యూల్ కోసం కాశ్మీర్ వెళ్తున్నారు. మా వందే సినిమాను సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ సంస్థ 400 కోట్ల రూపాయలకు పైగా హ్యూజ్ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ స్టోరీ డ్రివెన్ మూవీని ప్రపంచంలో తొలిసారిగా తొలిసారి ఆరి అలెక్సా 265 జెంట్రీ, కుకీ లెన్స్ తో తెరకెక్కిస్తుండటం విశేషం. హాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ ఆక్వామ్యాన్ లో హీరోగా నటించిన జేసన్ మమొవాను మా వందే చిత్రంలో ఓ కీలక పాత్రకు సంప్రదిస్తున్నారు.

## అను ఇమాన్యూల్ ఛాన్స్ కొట్టేసిందిగా?



'ఏజెంట్' ఫ్లాప్ తో ఒక్కసారిగా సైలెంట్ అయిన దర్శకుడు సురేందర్ రెడ్డి మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యే సీరియస్ ప్రయత్నంలో ఉన్నాడు. లాంగ్ గ్యాప్ తీసుకుని మరీ ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ప్రాజెక్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కథ కోసమే సూరి చాలా కాలం పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. హిట్ కంటెంట్ తోనే రావాలని మైండ్ లో బ్లైండ్ గా ఫిక్స్ చేస్తోన్న ప్రాజెక్ట్ ఇది. రాకరాక పవన్ కళ్యాణ్ తో వచ్చిన అవకాశంతో గ్రాండ్ గా కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. ఇప్పటికే ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటించారు. వచ్చే నెలలోనే రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు పెట్టడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతం నటీనటుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇందులో పవన్ కళ్యాణ్ కి జోడీగా ఏహీరోయిన్ ని ఎంపిక చేసారు? అన్నది ఇంత వరకూ వెల్లడించని సంగతి తెలిసిందే. దీంతో పవన్ తో ఛాన్స్ అందుకునే హీరోయిన్ ఎవరు? అంటూ నెట్టింట చర్చకు దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో సూరి చూపు ' ఫౌజీ' బ్యూటీపై మళ్లినట్లు తెలిసింది. ఇమ్మాన్వి ఇస్మైల్ ని తీసుకుంటే బాగుంటుందని టీమ్ తో చర్చిస్తున్నారుట. ఈ విషయం పవన్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారుట. ఈ విషయంలో తాను కల్పించుకోనని పాత్రకు ఎవరు సూటు వుతున్నారో? వారినే ఎంపిక చేయాల్సిందిగా చెప్పారుట. దీంతో హీరోయిన్ ఎంపిక పనంతా సూరిపైనే పడ్డట్లు తెలుస్తోంది. హీరోయిన్ల ఎంపిక విషయంలో సూరి యూనిక్ గానే ఉంటాడు. పాత్రకు సూటయ్యే వారినే ఎంపిక చేస్తాడు. అందుకోసం గ్రౌండ్ వర్క్ బాగానే చేస్తాడు. తొందరపడి ఎవర్ని పడితే వారిని తీసుకోడు. ఆయన గత సినిమా హీరోయిన్లను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఇమేజ్ ఉన్న వారికంటే పాత్రకు సెట్ అయ్యే వారికే ప్రాధాన్యత ఇస్తాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·